సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | శనివారం 13 జూన్ 2026

సంపుటి: 17 | సంచిక: 166

పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Vijayawada.


## పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలు

### రష్యాతో చమురు కోనుగోళ్లను సమర్థించిన జై శంకర్

### అమెరికా సుంకాల విధింపులో నైతికత లేదన్న మంత్రి



న్యూఢిల్లీ,జూన్12(సాక్ష్యం): పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలపై భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తాజాగా విమర్శలు గుప్పించారు. రష్యా చమురును కొనుగోలు చేయమని 2022లో అమెరికా భారత్‌ను అభ్యర్థించిందని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల స్థిరీకరణ దిశగా రష్యా చమురు కొనుగోలు చేయాలని యూఎస్ చెప్పిందని అన్నారు. ఫిన్‌లాండ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా తమకు స్థిరమైన సరఫరాదారుగా ఉందని కూడా మంత్రి

మిగతా 5 లో..



## రాజ్యసభకు 24మంది ఏకగ్రీవ ఎన్నిక

### విజేతల జాబితాలో ఖర్గే, తరుణ్ చుగ్

న్యూఢిల్లీ,జూన్12(సాక్ష్యం): రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. మొత్తం 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా

మిగతా 2 లో..



## మీనాక్షికి సుప్రీంలో దక్కని ఊరట

### నామినేషన్ తిరస్కరణపై పిటిషన్ కొట్టివేత

### ఎన్నికలయ్యాక హైకోర్టును ఆశ్రయించాలని సూచన

న్యూఢిల్లీ,జూన్12(సాక్ష్యం): రాజ్యసభ ఎన్నికల నామినేషన్ తిరస్కరణ వ్యవహారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌కు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ బరిలో నిలిచిన ఆమె నామినేషన్‌ను రిటర్నింగ్

మిగతా 2 లో..




## తిరుగుబాటు ఎంపిల కొత్త ఎత్తుగడ

### తమదే అసలైన టీఎంసీగా వాదన

### స్పీకర్ ఓంబిర్లాను కలిసి వివరించేందుకు సన్నద్ధం

న్యూఢిల్లీ,జూన్12(సాక్ష్యం): తృణమూల్ కాంగ్రెస్ లో తలెత్తిన సంక్షోభం పతాక స్థాయికి చేరుతున్నాయి. తమదే అసలైన టిఎంసి అని తిరుగుబాటు దారులు ప్రకటించే సంకేతాలు కనిపిస్తున్నాయి. పార్టీ అధినాయకత్వంపై అసంతృప్తితో రగులుతున్న తిరుగుబాటు ఎంపీలు తమదే

మిగతా 2 లో..



# సమ్మక్క సాగర్‌కు ఎన్‌వోసీ ఇవ్వండి

## రైతుల ప్రయోజనాలే ప్రధాన లక్ష్యం

### ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయితో మంత్రి ఉత్తమ్ భేటీ

### సానుకూలంగా స్పందించిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి

**సమ్మక్క సాగర్ విషయమై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్‌తో మంత్రి ఉత్తమ్ కుమార్ చర్చించారు. ప్రాజెక్టు కారణంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ముంపునకు గురయ్యే భూములకు 2013 భూసేకరణ చట్టం లేదా గంపగుత్తగా జీఓల ఆధారంగా ముందస్తుగా పరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఉత్తమ్ వివరించారు. ఛత్తీస్‌గఢ్ అభ్యంతరాలతో ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్ర జలసంఘం ఆమోదించడం చేయడం లేదని అన్నారు. నిరభ్యంతర పత్రం ఇస్తే అనుమతి వస్తుందని తెలిపారు. 83 మీటర్ల ఎత్తుతో 6.7 టీఎంసీల సామర్థ్యంతో సమ్మక్క సాగర్ ఆనకట్ట నిర్మించనున్నారు. ఉమ్మడి నల్గొండ, వరంగల్ జిల్లాలో 2.64 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించడంతో పాటు రామప్ప - పాకాల లింక్‌లో 30 వేల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించడం ప్రాజెక్టు లక్ష్యమని వెల్లడించారు.**



- సమ్మక్క-సారక్క బ్యారేజ్‌కు మార్గం సుగమం
- ప్రాజెక్టు ఎన్ఓసీ కోసం తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక చొరవ
- అంతర్‌రాష్ట్ర సత్సంబంధాలతో ప్రాజెక్టు అనుమతులకు వేగం
- సర్వే ఖర్చుల కోసం రూ.9.883 కోట్లు విడుదల చేసిన తెలంగాణ
- ముంపు ప్రభావిత భూములకు చట్టబద్ధ పరిహారం చెల్లించేందుకు సిద్ధం
- 4.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు భారీ ఊతం
- రామప్ప-పాకాల లింక్ కాలువతో అదనంగా 30 వేల ఎకరాలకు సాగునీరు
- దేవాదుల ఆయకట్టు స్థిరీకరణ.. వందల గ్రామాలకు తాగునీటి ప్రయోజనం

హైదరాబాద్,జూన్12(సాక్ష్యం): గోదావరి నదిపై నిర్మించ తలపెట్టిన సమ్మక్క?సారక్క బ్యారేజ్ / సమ్మక్క సాగర్ ప్రాజెక్టు అనుమతుల సాధనలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు పడిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గురువారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి తో హైదరాబాద్‌లోని పార్క్ హయత్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఘనంగా స్వాగతించారు. అనంతరం రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారుల బృందంతో కలిసి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రితో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఛత్తీస్‌గఢ్?తెలంగాణ

మిగతా 2 లో..

## ముడిచమురు సరఫరాలో అంతరాయం

### ఒక్కో వాహనానికి 200 లీటర్లకు మించి అమ్మరాదు

### పెట్రోల్ బంకులపై ఆంక్షలు విధించిన కేంద్రం




న్యూఢిల్లీ,జూన్12(సాక్ష్యం): పశ్చిమాసియా పరిణామాలతో ముడిచమురు రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ బంకుల నుంచి భారీ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలుపై నిషేధం విధించింది. ఈ ఆంక్షలు 90 రోజుల వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఒక వాహనానికి రోజుకు 200 లీటర్ల కంటే ఎక్కువ డీజిల్‌ను నింపవద్దని రిటైల్ అవుట్‌లెట్ల

మిగతా 5 లో..

## ఎసిబికి చిక్కిన ఎంపిడివో, ఎంపివో

- లంచం తీసపుకుంటుండగా పట్టివేత
- పటాకులు కాల్చి సంబరం చేసుకున్న గ్రామస్థులు

మహబూబాబాద్,జూన్12(సాక్ష్యం): భూమి లేఅవుట్ అభివృద్ధి పనులకు లంచం తీసుకున్న ముగ్గురిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మహబూబాబాద్ జిల్లా నర్సిములపేట మండలానికి చెందిన ఎంపీడీవో రాధిక, ఆమె కుమారుడు నాగార్జున, ఎంపీవో యాకయ్యపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. మండలంలోని పద్మావతిగూడెం గ్రామంలో లేఅవుట్‌కు సంబంధించిన భూమిని గ్రామ పంచాయతీ వద్ద తాకట్టు పెట్టేలా పంచాయతీ సచివాలయానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ

మిగతా 5 లో..

### శాంతిభద్రతల కారణంగానే పవన్ సభకు

# నిరాకరణ

- తెలంగాణలో ఎవరైనా రాజకీయం చేసుకోవచ్చు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పక్కా తెలంగాణ ద్రోహి
- తెలంగాణ కోసం ఏ ఒక్క మంచి పని చేయలేదు
- కేటీఆర్ చెప్పినట్లల్లా ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నాడు
- హిట్లర్ తమకు ఆదర్శం అని ఎవరైనా చెబుతారా?
- మీనాక్షి సీట్ చోరీకి బీజేపీ కుట్ర రాజకీయాలు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి
- ఢిల్లీలో కాంగ్రెస్ నేత రాహుల్‌తోనూ సీఎం భేటీ



న్యూఢిల్లీ,జూన్12(సాక్ష్యం): తెలంగాణకు వచ్చేందుకు.. వెళ్లేందుకు.. పోటీ చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరు ఎక్కడైనా రావచ్చు.. పోవచ్చున్నారు. ఇందుకు పవన్ కళ్యాణ్ అతీతుడు కాదన్నారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే.. పవన్ కల్యాణ్‌పై తమ మంత్రులు మాట్లాడారన్నారు. తెలంగాణకు వచ్చివెళ్లేందుకు.. పోటీ చేసేందుకు పవన్‌కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే పవన్ విషయంలో మా మంత్రులు స్పందించారు. శాంతిభద్రతల కారణంతోనే ఆయన సభకు అనుమతి ఇవ్వలేదు. ఏపీలో చాలాసార్లు జగన్ సభలకు అనుమతి ఇవ్వలేదు. ఎందుకు అనుమతి ఇవ్వలేదో పవన్‌కల్యాణ్ చెప్పాలన్నారు. తనకు

మిగతా 2 లో..

## హైదరాబాద్‌లో ప్రతికూల వాతావరణం

### సిఎం రేవంత్ ప్రయాణిస్తున్న ఇండిగో బెంగుళూరుకు మళ్లింపు

హైదరాబాద్,జూన్12(సాక్ష్యం): హైదరాబాద్‌లో భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా ఏర్పడ్డ ప్రతికూల వాతావరణంతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్న విమానాన్ని దారి మళ్లించారు. హైదరాబాద్‌లో ప్రతికూల వాతావరణం

మిగతా 2 లో..



### యధాతథంగా సింగరేణి

# మెడికల్ బోర్డు

### పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించండి

### అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్,జూన్12(సాక్ష్యం): సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. త్వరలోనే సింగరేణి మెడికల్ బోర్డును యథావిధిగా ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. మెడికల్ బోర్డును పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ బోర్డులో అక్రమాలు, మధ్యవర్తిత్వానికి తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొత్త బొగ్గు బ్లాకులను సాధించి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు

మిగతా 5 లో..

## యూరియా కోసం రైతుల రాస్తారోకో

కామారెడ్డి,జూన్12(సాక్ష్యం): యూరియా కోసం బీర్కూర్ మండల కేంద్రంలో అన్నదాతలు రాస్తారోకో చేశారు. యూరియా బస్తాల కోసం వివిధ గ్రామాలకు చెందిన

మిగతా 5 లో..

## మీనాక్షి వ్యవహారంపై సిట్ వేయగలరా?

**ఉప్పందించిన కాంగ్రెస్ నేత ఎవరో గుర్తించండి**

**రేవంత్‌కే ఫ్యూచర్ లేదు.. ఇక ఫ్యూచర్ సిటీ ఎక్కడ?**

**మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్,జూన్12(సాక్ష్యం): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిదానికి సిట్ వేస్తుంది కదా.. ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అంశంపైన కూడా సిట్ వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు వెళ్లకుండా అడ్డుకున్న అంశంపై ఆయన స్పందించారు. బీజేపీలో ఎవరికి ఫ్రెండ్స్ ఉన్నారో మీనాక్షి నటరాజన్ అంటే ఎవరికి కోపం ఉందో వాళ్లే కేసు గురించి ఎన్నికల

మిగతా 5 లో..



## గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణ

### షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ సదస్సులో శ్రీధర్ బాబు

హైదరాబాద్,జూన్12(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ 2026' సదస్సుకు మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లాజిస్టిక్స్ రంగంలో భవిష్యత్ అవకాశాలపై సదస్సు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

మిగతా 2 లో..

## సంపాదకీయం

### బడిలోనే.. దేశ భవిష్యత్‌కు పునాది !

విద్యావైద్యమే పేదరిక నిర్మూలనకు సామాజిక పురోభివృద్ధికి దోహదపడతాయని సిఎం రేవంత్ రెడ్డి నీతి ఆయోగ్‌లో చెప్పిన మాటలు అక్షర సత్యాలు. కులరహిత సమాజానికి ఇది దోహదపడుతుందని కూడా అభిప్రాయపడ్డారు. అయితే ఇది ఎంతవరకు ఆచరణ చేస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకునే సమయం వచ్చింది. స్కూళ్లు తెరవబోతున్నారు. గత రెండున్నరేళ్లుగా స్కూళ్లను ఏ మేరకు అభివృద్ధి చేశారో చెప్పాలి. వసతి గృహాలు మృత్యుకుహారాలుగా మారాయి. యంగ్ ఇండియా స్కూళ్లు అంటూ ఊదర గొట్టడం కాకుండా ఉన్న స్కూళ్లను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలి. ఒకవేళ యంగ్ ఇండియా స్కూళ్లు కావాలనుకుంటే..వాటితో పాటు ఉన్న స్కూళ్లను బలోపతేం చేయాలి. స్కూళ్లను హాస్టళ్లను అనుసంధానించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. దీనిగురించి పట్టించుకోవడం లేదు. పాఠశాలల తో వసతిగృహాలను అనుసంధానించి, సకల సౌకర్యాలు కలిగిస్తే...సిఎం రేవంత్ కోరుకున్న కులరహిత విద్యావిధానం సాధ్యమవుతుంది. అందుకు పెద్దగా పెట్టుబడులు అవసరం లేదు. ఇప్పుడు ఖర్చు చేస్తున్న బడ్జెట్‌లోనే కలెక్టర్లకు ఈ పని అప్పగించి పర్యవేక్షిస్తే సత్వర విజయం సాధించవచ్చు. ఎందుకంటే... స్వేచ్ఛా వాతావరణంలో ఆడుతూ.. పాడుతూ గడపాల్సిన బాలలు పనిలో బందీ అవుతున్నారు. అక్షరాలు దిద్దాల్సిన సమయంలో పత్తి చేలలో పనిచేస్తున్నారు. పుస్తకాల సంచీతో బడికి వెళ్లాల్సిన వారు హోటళ్లు, మెకానిక్ షెడ్లలో కార్మికులుగా మారుతున్నారు.. అక్షరాలు దిద్దాల్సిన చేతులతో బట్టీల్లో ఇటుకలను మోస్తున్నారు. అందుకు తల్లిదండ్రుల పేదరికమే ప్రధాన కారణం. చదువు ప్రాధాన్యంపై వారికి అవగాహన లేకపోవడం, నిరక్షరాస్యత ఇతర కారణాలని చెప్పవచ్చు. పేదరికం బాలల పాలిట శాపంగా మారకుండా ప్రతి ఒక్కరిని బడిలో చేర్పించే బాధ్యత గ్రామాలకు అప్పగించాలి. సర్పంచ్‌లను ఇందుకు బాధ్యులను చేయాలి. ఆర్థిక స్థోమత లేక,కుటుంబ పోషణ భారమై తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి బదులు పనులకు పంపిస్తున్నారు. కొందరు గొర్రెలు, పశువుల కాపరులుగా మారుతున్నారు. మరికొందరు బాలలు యాచకులుగా వీధుల్లో కనిపించడం ఆవేదన కలిగిస్తోంది. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ఎన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నా పూర్తిస్థాయి ఫలితాలు సాధ్యం కావడం లేదు. పట్టణ శివారు ప్రాంతాల్లో ఇటుక బట్టిల్లో బాలలు కూలీలుగా పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాల రిజిస్టర్‌లో పేర్లు ఉన్నా.. బాలలు మాత్రం పత్తిచేలల్లో, ఇటుకల బట్టీల్లో పని చేస్తుంటారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో ఇలా వందలాది మంది బాల కార్మికులను గుర్తించారు. ఈ క్రమంలో మళ్లీ స్కూళ్లు తెవరబోతున్న క్రమంలో పిల్లల సంఖ్య పెంచాలని విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఒక ప్రణాళిక లేకపోవడం వల్ల వారు పాఠశాల వరకు రాలేకపోతున్నారు. పిల్లలకు ఉచితంగా భోజనం కల్పిస్తున్నా ఆకర్శించలేకపోతున్నారు. ఇందుకోసం గ్రామస్థాయిలో సర్వే చేయిలి. స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలి. ఎందుకంటే దేశ భవిష్యత్ పాఠశాల నుంచే మొదలవుతుంది. ఆరోగ్యకరమైన సమాజం కావాలంటే చదువు కావాలన్న సంకల్పాన్ని నెరవేర్చడం అవసరం. ఇందుకోసం ప్రణాళిక అవసరం. వసతి గృహాల్లో వసతులు లేవు. అలాంటి వాటిని నడిపే బదులు గ్రామాల్లోనే తల్లిదండ్రుల వద్ద పిల్లలను అప్పగించి, స్కూళ్లకు పంపడం నేర్పించాలి. స్కూళ్లో పెన్సిల్ మొదలు, పుస్తకాలు బట్టలు, ఫీజులు ఉచితం చేయాలి. కులమతాలకు అతీతంగా చేసి మంచి భోజన వసతులు స్కూళ్లలోనే కల్పించాలి. అప్పుడు పిల్లలు ఇంటినుంచే స్కూళ్లకు వచ్చేందుకు ఇష్టపడతారు. తల్లిదండ్రులు కూడా ఇందుకు ఒప్పుకుంటారు. ఇది పెద్దగా బడ్జెట్‌తో కూడుకున్న పనికాదు. ఇప్పుడు హాస్టళ్లకు పెడుతున్న ఖర్చుతో దీనిని నెరవేర్చవచ్చు. ఇలా చేస్తే వారే రేపటి పౌరులుగా తయారవుతారు. మనం నేర్పిన నడవడిక, మనం తీర్చిదిద్దిన అక్షరాలు వారి జీవిత గమ్యానికి బాటలు వేస్తాయి. పిల్లలు ఎలా ఎదిగాలి, ఫలితాలు రాబట్టేలా ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలి. సమాజాభివృద్ధికి ఉపయోగపడే వ్యక్తిత్వ వికాసాన్ని పిల్లలు పుణికి పుచ్చుకునేలా బడిలోనే పునాది వేయాల్సి ఉంటుంది. గత అనుభవాలను మననం చేసుకుంటూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ బడి పట్ల సమాజానికి నమ్మకం కలిగేటట్లు కార్యాచరణ సిద్ధం చేస్తే మంచిది. ఇందుకు తల్లిడదండ్రులను, గ్రామంలో పెద్దలను పలకరిస్తే బోలెడు సమాచారం చెబుతారు. ప్రభుత్వ బడి బాగా నడుస్తుందంటే మన సమాజం బాగుపడ్డట్లుగానే భావించాలి. ఎందుకంటే ఇప్పటికీ ఇంకా ప్రభుత్వ బడి పట్ల నమ్మకం కలిగిన తల్లిదండ్రులు ఈ సమాజంలో ఉన్నారు. వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు నాలుగు అక్షరాలు, నైతిక విలువలు నేర్పే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాల్సిందే. ఆటంకాలు ఎన్నొచ్చినా ప్రభుత్వం బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను తిప్పినా.. పిల్లలకు తగు న్యాయం చేయటం కూడా ఉపాధ్యాయుల బాధ్యత. అలాగే పిల్లలకు బోధన చేసే ఉపాధ్యాయులకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఒత్తిడి లేకుండా ఉపాధ్యాయులు బడిలో పిల్లలకు బోధన మాత్రమే చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. పాస్ టార్గెట్లు పెట్టడం వల్ల పిల్లలలో సృజనాత్మకత దెబ్బ తింటుంది. బట్టీయ పద్ధతి వల్ల సృజనాత్మకంగా ఆలోచించటం మరచి భవిష్యత్తు అంతా ఎదుటి వాళ్ళ మీద ఆధారపడటం తప్ప తనంతట తను బతకడం అలవాటు లేని పరిస్థితులలోకి నెట్టివేయ బడతారు. ఇవన్నీ అధిగమించాలంటే ప్రభుత్వ సంకల్పమే ముఖ్యం. నీతి ఆయోగ్ సమావేశంలో చెప్పిన అంశాలను ఆచరణలో పెట్టాలి. అందుకు అనుగుణంగా ముందు రాష్ట్రంలోని పాఠశాలల పరిస్థితులను తెలుసుకుని వాటిని బాగు చేయాలి. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపగలిగేలా పరిస్థితుల్లో మార్పు తీసుకుని రావాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీని కూడా అరికట్టాలి. లక్షల్లో ఫీజులు కట్టడం కోసం తల్లిదండ్రులు నానా యాతన పడుతున్నారు. ఇది తప్పాలంటే ప్రభుత్వ బడులు బలోపేతం కావాలి. అందుకు సంకల్పం ఉంటే మార్పు సాధ్యమే.

## గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..


తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో కీలక రంగంగా లాజిస్టిక్స్‌ను ప్రభుత్వం గుర్తించిందన్నారు. లాజిస్టిక్స్ పాలసీ 2.0 ద్వారా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మెగా మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, డ్రై పోర్టుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. బాండెడ్ వేర్ హౌజింగ్ లాజిస్టిక్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఏఐ సైబర్ సెక్యూరిటీ మెషీన్ లెర్నింగ్ వినియోగానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. లాజిస్టిక్స్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను తయారు చేయడంపైనా ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని హామీ మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.



# సమ్మక్క సాగర్‌కు ఎన్‌వోసీ ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన సమ్మక్క?సారక్క ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్ర జల సంఘం తుది పరిశీలనకు తీసుకెళ్లేందుకు అవసరమైన అభ్యంతర రహిత పత్రం, ఎన్‌ఓసీ జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం తరపున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారిక విజ్ఞాపన పత్రాన్ని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రికి సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి జలాల వినియోగం, పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి, రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించడం వంటి అంశాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సమ్మక్క?సారక్క బ్యారేజ్ తెలంగాణ రైతాంగానికి అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని ఆయన వివరించారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి గారు తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారని, అంశాన్ని సానుభూతితో పరిశీలిస్తామని హామీ ఇచ్చారని గణనీయంగా తగ్గిందని వివరించారు. సమ్మక్క-సారక్క బ్యారేజ్ ద్వారా గోదావరి నుంచి 46.96 టీఎంసీల నీటిని మళ్లించి ఎస్సారెస్పీ స్టేజ్?2 కింద 4.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించనున్నట్లు మంత్రి తెలిపారు. అదనంగా రామప్ప-పాకాల లింక్ కాలువ ద్వారా మరో 30 వేల ఎకరాలకు కొత్తగా సాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యాపేట జిల్లాలో 2,34,199 ఎకరాలు, మహబూబాబాద్ జిల్లాలో 96,494 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 85,774 ఎకరాలు, వరంగల్ జిల్లాలో 22,422 ఎకరాలు, జనగామ జిల్లాలో 1,111 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. రామప్ప?పాకాల లింక్ కాలువ ద్వారా ములుగు జిల్లాలో 8,000 ఎకరాలు, వరంగల్ నర్సంపేట ప్రాంతంలో 22,000 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. దే కాకుండా జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకంలోని కొంత ఆయకట్టు



మంత్రి తెలిపారు. ఈ పరిణామం సమ్మక్క-సారక్క ప్రాజెక్టు అనుమతుల పక్రియలో కీలక మలుపుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర జల సంఘంలోని అంతర్‌రాష్ట్ర వ్యవహారాల డైరెక్టరేట్ మినహా మిగతా అన్ని ప్రధాన డైరెక్టరేట్ల నుంచి ప్రాజెక్టుకు ఇప్పటికే అనుమతులు లభించాయని మంత్రి వెల్లడించారు. ఎన్‌ఓసీ లేకపోవడం వల్ల మాత్రమే డీపీఆర్ తుది పరిశీలన నిలిచిపోయిన విషయాన్ని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు ముంపు, బ్యాక్‌వాటర్ ప్రభావిత ప్రాంతాలపై ఇరు రాష్ట్రాల ఇంజినీర్లు ఇప్పటికే సంయుక్త సర్వే నిర్వహించారని మంత్రి తెలిపారు. మరింత ఖచ్చితమైన సర్వే కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందించిందన్నారు. సర్వే ఖర్చుల కోసం రూ.9.883 కోట్లను 2026 ఏప్రిల్‌లో ఛత్తీస్‌గఢ్ జలవనరుల శాఖకు విడుదల చేసినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం బీజాపూర్ జిల్లాలో సర్వే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ముంపు లేదా బ్యాక్‌వాటర్ ప్రభావిత భూములు గుర్తించిన పక్షంలో చట్టబద్ధంగా పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే పరిహార మొత్తాన్ని ముందుగానే డిపాజిట్ చేసేందుకు కూడా తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. సమ్మక్క,సారక్క ప్రాజెక్టు మూలాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పీవీ నరసింహారావు కంతనపల్లి సుజల స్రవంతి పథకంలో ఉన్నాయని మంత్రి వివరించారు. గోదావరి నదిపై కంతనపల్లి వద్ద బ్యారేజ్ నిర్మించి ఎస్సారెస్పీ స్టేజ్?2 ఆయకట్టును స్థిరీకరించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందన్నారు. 2009 ఫిబ్రవరి 10న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.27 ద్వారా ప్రాజెక్టుకు పరిపాలనా అనుమతి లభించిందని, 2012 మార్చి 2న కేంద్ర జల సంఘం డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటిపారుదలరంగ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రాజెక్టును పునఃరూపకల్పన చేశారని మంత్రి తెలిపారు. సాంకేతిక అధ్యయనాల అనంతరం బ్యారేజ్‌ను ములుగు జిల్లాలోని తూపాకులగూడెం వద్ద నిర్మించడం సాంకేతికంగా, ఆర్థికంగా మరింత ప్రయోజనకరమని తేలిందన్నారు. ఈ మార్పుతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ముంపు ప్రభావం స్థిరీకరణకు కూడా ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని వందలాది గ్రామాలకు తాగునీటి ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను 2021 ఆగస్టు 31న కేంద్ర జల సంఘానికి సమర్పించినట్లు మంత్రి తెలిపారు. హైడ్రాలజీ డైరెక్టరేట్, కాస్ట్ ఎస్టిమేట్స్ డైరెక్టరేట్, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కేంద్ర భూగర్భ జల మండలి సహా పలు ప్రధాన అనుమతులు ఇప్పటికే లభించాయని చెప్పారు. 2024 జూలై నుంచి 2026 జనవరి వరకు కేంద్ర జల సంఘం కోరిన వివరణలన్నింటికీ తెలంగాణ నీటిపారుదల శాఖ సమగ్ర సమాధానాలు సమర్పించిందన్నారు. ఎన్‌ఓసీ సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం గత రెండేళ్లుగా నిరంతరంగా కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. 2024 ఏప్రిల్ 26, ఆగస్టు 12, 2025 జనవరి 24, ఏప్రిల్ 23 తేదీల్లో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి అధికారిక లేఖలు రాసినట్లు తెలిపారు. 2025 సెప్టెంబర్ 22న రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని స్వయంగా కలిసి ఇదే అంశాన్ని ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. అంతే గాకుండా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్ తో, కేంద్ర జల సంఘం చైర్మన్‌తో కూడా ఈ అంశంపై చర్చలు జరిపినట్లు మంత్రి తెలిపారు. 2025 నవంబర్, డిసెంబర్ నెలల్లో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు ప్రత్యేక విజ్ఞప్తులు పంపి అనుమతుల పక్రియను వేగవంతం చేయాలని కోరినట్లు వివరించారు. ప్రస్తుతం సర్వే పనులు కొనసాగుతుండటం, తెలంగాణ ప్రభుత్వం అవసరమైన నిధులు విడుదల చేయడం, ముంపు ప్రభావితులకు నష్టపరిహారం చెల్లించేందుకు ముందుకు రావడం, రెండు రాష్ట్రాల మధ్య సానుకూల వాతావరణం నెలకొనడం వల్ల ఎన్‌ఓసీ త్వరలోనే లభించే అవకాశాలు మెరుగయ్యాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. త్తీస్‌గఢ్ ప్రభుత్వం ఎన్‌ఓసీ జారీ చేసిన వెంటనే కేంద్ర జల సంఘం అంతర్‌రాష్ట్ర వ్యవహారాల డైరెక్టరేట్ డీపీఆర్ తుది పరిశీలన పూర్తి చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దీంతో సమ్మక్క?సారక్క బ్యారేజ్ అమలుకు ఉన్న చివరి ప్రధాన పరిపాలనా అడ్డంకి కూడా తొలగిపోయే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. ల్గ÷తుల ప్రయోజనాలు, సాగునీటి భద్రత, తాగునీటి అవసరాలు, అంతర్‌రాష్ట్ర సత్సంబంధాలు ? ఈ నాలుగు అంశాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం సమ్మక్క-సారక్క ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తోందని మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

## శాంతిభద్రతల కారణంగానే పవన్ సభకు
# నిరాకరణ

మొదటిపేజీ తరువాయి..

హిట్లర్ ఆదర్శం అని తానెప్పుడూ చెప్పలేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్నవారు ఎవరైనా.. హిట్లర్ తమకు ఆదర్శం అని చెబుతారా? అని ప్రశ్నించారు. పార్టీ అధిష్ఠానంతో జరిగిన సమావేశంలో మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీలో తనను ఆయనే కౌగిలించుకున్నారని .. తాను కౌగిలించుకోలేదని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాటిస్తున్నారని విమర్శించారు. పలు ప్రాజెక్టులకు నిధులు విడుదల కాకపోవడానికి కిషన్‌రెడ్డే కారణమని మరోమారు కుండబద్దలు కొట్టారు. రీజినల్ రింగ్ రోడ్డుకు కూడా కిషన్‌రెడ్డి అడ్డుపడ్డారని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్ర సీఎంతో కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రధానితో ఒక్కసారైనా మాట్లాడారా అని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎక్కడైనా తెలంగాణకు అనుకూలంగా మాట్లాడినట్లు నిరూపించాలన్నారు. ఎవరి వద్ద వ్యతిరేకంగా మాట్లాడారో వాళ్లే నాకు చెప్పారు.

పోలవరం కోసం 5 మండలాలను ఏపీలో కలిపారు. అదేరీతిలో తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి 1500 ఎకరాలు సాధించలేరా?మహారాష్ట్రను ఒప్పించే వరకు క్యాబినెట్ సమావేశానికి రానని కిషన్‌రెడ్డి, రాజీనామా చేస్తామని 8 మంది భాజపా ఎంపీలు చెప్పలేరా?ఆ పార్టీ ఎంపీలు గట్టిగా అడిగితే రాష్ట్రానికి నిధులు వస్తాయి కదా! రీజినల్ రింగ్ రోడ్డు ను కూడా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారు. కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. గాడ్సేనే కాదు.. కిమ్‌ను కూడా బీజేపీ ఆదర్శంగా తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. బీజేపీకి తెలిసింది ఓట్ చోరీ.. లేకపోతే సీట్ చోరీ అని ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్‌లో సంఖ్యాబలం లేకపోయినా మూడో అభ్యర్థిని నిలబెట్టినప్పుడే బీజేపీ దుర్బుద్ధి బయటపడిందన్నారు. మీనాక్షి నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వామిక చర్య అని అభివర్ణించారు. ఆమె నామినేషన్ తిరస్కరణ అత్యంత బాధాకరమన్నారు. మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదని స్పష్టం చేశారు. మహిళా వ్యతిరేకి బీజేపీ అని సీఎం రేవంత్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) భాజపా కార్యకర్తలా వ్యవహరించారని విమర్శించారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌ను భాజపా ఆదర్శంగా తీసుకుందని.. ఆ పార్టీ నేతలు ఆయనలా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఉత్తర కొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయని, ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయన్నారు. ఇదిలావుంటే ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌తో సిఎం రేవంత్ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగానే అయనను కలిసినట్లు తెలిసింది.

## హైదరాబాద్‌లో ప్రతికూల వాతావరణం

మొదటిపేజీ తరువాయి..

కారణంగా ఢిల్లీ నుంచి శంషాబాద్ వస్తున్న విమానాన్ని బెంగళూరుకు డైవర్ట్ చేశారు. రేవంత్‌రెడ్డి సాయంత్రం 6.30 గంటలకు ఢిల్లీ నుంచి ఇండిగో విమానంలో బయలుదేరారు. హైదరాబాద్‌లో వర్షం కారణంగా ప్రతికూల పరిస్థితులు ఏర్పడటంతో విమానాన్ని బెంగళూరుకు మళ్లించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. చందానగర్, మియాపూర్, జేఎన్టీయూ, కేపీహెచ్‌బీ, జీడిమెట్ల, సనత్‌నగర్, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, నాంపల్లి, అబిడ్స్, కోఠి, బషీర్‌బాగ్, నారాయణగూడ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. పలుచోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి.పలుచోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి. వర్షానికి ప్రధాన రహదారిపైకి భారీగా వరదనీరు చేరుతోంది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది.



## రాజ్యసభకు 24మంది ఏకగ్రీవ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

వీటిలో 24 స్థానాలకు ఫలితాలు ప్రకటించారు. గెలుపొందిన అభ్యర్థులకు విన్నింగ్ సర్టిఫికేట్లను రిటర్నింగ్ అధికారులు అందజేశారు. రాజ్యసభలో ఎన్డీయే సంఖ్యాబలం 16 కాగా, తాజాగా మరో ముగ్గురు గెలవడంతో ఆ బలం 19కి చేరింది. కాంగ్రెస్ 5 సీట్లు గెలుచుకోగా, నాలుగు సీట్లు ఇంతకు ముందే ఆ పార్టీకి ఉన్నాయి. దీంతో రాజ్యసభలో కాంగ్రెస్‌కు ఒక సీటు మాత్రమే పెరిగింది. ఆంధప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో 3 సీట్లు కోల్పోయింది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ సైతం తన సీట్లు బీజేపీకి కోల్పోయింది. బీజేపీ అభ్యర్థి దేబాశిష్ సమంతరాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమంతరాయ్ మే 26న బీజేడీ రాజ్యసభ పదవి వదిలి బీజేపీలో చేరారు. తిరిగి బీజేపీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆంధప్రదేశ్‌లో ఎన్డీయే నాలుగు సీట్లు గెలుచుకోగా, గుజరాత్‌లోని నాలుగు సీట్లను కూడా ఎన్డీయే ఎగరేసుకుపోయింది. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ 3 సీట్లు గెలుచుకోగా, బీజేపీ ఒక సీటు దక్కించుకుంది. మధ్యప్రదేశ్‌లోని మొత్తం 3 సీట్లు, రాజస్థాన్‌లోని 3 సీట్లలో రెండు సీట్లు బీజేపీ గెలుచుకుంది. అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్‌లోని ఒక్కో స్థానాన్ని బీజేపీ దక్కించుకుంది. మేఘాలయలో ఎన్డీయే భాగస్వామి అయిన ఎన్‌పీపీ అక్కడి ఏకైక స్థానాన్ని గెలుచుకుంది. మహారాష్ట్ర, ఒడిశాలోనూ ఒక్కోసీటును ఎన్డీయే దక్కించుకోగా, తమిళనాడులోని ఏకైక స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది.

## మీనాక్షికి సుప్రీంలో దక్కని ఊరట

మొదటిపేజీ తరువాయి..

అధికారి తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ప్రస్తుతం ఎన్నికల పక్రియ కొనసాగుతు న్నందున, ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని కోర్టు స్పష్టం చేసింది. నామినేషన్ తిరస్కరణపై అభ్యంతరాలు ఉంటే ఎన్నికల పక్రియ ముగిసిన తర్వాత నిబంధనల ప్రకారం 'ఎన్నికల పిటిషన్' దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేస్తూ, మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసుపై కీలక విచారణ జరిపింది. మీనాక్షి నటరాజన్ తరఫున కోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ బలమైన వాదనలు వినిపించారు. ఆమెపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని, ఒక ప్రైవేట్ ఫిర్యాదుకు సంబంధించిన అంశాన్ని కోర్టు ఇంకా పరిగణనలోకి కూడా తీసుకోలేదని సింఘ్వీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఆ వ్యవహారంలో కేవలం నోటీసు మాత్రమే ఇచ్చారని, అలాంటప్పుడు క్రిమినల్ కేసుల వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదనే ప్రశ్నే ఉత్పన్నం కాదని ఆయన వాదించారు. రిటర్నింగ్ అధికారి చట్ట విరుద్ధంగా, అత్యంత ఏకపక్షంగా వ్యవహరించి నామినేషన్‌ను తిరస్కరించారని కోర్టుకు విన్నవించారు. అయితే, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మైలురాయి లాంటి తీర్పులను ఉటంకించిన ధర్మాసనం, ఎన్నికల పక్రియ మధ్యలో కోర్టులు జోక్యం చేసుకోలేవని తేల్చి చెప్పింది. రిటర్నింగ్ అధికారి నిర్ణయంపై ఇప్పుడు స్టే ఇవ్వలేమని, బాధితులు ఎన్నికల అనంతరం తగిన హైకోర్టును ఆశ్రయించడమే ఏకైక మార్గమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీసుకున్న ఈ నిర్ణయంతో మీనాక్షి నటరాజన్‌కు ప్రస్తుతానికి న్యాయపరమైన ఉపశమనం లభించనట్లయింది.

## తిరుగుబాటు ఎంపిల కొత్త ఎత్తుగడ

మొదటిపేజీ తరువాయి..

'నిజమైన టీఎంసీ' పార్లమెంటరీ గ్రూప్ అని క్లెయిమ్ చేసుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలుసుకోనున్నారు. ఈ విషయాన్ని రెబల్ ఎంపీ జగదీష్ చంద్ర బర్మా బసునియా ధృవీకరించారు.

ఇప్పటికే తమ గ్రూపు స్పీకర్‌కు ఒక రిప్రజెంటేషన్ సమర్పించిందని, తమను 'రియల్ టీఎంసీ' పార్లమెంటు గ్రూపుగా గుర్తించాలని కోరేందుకు ఈనెల 15న మరోసారి కలుసుకోనున్నామని రెబల్ ఎంపీ జగదీష్ చంద్ర బర్మా బసునియా తెలిపారు. ప్రత్యేక పార్లమెంటరీ గ్రూపు ఏర్పాటుకు, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేకు మద్దతించేందుకు రెబల్ ఎంపీలు పట్టుదలగా ఉండగా, వారికి మద్దతిస్తున్న వారిలో బసునియా ఉన్నారు. ఆయన కూచ్ బెహర్ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పార్టీ ఎంపీలను ఫిరాయింపులకు కొందరు ప్రోత్సహిస్తున్నారంటూ టీఎంసీ ఎంపీ కీర్తి అజాద్ చేసిన ఆరోపణలను బసునియా తోసిపుచ్చారు. ఆయన అబద్ధలాకోరు అనీ, ఆ విధంగా చెప్పడం సరికాదని అన్నారు. తాము 19 మంది ఎంపీలమనీ, ఆయన కూడా ఒక ఎంపీయేనని, ఇలాంటి ఆరోపణలు చేయడం మంచిదికాదని చెప్పారు. తిరుగుబాటు ఎంపీలకు కకోలీ ఘోష్ దస్తిదార్ నాయకత్వం వహిస్తున్నారు. లోక్‌సభలోని 20 మంది టీఎంసీ ఎంపీలు ఎన్డీయేకు మద్దతిస్తున్నట్టుగా ఆమె ఇటీవల ప్రకటించారు. ఈ గ్రూపులో శతాబ్దీ రాయ్, యూసుఫ్ పఠాన్, సయోనీ ఘోష్, శత్రుఘ్నసిన్హా తదితర ఎంపీలు ఉన్నారు.



# రేవంత్ నియంతపాలనకు రోజులు దగ్గర పడ్డాయి

## ఇతర రాష్ట్రాల్లోలాగే తెలంగాణలోనూ కాంగ్రెస్ ఖతం

## కాంగ్రెస్ పార్టీకి ఈసారి డిపాజిట్లు కూడా దక్కవు

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జోస్యం

కరీంనగర్,జూన్12(సాక్ష్యం): రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా అదే జరగబోతోందని అన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. . సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అందాల పోటీల కోసం మరో రూ.100 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మూటలు పంపటానికి నగదు ఉంటుందని, కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపి రైతుబంధు నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. ఇప్పుడు సీఎం రేవంత్‌కు ఏమైందని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాది రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. రెండోసారి మూడు ఎకరాలకు, మూడోసారి రెండెకరాలకే ఇచ్చారు. మొత్తం విక్రయానికి రైతులు పడిగాపులు కాశారు. సంచులు చెదలు పట్టినా వడ్లు కొనే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంటల ఉచిత కరెంటూ పోయింది. కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారు. రైతులు ఆ పార్టీకి ఓటేసే పరిస్థితి లేదన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు



రూ.20వేల కోట్లు ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని చెబుతున్నారు. కేసీఆర్ క్రమం తప్పకుండా రైతుబంధు ఇచ్చారు. 45 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు గతంలో సిద్దిపేటలో సీఎం రేవంత్ ప్రకటించారు. 65 రోజులు పూర్తయినా ఇంకా పడలేదు. దేశవ్యాప్తంగా ప్రశంసలందుకున్న రైతు బీమా పథకం కూడా బంద్ అయింది. ఎల్ఐసీకి ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడంతో ఆ పథకం నిలిచిపోయింది. రైతు చనిపోతే ఆ కుటుంబానికి అందాల్సిన బీమా కూడా రావడం లేదు. ఎరువులకూ ఇబ్బందులు తప్పడం లేదు. వడ్లు, మక్కలు రూ.2,500, రూ.4వేల చొప్పున పింఛను ఇవ్వడం లేదు. ప్రభుత్వ సొమ్ము రూ.100 కోట్లతో సీఎం క్యాంప్ ఆఫీస్ నిర్మించుకున్నారు. అందాల పోటీలు, ఫుట్‌బాల్ సోకులకు నిధులు ఉంటాయి కానీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుబంధు, రైతుబీమాకు ఉండవా? రైతులకు డబ్బు ఇచ్చేందుకు రేవంత్‌కు మనసు రావడం లేదు. ఆయనకు అధికారం మత్తెక్కింది. హిట్లర్ పాలనను అంతం చేయడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారు. కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రావు. మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు.

### టిప్పర్ కిందపడి తల్లి మృతి

#### కొడుకుకు తీవ్ర గాయాలు

రంగారెడ్డి,జూన్12(సాక్ష్యం): గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి మృతి చెందగా.. కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కందుకూరు మండలం బేకరి కంచకు చెందిన భారతమ్మ (45), ఆమె కొడుకు అఖిల్(16)తో కలిసి ద్విచక్ర వాహనంపై ఆకుల మైలారంలోని ఆసుపత్రికి వెళ్లి తిరిగి వస్తున్నారు. దారిలో ఎదురుగా వచ్చే మరో టిప్పర్‌కు దారి వదలడానికి టిప్పర్ డ్రైవర్ బ్రేక్ వేశాడు. బైక్‌పై వచ్చిన తల్లి, కుమారుడు టిప్పర్ వెనుక భాగంలో బైక్‌ని ఆపారు. ఇది గమనించని డ్రైవర్ టిప్పర్‌ని వెనక్కి తోలాడు. ఈ క్రమంలో భారతమ్మ టిప్పర్ వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. అఖిల్ రెండు కాళ్లపై నుంచి టిప్పర్ చక్రం వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి.

### గంజాయితో పట్టుబడ్డ మోడల్ మిస్ హర్ష సన్నీ

ముంబై,జూన్12(సాక్ష్యం): మోడలింగ్ రంగంలో రాణిస్తూ.. కేరళ అందాల పోటీల్లో పాల్గొన్న ఓ యువతి, ఒక్క రాత్రిలో డ్రగ్స్ స్మగ్లర్‌గా మారి జైలుపాలైంది. బ్యాంకాక్ నుంచి ముంబైకి రూ.11.82 కోట్ల విలువైన హై-క్వాలిటీ 'హైడ్రోపోనిక్ గంజాయి'ని స్మగ్లింగ్ చేస్తూ.. మాజీ 'మిసెస్ కేరళ' కంటెస్టెంట్ హర్ష సన్నీ (28) ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులకు అడ్డంగా దొరికిపోయింది. ఎయిర్ ఇండియా విమానం ద్వారా బ్యాంకాక్ నుంచి ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి హర్ష సన్నీ చేరుకుంది. లగేజీ క్లియరెన్స్ సమయంలో ఆమె ప్రవర్తన కాస్త అనుమానాస్పదంగా ఉండటాన్ని ఎయిర్ ఇంటెలిజెన్స్ యూనిట్, కస్టమ్స్ అధికారులు గమనించారు.
ఆమెను పక్కకు పిలిచి, ఆమె వద్ద ఉన్న ట్రావెల్ బ్యాగ్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆ బ్యాగులో ప్యాక్ చేసిన 12 ప్లాస్టిక్ ప్యాకెట్లు కనిపించాయి. వాటిలో పచ్చటి పదార్థం ఉంది. వెంటనే అధికారులు 'ఎన్‌డిపిఎస్' కిట్‌తో కెమికల్ టెస్ట్ చేయగా, అది అత్యంత ఖరీదైన, నాణ్యమైన 'హైడ్రోపోనిక్ మారిజువానా' (గంజాయి) అని తేలింది.

# నగర జిమ్‌లలో స్టెరాయిడ్స్ వినియోగం

## యువతను పక్కదారి పట్టిస్తున్న ట్రైనర్లు

## కఠిన చర్యలు తీసుకోవాలని సిపికి రాజాసింగ్ లేఖ

హైదరాబాద్,జూన్12(సాక్ష్యం): మహానగరంలోని జిమ్‌లలో అక్రమంగా స్టెరాయిడ్ ఇంజెక్షన్ల విక్రయంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని కట్టడి చేయడానికి చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నగర సీపీకి ఎమ్మెల్యే రాజా సింగ్ శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. త్వరగా కండలు పెంచుకోవాలని యువతను కొందరు ట్రైనర్లు, కోచ్‌లు ప్రోత్సహిస్తున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల పర్యవేక్షణ లేకుండా ఈ ఇంజెక్షన్ల వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమన్నారు. ఇలాంటి జిమ్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నగర సీపీని గోషామహల్ ఎమ్మెల్యే కోరారు. జిమ్‌లలో అనాబాలిక్ స్టెరాయిడ్ ఇంజెక్షన్ల అక్రమ విక్రయం, వినియోగం వేగంగా పెరుగుతోందని రాసిన లేఖలో ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. ఇది యువత ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని తెలిపారు. స్టెరాయిడ్‌ల వాడకం వల్ల గుండె, కాలేయం, హార్మోన్ల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కొందరు జిమ్ నిర్వాహకులు, ట్రైనర్లు అక్రమంగా ఈ ఇంజెక్షన్ల సరఫరాలో పాల్గొంటున్నారనే ఆరోపణలు ఉన్నాయని నగర పోలీస్ కమిషనర్ దృష్టికి ఎమ్మెల్యే రాజాసింగ్ ఈ లేఖ ద్వారా తీసుకెళ్లారు. నగరంలోని జిమ్‌లపై పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించాలని సీపీకి గోషా మహల్ ఎమ్మెల్యే సూచించారు. స్టెరాయిడ్ ఇంజెక్షన్ల సరఫరా, పంపిణీ చేస్తున్న వారిని గుర్తించాలన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడే నిందితులపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. యువతకు స్టెరాయిడ్‌ల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. అక్రమ స్టెరాయిడ్ మాఫియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సీపీని ఎమ్మెల్యే రాజా సింగ్ కోరారు. యువత ఆరోగ్యాన్ని కాపాడేందుకు కఠిన చర్యలు అవసరమని ఆ లేఖలో సీపీ సజ్జనార్‌కు ఎమ్మెల్యే రాజా సింగ్ తెలిపారు.


GOOD NEWS TO FARMERS

In pursuance to the Order o. SO 2900(E) dated 24.10.2015 issued by Department of Agriculture and Co-operation and Farmers Welfare Department, Government of India, we intend to manufacture and market following 100% Water Soluble Mixture of Fertilizers (in Liquid/Granular Form) in all the Districts of Telangana State.

| S.No. | TYPE OF FERTILIZERS (NPK) | NUTRIENT PERCENTAGE |
|---|---|---|
| 1 | N:P:K | NPK 19:19:19 |
| 2 | N:P:K | NPK 13:40:13 |
| 3 | N:P:K | NPK 13:00:45 |
| 4 | N:P:K | NPK 00:09:46 |
| 5 | N:P:K | NPK 00:00:50 |
| 6 | N:P:K | NPK 06:05:32 |
| 7 | N:P:K | NPK 28:28:00 |
| 8 | N:P:K | 20:20:20: TE |
| 9 | N:P:K+Mg | 21:21:21+(2) |
| 10 | N:P:K+Mg | 18:46:00+(2) |
| 11 | N:P:K+Mg | 03:00:40+(2) |
| 12 | N:P:K+Zn | 11:52:00+(1) |
| 13 | N:P:K+Zn+B | 11:00:37+(0.7+0.3) |
| 14 | N:P:K+B | 12:03:43+(0.02) |
| 15 | N:P:K+Mgo+B | 17:17:17+(3+0.03) |
| 16 | N:P:K+S+B+Cu | 15:22:10+(0.6+1+1) |
| 17 | N:P:K+Mn+Zn+S | 00:15:15+(1.5+2.5+12) |
| 18 | N:P:K+Zn+Mgo+B+S | 00:20:30+(10+2+0.5+8) |
| 19 | NiPiK+S+Mgo+Zn+B+Cu | 06:05:32+(8+3+1+1+1) |
| 20 | N:P:K+Mgo+S+Zn+Mn+Fe | 22:15:06+(2+5+1+1+1) |
| 21 | N:P:K+B+Cu+Mn+Zn+Fe+Mo+S | 00:10:21+(0.3+1+4+3.5+1+0.001+7) |
| 22 | N:P:K+B+Cu+Mn+Zn+Fe+S | 00:14:18+(1+1+2+2.5+2.5+5) |
| 23 | N:P:K+Ca+Mgo+B+Cu+Mn+Zn+S | 00:12:18+(2+2+0.2+1+1+2.5+8) |
| 24 | N:P:K+B+TE | 10:30:20+(0.1)+TE Sugarcane |
| 25 | N:P:K+S+B+TE | 10:05:40+(2.5+0.2)+TE Potato |
| 26 | N:P:K+S+B+TE | 06:12:36+(4+0.3)+TE Cotton |

These Fertilizers will be helpful to the farmers for development of crops and increase in high yields.

NAVARATNAA CROPSCIENCE PVT.LTD,
1. 4-4/1/4, Sy No. 92/1/a, 94/a, Muduchintalapally Muncipality,
Ponnal Vill, Shamirpet Mdl, Medchal-Malkajgiri Dist,T.S. 500078.


# సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

## అర్హుల ఓట్లు తొలగకుండా జాగ్రత్త పడాలి

## కార్యకర్తలకు మంత్రి జూపల్లి సూచన

కొల్లాపూర్,జూన్12(సాక్ష్యం): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకిత భావంతో కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సర్ కార్యక్రమంపై



బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటరు జాబితాల సవరణ పక్రియలో బీఎల్‌ఏల పాత్ర అత్యంత కీలకమని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదుతో చేయాలన్నారు. తప్పులకు ఆస్కారం లేకుండా ఓటరు జాబితాను రూపొందించడంలో బీఎల్‌ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారధులుగా పనిచేయాలన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ ఎయిరిండియా ఘటనకు ఏడాది

## దుర్ఘటనపై దర్యాప్తు పురోగతిలో ఉంది

## ప్రమాదంపై ఇంకా దుష్ప్రచారాలు చేయడం తగదు

## కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ,జూన్12(సాక్ష్యం): అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన దుర్ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ ఘటన జరిగి నేటికి ఏడాది అయింది. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి స్పందించారు. ఈ దుర్ఘటనకు సంబంధించి తప్పుడు ప్రచారాలు చేయొద్దని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. విమాన ప్రమాదంపై జాతీయ, అంతర్జాతీయ కనుగొన్న విషయాలను నిర్ధరించుకొనేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొంది. గతేడాది అహ్మదాబాద్‌లో టేకాఫ్ అయిన వెంటనే ఎయిరిండియా విమానం కుప్పకూలిన ఘటనలో 241 మంది ప్రాణాలు కోల్పోవడం అందరినీ విషాదానికి గురిచేసిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో విశ్వాస్ కుమార్ అనే వ్యక్తి మాత్రమే ప్రాణాతో బయటపడ్డారు. విమానం హాస్టల్ భవనంపై కూలడంతో మృతుల సంఖ్య 260కి చేరింది. బాధిత కుటుంబాలకు



నిబంధనలకు అనుగుణంగా నిష్పక్షపాతంగా దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా నిర్ధరించడానికి ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కృషి చేస్తోందన్నారు. ప్రమాదంపై త్వరలో తుది నివేదిక వస్తుందని.. దాని ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విమానయాన భద్రతను మరింత మెరుగుపరిచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అంతర్జాతీయ సమీక్షలు, సంప్రదింపు పక్రియలు పూర్తయిన తర్వాత విమాన ప్రమాదంపై తుది నివేదిక విడుదల చేస్తామని ఈ దుర్ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏబీఐ) వెల్లడించింది. ప్రమాదానికి అసలు కారణం తెలుసుకొనేందుకు ఫ్లైట్ రికార్డర్ డేటా, ఇంజిన్ భాగాలు, ఇతర ఆధారాలను విశ్లేషిస్తున్నామని తెలిపింది. ఇప్పటివరకు దర్యాప్తులో గణనీయమైన పురోగతి సాధించామని.. అందులో టాటాగ్రూప్ నష్ట పరిహారం చెల్లించింది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇదిలావుంటే ఆ విమానం కూలిన హాస్టల్ భవనం స్థానంలో రూ.547 కోట్లతో మెడికల్ హబ్‌ను అభివృద్ధి చేయనున్నట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర మంత్రి ప్రఫుల్ పన్సేరియా వెల్లడించారు. వైద్య విద్యార్థులకు కొత్త అవకాశాలు కల్పించేందుకు దీనిని ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. 15 బాధిత కుటుంబాలు తమ ఆత్మీయుల వ్యక్తిగత వస్తువులను స్వీకరించడానికి నిరాకరించా యని ఎయిరిండియా మాతృ సంస్థ టాటా గ్రూప్ శుక్రవారం వెల్లడించింది. 91 శాతం కుటుంబాలకు కోటి రూపాయల నష్ట పరిహార చెల్లింపును పూర్తిచేశామని తెలిపింది. పత్రాలు సరిగా లేని, పరిహార స్వీకరణకు నిరాకరించిన కేసుల్లో పరిహార చెల్లింపు పక్రియ పూర్తికాలేదని చెప్పారు. 96 శాతం బాధిత కుటుంబాలకు మధ్యంతర పరిహారం కింద రూ.25 లక్షలు అందించామని పేర్కొంది.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం

## కఠినంగా వ్యవహరిస్తామని సిఎం సువేందు హెచ్చరిక

కోల్‌కతా,జూన్12(సాక్ష్యం): శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ విధ్వంసం, హింస, పోలీసులపై దాడులకు పాల్పడేవారిని ఉపేక్షించబోమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి గట్టి హెచ్చరిక చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఆటంకం కలిగించే ఏ ఒక్కరినీ విడిచిపెట్టేది లేదని, కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. అలాంటి ఘటనలు పునరావృతమైతే తనకంటే చెడ్డవాడు ఎవరూ ఉండరని హెచ్చరించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న తరుణంలో రాష్ట్ర బీజేపీ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ, తమ ప్రభుత్వ ప్రాధాన్యతా క్రమాల్లో శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత కీలకమని చెప్పారు. సంఘ విద్రోహ శక్తులను ప్రభుత్వం అనుమతించే ప్రసక్తేలేదని, విధ్వంసకాండకు పాల్పడినా, చట్టాన్ని సవాలు చేసినా తీవ్ర పరిణామాలు తప్పవని అన్నారు. అలాంటి ఘటనలు పునరావృతమైతే తనకంటే చెడ్డవాడు ఉండడని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని సంఘటనలు చోటుచేసుకున్నాయని, వాటి వ్యవహారంలో చాలా కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. పార్క్ సర్కస్, ఆసన్‌సోల్‌లో చెదురుమదురు ఘటనలు చోటుచేసుకున్నా మొత్తంగా చూస్తే శాంతిభద్రతల పరిస్థితి చాలామటుకు అదుపులోనే ఉందన్నారు. మోదీ నాయకత్వం, గైడెన్స్‌లో డబుల్ ఇంజన్ ప్రభుత్వం స్వల్ప వ్యవధిలోనే కొన్ని పనులు పూర్తి చేసిందని అన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వ ప్రయోజనాలు ఇప్పటికే ప్రజలకు అందడం మొదలైందని, రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని చెప్పారు. సరిహద్దుల్లో బోర్డర్ మేనేజిమెంట్, సెక్యూరిటీ ప్రాజెక్టుల కోసం బీఎస్ఎఫ్‌కు భూములు అప్పగించామని, ఈ పక్రియ కొనసాగుతుందని చెప్పారు. చికెన్ నెక్ కారిడార్‌కు ఆనుకున్న ప్రాంతాల్లో ఫెన్సింగ్ పనులు మొదలయ్యాయని చెప్పారు.

# నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి

## రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్

నిజామాబాద్,జూన్12(సాక్ష్యం): రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తెలిపారు. నిజామాబాద్ నగరంలోని ఎరువులు, విత్తన దుకాణాల్లో రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాలకు ఇతర రాష్ట్రాల నుంచి విత్తనాల సరఫరా జరుగుతున్నట్లు గుర్తించారు. నిషేధిత గడ్డిమందు విక్రయిస్తున్న కొందరు యజమానులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుబాటులో ఉన్న రకాలను బోర్డుపై రాయాలని ఆదేశించారు. ఎవరైనా ఎరువుల కొరతను సృష్టించినా, అధిక ధరలకు యూరియా అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలు, ఎరువులకు సంబంధించిన రసీదులను విధిగా తీసుకోవాలని సూచించారు. వారి వెంట వ్యవసాయ అధికారులు ఉన్నారు.


MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
రిజిష్టర్డ్ ఆఫీస్: 8/596 ఎ, పద్మప్రభ బిల్డింగ్, శ్రీరామ స్వామి టెంపుల్ దగ్గర, చెర్పు-త్రిప్రయార్ రోడ్, త్రిప్రయార్, త్రిస్సూర్, కేరళ 680567, ఫోన్ నం: 0487-3520504, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

అయితే, కింద సంతకంకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) కింద మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MAHOFIN) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నిబంధన 9తో సహా సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మరియు దానిపై వడ్డీ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న నిబంధనలలోని *[చట్టం] 9వ నియమంతో చదవబడిన సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని సింబాలిక్ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు క్రింద పేర్కొన్న విధంగా సంబంధిత ప్రతి ఆస్తికి మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి:

| క్ర.సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | అమీన్ ఫాతిమా, సయ్యద్ రషీద్, /MLAP0148038269/ రాంగిరి | తెలంగాణ, పిన్: 508001;, నల్గొండ పట్టణం & జిల్లా, ఖాజా బౌలి దగ్గర, వద్ద సర్వే నం. 848, వార్డు నం. 3, బ్లాక్ నం. 3, అసెస్‌మెంట్ నం. 1042043909; ఇంటి నం. 3-3-36/2. విస్తీర్ణం: 102.00 చదరపు గజాలు = 85.28 చదరపు మీటర్లు (మొత్తం 202.00 చదరపు గజాల స్థలంలో); ప్లింత్ ఏరియా: 312.00 చదరపు అడుగులు; ఆర్.సి.సి., పైకప్పు; భవనం వయస్సు: 2 సంవత్సరాలు. ఆస్తి వివరాలు: సరిహద్దులు: తూర్పు - అంజద్ ఖాన్ ప్లాట్ భాగం, పడమర - సయ్యద్ ఖైరుద్దీన్ ప్లాట్, దక్షిణం - 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం - మల్లార్ ఇల్లు. | 06-03-2026 & రూ.414128/- | 09-06-2026 |
| 2 | గుండ్ల సురేష్, గుండ్ల లక్ష్మి, కర్రి అంజివరావు, /NHL01110009875/ తిరుమల టాకీస్ ఎక్స్ రోడ్ | కొత్తగూడెం (గ్రా), ఖమ్మం కార్పొరేషన్ లిమిట్స్, ఖమ్మం మండలం, రామాలయం దగ్గర, ఖమ్మం (అర్బన్) ఖమ్మం, తెలంగాణ, పిన్: 507002. వద్ద విస్తీర్ణం 194.75 చ.గజాల సైట్ అందులోని నిర్మాణాలతో ఇం.నం. 19-1-53 (పాత నం: 1-53) పార్ట్ ఓపెన్ సైట్. తూర్పు: కె వరదయ్య ఇల్లు, పడమర - డోనర్ ఇం.నం. 19-1-53 పార్ట్, దక్షిణం - కె లక్ష్మయ్య ఇల్లు, ఉత్తరం - మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు | 06-03-2026 & రూ.257083/- | 09-06-2026 |

తేది: 13 జూన్ 2026 | ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
ఇంటి నెం. 15-12-14 (కొత్తది), పాత ఇంటి నెం. 6-2-14, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం. 10 మరియు 11, సర్వే నెం. 264 మరియు 265, శ్రీ కృష్ణ నగర్, ఖానాపురం హవేలీ, మిరాయి పొట్లం వీధి పక్కన, ఖమ్మం-507002. ఫోన్: 08742-298955, సెల్ నెం. 7625079213.
ఇ-మెయిల్: khammam@canfinhomes.com, web. www.canfinhomes.com
CIN No. L85110KA1987PLC008699

అనుబంధము-4-ఎ (రూల్ 9(1)లోని నిబంధలను చూడుము)

స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్ వారి అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనము చేసుకొని కలకొండ ఉదయ్ కుమార్, తండ్రి గురునాథం (దరఖాస్తుదారు) మరియు కలకొండ అరుణ, భర్త గురునాథం (సహ-దరఖాస్తుదారు) ల నుండి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారికి 12-06-2026 నాటికి రావలసిన బకాయి మొత్తం రూ. 29,58,038/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల ముప్పై ఎనిమిది మాత్రమే) మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో వసూలు చేసుకొనుటకు "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే", "ఎక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన తేది: 06-07-2026న ఇ-వేలము ద్వారా విక్రయించబడును. రిజర్వు ధర: రూ. 20,00,000/- (రూపాయలు ఇరవై లక్షలు మాత్రమే) మరియు బయానా: రూ. 2,00,000/- (రూపాయలు రెండు లక్షలు మాత్రమే).

ఆస్తి యొక్క వివరణ

జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఖమ్మం జిల్లా మరియు ఎదులాపురం రెవెన్యూ గ్రా॥ మరియు మున్సిపాలిటీలోని సర్వే నెం. 153/ఇ1లో పెద్ద తాండా వద్ద ఉన్న 95-00 చ॥గ॥లు దానికి సమానమైన 79-42 చ॥మీ॥ల విస్తీర్ణముతో నివాస ఇంటి నెం. 1-66/5సి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఎన్. శేష కుమారి ప్లాటు, ఉత్తరం: 18 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఎన్. బాబు ప్లాటు.

తెలిసినంత వరకు రుణభారములు: ఏమీలేవు

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలు అధికారిక వెబ్‌సైట్ కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (https://www.canfinhomes.com/SearchAuction.aspx) వద్ద లభించును. ఇ-వేలంలో పాల్గొనడానికి www.bankeauctionwizard.com లింకును రెఫర్ చేయండి.

తేది: 12-06-2026
ప్రదేశం: ఖమ్మం
సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్



ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్
రిజిష్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్-362 266
కార్పొరేట్ ఆఫీస్: ఆర్-టెక్ పార్క్, 12వ అంతస్తు, నిర్లాన్ కాంప్లెక్స్, ఆఫ్ వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్‌వే, గోరెగావ్ ఈస్ట్ -ముంబై-400 063.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9 (1) నిబంధనతో చదవబడిన, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి 15 రోజుల వేలం అమ్మకపు నోటీసు.

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ మధ్య విలీనం కారణంగా, 24.03.2025న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ - అహ్మదాబాద్ ఆమోదించిన ఆర్డర్‌లో సరిగ్గా నమోదు చేయబడిన 11.03.2024 నాటి అమల్గమేషన్ పథకం ప్రకారం, తనఖా పెట్టబడిన ఆస్తికి సంబంధించి ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ప్రారంభించిన అన్ని SARFAESI చర్యలు విలీనం చేయబడిన కంపెనీ అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌కు బదిలీ చేయబడ్డాయి. దీని ప్రకారం, ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ / సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI) లోని సెక్షన్ 13(2) ప్రకారం, జారీ చేయబడిన నోటీసు ప్రకారం కింది సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క సెక్యూర్డ్ అప్పుల రికవరీ కోసం, క్రింద పేర్కొన్న బకాయిల కోసం, కింది రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతల నుండి మరిన్ని ఛార్జీలు మరియు ఖర్చులతో సహా. ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన అప్పుల వసూలు కోసం కింది ఆస్తి యొక్క ఇ-వేలం "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితో ఉందో అది" ప్రాతిపదికన నిర్వహించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడింది.

ఇ-వేలం తేదీ & సమయం : 30 జూన్ 2026 & కెవైసి & ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి) సమర్పించడానికి చివరి తేదీ: 29 జూన్ 2026

| క్ర. సం. | రుణగ్రహీతలు & సహ-రుణగ్రహీతల పేరు | ఆస్తి /సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు | రిజర్వ్ ధర (రూ.లో) | ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎండి)(రూ.లో)/ పెంపుదల విలువ) (రూ.లో) | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం అమౌంట్ (రూ.లో) |
|---|---|---|---|---|---|
| 1 | 1. మెస్సర్స్ ఆపిల్ ఫ్యాన్సీ అండ్ స్టేషనరీ, దాని ప్రొప్రైటర్ మొహమ్మద్ ఇమ్రాన్, 2. శ్రీ మొహమ్మద్ ఉమ్రాన్, తండ్రి: మొహమ్మద్ ఫక్రూలా, 3. శ్రీమతి పూర్ణిమ పూనాల లక్ష్మణ్ భర్త మొహమ్మద్ ఇమ్రాన్ లోన్ అకౌంట్ నం. ABHYDSTS000000841314 | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్ అండ్ మండలం, కాప్రా, వినాయక నగర్, వార్డు నం. 01 & బ్లాక్ నం. 01 పరిధిలో ఉన్న నివాస గృహం ఇంటి నం. 1-1-30/60/72 & 83 (PTI నం. 1010119261) సర్వే నం. 20లోని ప్లాట్ నం. 83లో విస్తీర్ణం 119.00 చదరపు గజాలు దానికి సమానమైన 99.48 చదరపు మీటర్లు మరియు నిర్మిత ప్రాంతం 900.00 చదరపు అడుగులు. దీని సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం - ప్లాట్ నం. 73, దక్షిణం - ఇరుగుపొరుగు వారి స్థలం, తూర్పు - ఇంటి నం. 1-1-30/60/72 & 83 లోని పార్ట్, పడమర - 20 అడుగుల వెడల్పు గల రోడ్డు. | రూ. 60,51,000/- (రూపాయలు అరవై లక్షల యాభై ఒక వేలు మాత్రమే) | రూ. 6,05,100/- (రూపాయలు ఆరు లక్షల ఐదు వేల ఒక వంద మాత్రమే) / రూ. 25,000/- (రూపాయలు ఇరవై ఐదు వేలు మాత్రమే) | 08-జనవరి-2026 & రూ. 59,94,333/- (రూపాయలు యాభై తొమ్మిది లక్షల తొంభై నాలుగు వేల మూడు వందల ముప్పై మూడు మాత్రమే) 06-జనవరి-2026 |

అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ / సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్‌లో అందించిన లింక్‌ను చూడండి అంటే https://abfl.adityabirlacapital.com/Pages/Individual/Properties-for-Auction-under-SARFAESI-Act.aspx లేదా https://BidDeal.in సంప్రదింపు నంబర్లు: ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్, అధీకృత అధికారి - అపూర్వ దంతి (9930909725), కోమల్ పాటిల్ (9867895795), జహీరుల్ లస్కర్ (9706003075), హరీష్ కుమార్ (9176547103), లింగస్వామి బత్తిని (9000001411) మరియు రఘువీర నీరుకొండ (9642299899)
తేది: 13.06.2026 ప్రదేశం: మల్కాజ్‌గిరి (హైదరాబాద్)
అధీకృత అధికారి, ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

## జీవీఎంసీ ప్రత్యేక కార్యక్రమాలతో "గ్రీన్ విజాగ్ – హెల్తీ విజాగ్" దిశగా అడుగులు

సాక్ష్యం , విశాఖపట్నం.

పచ్చదనం, ఆరోగ్యకర జీవనశైలి, పర్యావరణ పరిరక్షణ, వారసత్వ సంపద సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ విశాఖపట్నాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పలు వినూత్న కార్యక్రమాలను చేపట్టినట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడించారు. నగరంలోని అన్ని జోన్లలో ఇప్పటికే నిర్వహణలో ఉన్న 174 పార్కుల్లో అభివృద్ధి అవసరమున్న 60 పార్కులను గుర్తించి, రూ.10.97 కోట్ల వ్యయంతో ఆరు ప్యాకేజీలుగా ప్రత్యేక థీమ్ పార్కులుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. నేచర్, అడ్వెంచర్, ఫిట్‌నెస్, చిల్డ్రన్స్ తదితర ప్రత్యేక థీమ్‌లతో ఈ పార్కులు




రూపుదిద్దుకోనున్నాయి. వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, యోగా జోన్‌లు, పిల్లల ఆట పరికరాలు, సౌర విద్యుత్ దీపాలు, సీసీ కెమెరాలు, తాగునీటి సదుపాయాలు, వర్షపు నీటి సంరక్షణ వంటి పర్యావరణహిత అంశాలు ఇందులో భాగం కానున్నాయి. ప్రజారోగ్యం, కాలుష్య నియంత్రణ, ఇంధన పొదుపు లక్ష్యంగా ప్రతి సోమవారాన్ని స్వచ్ఛందంగా "సైక్లింగ్ డే"గా పాటించాలని జీవీఎంసీ నిర్ణయించింది. అధికారులు, ఉద్యోగులు వీలైనంత వరకు సైకిళ్లపై కార్యాలయాలకు రావాలని హెచ్‌వోడీలు, జోనల్ కమిషనర్లకు సూచనలు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సైక్లింగ్ సంస్కృతిని ప్రోత్సహించేందుకు సాగర్‌నగర్ బీచ్ సమీపంలో 700 మీటర్ల పొడవుతో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో బీచ్ ఫ్రంట్ సైక్లింగ్ ట్రాక్, అరిలోవ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సమీపంలో 5.20 కిలోమీటర్ల పొడవుతో రూ.3 కోట్ల వ్యయంతో సిటీ సైక్లింగ్ ట్రాక్‌ను ప్రతిపాదించినట్లు వెల్లడించారు.

అలాగే నగర వారసత్వాన్ని ప్రజలకు చేరువ చేసే ఉద్దేశంతో దక్షిణ జోన్‌లోని పూర్ణా మార్కెట్ నుంచి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వరకు 1.20 కిలోమీటర్ల పొడవుతో రూ.42 లక్షల వ్యయంతో హెరిటేజ్ వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. దిశానిర్దేశక బోర్డులు, సమాచార ఫలకాలు, నో పార్కింగ్ సూచనలు ఏర్పాటు చేసిన ఈ ట్రాక్‌ను త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. పచ్చదనం, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, వారసత్వ సంపద సంరక్షణ అన్నీ స్థిరమైన పట్టణాభివృద్ధికి పరస్పర అనుసంధానమైన అంశాలని పేర్కొన్న కేతన్ గార్గ్, "గ్రీన్ విజాగ్ – హెల్తీ విజాగ్" లక్ష్య సాధనలో అధికారులు, ఉద్యోగులు, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## విజయవాడ-గూడూరు-రేణిగుంట సెక్షన్‌లో సమగ్ర తనిఖీ నిర్వహించిన సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్

సాక్ష్యం , విశాఖపట్నం

సౌత్ కోస్ట్ రైల్వే (ఎస్‌సీఓఆర్) జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ విజయవాడ–గూడూరు–రేణిగుంట రైల్వే సెక్షన్‌లో సమగ్ర తనిఖీ నిర్వహించి, మౌలిక వసతులు, భద్రతా వ్యవస్థలు, నిర్వహణ సామర్థ్యం, ప్రయాణికుల సౌకర్యాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణా కెనాల్ జంక్షన్–పెద్దవడ్లపూడి జంక్షన్ మధ్య కొనసాగుతున్న మూడో లైన్ నిర్మాణ పనులను విండో ట్రైలింగ్ ఇన్‌స్పెక్షన్ ద్వారా పరిశీలించి, పనుల పురోగతి, నాణ్యతను సమీక్షించారు. తెనాలి రైల్వే స్టేషన్‌లో టికెటింగ్ ప్రాంతం, వేచి ఉండే హాళ్లు, సర్క్యులేటింగ్, పార్కింగ్ ప్రాంతాలు మరియు ప్రయాణికుల సౌకర్యాల అభివృద్ధి పనులను పరిశీలించారు. బాపట్ల రైల్వే స్టేషన్‌లో రిలే రూమ్‌ను తనిఖీ




చేసి, భద్రతా వ్యవస్థలు, స్టేషన్ నిర్వహణ, ప్రయాణికుల సౌకర్యాలను సమీక్షించారు. చీరాలలో యార్డ్ పాయింట్లు, క్రాసింగ్‌లు, క్రాస్ ఓవర్లు, సిగ్నలింగ్ వ్యవస్థలు తదితర భద్రతా మౌలిక వసతులను పరిశీలిస్తూ, నిర్వహణలో విశ్వసనీయత, భద్రతా ప్రమాణాల అమలుపై దృష్టి సారించారు. ఒంగోలు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యాలు, పరిశుభ్రత, అభివృద్ధి పనులను సమీక్షించిన ఆయన, బిట్రగుంటలో క్రూ లాబీని సందర్శించి సిబ్బంది నిర్వహణ వ్యవస్థలు, సంక్షేమ సదుపాయాలు, భద్రతా విధానాలను పరిశీలించారు. అనంతరం శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలను సమీక్షించి, గూడూరు–రేణిగుంట సెక్షన్‌లో విండో ట్రైలింగ్ తనిఖీ నిర్వహించారు. అలాగే రేణిగుంట యార్డ్ రీమోడలింగ్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ తనిఖీల సందర్భంగా ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ బి.ఎస్.కే. రాజ్‌కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్ ఓ.బి. సురేష్ కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ వినీత్ కుమార్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అంకుష్ గుప్తా, విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియా, గుంటకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభం నుంచి...సంక్షేమం దిశగా పయనం

### రెండేళ్ల పాలనపై చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్

అమరావతి,జూన్12: ఏపీలో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా స్పందించారు. గత ప్రభుత్వం సవాళ్లు, సంక్షోభాలు, సమస్యలను వదిలి వెళ్తే.. అన్నింటినీ అధిగమిస్తూ సుపరిపాలనను అందిస్తున్నామన్నారు. రెండేళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రాభివృద్ధిలో సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. 'ఐదు కోట్ల మంది ప్రజల అపార నమ్మకంతో ప్రజాప్రభుత్వం బాధ్యతలు చేపట్టి నేటికి సరిగ్గా రెండేళ్లు. గత ప్రభుత్వం సవాళ్లు, సంక్షోభాలు, సమస్యలను వదిలి వెళ్తే... అన్నింటినీ అధిగమిస్తూ సంక్షేమం – అభివృద్ధి – సుపరిపాలన అందిస్తున్నాం. అధికారాన్ని బాధ్యతగా తీసుకుని పనిచేస్తున్నాం. ప్రతి పౌరుడిని, ప్రతి కుటుంబాన్ని, ప్రతి వర్గాన్ని గెలిపించడమే అజెండాగా పని చేస్తున్నాం. వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తూ... రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం. రెండేళ్ల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్రాభివృద్ధిలో అడుగడుగునా సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వానికి ప్రజల తరఫున ధన్యవాదాలు చెబుతున్నాను. అటు కేంద్ర ప్రభుత్వ సహకారం, ఇటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తున్నాం. ఈ రెండేళ్ల ప్రయాణంలో అండగా ఉన్న రాష్ట్ర ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నాను. రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసేందుకు ప్రజల మద్దతు, సహకారం కోరుతూ...జై ఆంధ్రప్రదేశ్!' అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నాం

- సంపద సృష్టిస్తేనే సంక్షేమం గురించి చెప్పాలి
- ఆదాయాన్ని పెంచేవాళ్లకే సంక్షేమం పంచే అధికారం
- తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదు
- వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చిన కేంద్రం
- పోలవరం, అమరావతి,రైల్వేజోన్ తదితర ప్రాజెక్టులకు చేయూత
- జగన్ విధ్వంసంతో రాష్ట్రం అధోగతి పాలయ్యింది
- రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమంపై తిరుపతి సభలో చంద్రబాబు




తిరుపతి,జూన్12: స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. హామీల అమలుతో నిజాయితీ నిరూపించుకుంటున్నామని తెలిపారు. సంపద సృష్టిస్తేనే సంక్షేమం గురించి చెప్పాలి.. ఆదాయాన్ని పెంచేవాళ్లకే సంక్షేమం పంచే అధికారం ఉంటుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. అన్నీ తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఎమ్మార్వో ఆఫీసు, ఆసుపత్రులను కూడా తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' పేరుతో తిరుపతి సమీపంలోని దామినేడులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కేంద్రమంత్రులు, కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించిందని చెప్పుకొచ్చారు. అమరావతి, పోలవరం, రైల్వే జోన్ అంశాల్లో కేంద్ర సహకారం దక్కిందన్నారు. అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఎక్కడా లేనివిధంగా ఏపీలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యాలతో ముందుకెళ్తున్నామని చెప్పారు. 63 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశామని, ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు ఇస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తున్నామన్నారు. రైతులు, గీత కార్మికులు, వడ్డెర్లు, చేనేతలు సహా అన్ని వర్గాలను ఆదుకున్నామని తెలిపారు. పి4 ప్రయోగంతో ఆర్థిక అసమానతలను తగ్గించామన్నారు. నా రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే మొదలు పెట్టా. ఇదే రోజున నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశా.. రెండేళ్లయింది. రాష్ట్రాన్ని గెలిపిద్దామని 2024 ఎన్నికల్లో మోదీ, పవన్, నేను కలిశాం. ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. విభజన వల్ల కొంత నష్టపోతే.. గత ప్రభుత్వం వల్ల పూర్తిగా నష్టపోయాం. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం ప్రారంభమైంది. విధ్వంస పాలన వల్ల వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. గత ప్రభుత్వ విధ్వంసంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయారు. తప్పుడు కేసులు పెట్టి జైళ్లకు పంపి వేధించారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా నన్ను 53 రోజులు జైల్లో ఉంచారు. పవన్ కళ్యాణ్‌ను అడుగడుగునా అడ్డుకొని వేధించారు. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడి చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఎన్నికల్లో విజయం చూసి పొంగిపోలేదు.. రాష్ట్ర దుస్థితి చూసి కుంగిపోలేదు. హంద్రీనీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్లు తీసుకొచ్చాం. ఈ ఏడాది కల్యాణి డ్యామ్‌కు నీరు తీసుకొచ్చి.. శ్రీశైలం మల్లన్న, తిరుపతి వెంకన్నను కలుపుతాం. అన్ని రంగాలపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ప్రజా ప్రభుత్వం నడిపించే వ్యక్తిగా అన్ని వివరాలు బహిర్గతమే. డబుల్ ఇంజిన్ సర్కారు వల్ల ప్రయోజనాలు ఇవాళ చూస్తున్నాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా అనేక విషయాల్లో కేంద్రం అండగా నిలిచింది. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తున్నాం. అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తాం. ఎన్టీఆర్ భరోసా.. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం అన్నారు. గిట్టుబాటు ధర లేకపోతే రైతులను ఆదుకునే కార్యక్రమాలు చేస్తున్నాం. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గిస్తున్నాం. ఓటమి ఎరుగని నాయకుడు నరేంద్రమోదీ. గుజరాత్, ఢిల్లీలో మోదీ అనేక కార్యక్రమాలు చేయగలిగారు. 12 ఏళ్లలో ప్రధాని మోదీ సారథ్యంలో దేశం అభివృద్ధివైపు దూసుకెళ్లిందని సీఎం అన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని గెలిపిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడదామని ప్రజలను కోరామని తెలిపారు. 2024లో 57 శాతం ఓట్ షేర్.. 94 శాతం స్ట్రయిక్ రేట్ సాధించామని చెప్పుకొచ్చారు. 2024లో రాష్ట్రాన్ని ప్రజలే కాపాడుకున్నారని అన్నారు. తన రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే మొదలైందన్నారు. రాష్ట్రం, దేశం బాగుండాలని కోరుకునే వ్యక్తి పవన్ అని చంద్రబాబు వెల్లడించారు. వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని సీఎం విమర్శించారు. ప్రజా వేదిక కూల్చివేతతో జగన్ అరాచక పాలన మొదలైందని అన్నారు. కేంద్ర పథకాలు, సాగునీటి ప్రాజెక్టులను పక్కన పడేశారని మండిపడ్డారు. అప్పులు, అరాచకాలు, ఆర్థిక విధ్వంసం తప్ప జగన్ చేసిందేమీలేదని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. కేసులు, జైళ్లతో చీకటి పాలన సాగించారని దుయ్యబట్టారు. అలాంటి దశలో నాలుగోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఏపీలో చీకటి పాలన పోయి.. ప్రజాపాలన వచ్చిందన్నారు. 21వ శతాబ్దం ప్రధాని మోదీదే అని సీఎం స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌తో దేశానికి మోదీ ఆత్మస్థైర్యం ఇచ్చారన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే తిరుగులేని శక్తిగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. మోదీ పాలనలో భారత్ ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడించారు. పుట్టపర్తిలో ఐదో తరం ఫైటర్‌జెట్ తయారుకాబోతోందన్నారు. తిరుపతిలో బుల్లెట్ ఫ్యాక్టరీ వస్తోందని, రాయలసీమ ఇప్పుడు బంగారుసీమ కాబోతోందన్నారు. వచ్చే నెలలో రాయలసీమ స్టీల్ ప్లాంట్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. జొన్నవాడలో బంగారం వెలికితీస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ, సోలార్, విండ్ పవర్‌పై దృష్టి సారించినట్లు చెప్పారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేస్తున్నామని తెలిపారు. రూ.లక్ష కోట్లతో రాయలసీమ ముఖచిత్రాన్ని కాపాడతామన్నారు. కల్యాణి డ్యామ్‌కు ఈ ఏడాది నీళు తీసుకొస్తున్నామన్నారు. 3 రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. '3 రాజధానులు కాదు.. 3 ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం' ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా ఈసభలో పాల్గొన్నారు.

# ప్రజలు అధికారంతో పాటు .. అతి పెద్ద బాధ్యత అప్పగించారు

- ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశ
- గ్రామాల అభివృద్ధితోనే దేశం బలపడుతుంది
- సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కారం కావడం మేలు
- సమిష్టి కృషితోనే విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం
- యువత ఆశయాలు, అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి
- రెండేళ్ల విజయోత్సవంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

తిరుపతి,జూన్12: ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. 2024



ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు.. రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశను చూపిన చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ప్రజలు రెండేళ్ల క్రితం కేవలం అధికారాన్ని మాత్రమే కాకుండా బాధ్యతను కూడా అప్పగించారని చెప్పారు. ఆ బాధ్యతను నెరవేర్చేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు సమిష్టిగా కృషి చేస్తున్నాయని తెలిపారు. గ్రామమే దేశ అభివృద్ధికి కేంద్ర బిందువని పేర్కొన్న పవన్.. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరి భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలు గ్రామ పంచాయతీల స్థాయిలోనే జరగాలని అన్నారు. గ్రామంలో పరిష్కరించాల్సిన సమస్యలు మండల, జిల్లా లేదా ఎమ్మెల్యే స్థాయికి వెళ్లకుండా స్థానికంగానే పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రస్తుతం ప్రతి చిన్న సమస్య కూడా ఎమ్మెల్యేల వద్దకు వెళ్తోందని, రాష్ట్రంలో ఉన్న వందలాది స్థానిక ప్రజాప్రతినిధుల అధికారాలను బలహీనపరిచి, మొత్తం వ్యవస్థను ఎమ్మెల్యేల చుట్టూ కేంద్రీకరించడం సరికాదన్నారు. వ్యవస్థలు బలహీనపడితే కులాలు, ప్రాంతీయ భావాలు బలపడతాయని హెచ్చరించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోవడంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమిష్టి ప్రయత్నాలు ఫలించాయని పవన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజా తీర్పు ఒక తరం భవిష్యత్‌కు నమ్మకాన్ని ఇచ్చిందని, రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్, ఉపాధి అవకాశాల కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రజలు మౌనంగా ఉన్నా సరైన సమయంలో తమ తీర్పుతో చరిత్రను మార్చగలరని 2024 ఎన్నికలు మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. అహంకారం, విధ్వంసక రాజకీయాలపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమే 2024 ఎన్నికల ఫలితమని పవన్ అభిప్రాయపడ్డారు. అధికారం పంచుకోవడం కోసం కాకుండా బాధ్యతను పంచుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగానే గ్రామ స్వరాజ్యం, స్థానిక సంస్థల బలోపేతం, ప్రజాస్వామ్య వికేంద్రీకరణపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన పార్టీ కేవలం 21 సీట్లకే పరిమితమైందంటూ విమర్శలు చేశారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆ రోజు తాము చేసిన రాజకీయ త్యాగమే కూటమి విజయానికి పునాది అయిందని అన్నారు. తెలుగు రాష్ట్రాలు మరింత అభివృద్ధి చెందాలంటే కుల, ప్రాంతీయ పరిమితులను దాటి జాతీయ అభివృద్ధి దిశగా ఆలోచించాలని సూచించారు. గ్రామాలకు నిర్ణయాధికారం, బాధ్యతలు పూర్తిస్థాయిలో చేరాయా అనే అంశంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు స్వీకరించినప్పుడు బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయడానికి, జాతీయ పండుగలు నిర్వహించడానికి కూడా నిధులు లేవని అధికారులు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితిని 'బ్రోకెన్ గవర్నెన్స్'గా అభివర్ణించారు. గ్రామాల్లో రోడ్లు ఎక్కడ వేయాలి? ఎవరికీ ఇళ్లు అవసరం వంటి నిర్ణయాలు కార్యాలయాల్లో కాకుండా ప్రజల మధ్య గ్రామసభల్లో తీసుకోవాలని పవన్ పేర్కొన్నారు. గ్రామసభలు బలపడితే సర్పంచ్‌లు బలపడతారని, అప్పుడు ఎమ్మెల్యేలు స్థానిక సమస్యల కంటే యువత భవిష్యత్తు, పరిశ్రమలు, అభివృద్ధి వంటి పెద్ద అంశాలపై దృష్టి సారించగలరని అన్నారు. ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీలే అతిపెద్ద విశ్వవిద్యాలయాలని పేర్కొన్న ఆయన, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజకీయ ప్రస్థానం కూడా గ్రామస్థాయి నుంచే ప్రారంభమైందని గుర్తు చేశారు. గత రెండేళ్లలో రాజకీయ స్థిరత్వం సాధించడంతో పాటు గ్రామాల వరకు ప్రజాస్వామ్యాన్ని తీసుకెళ్లామని చెప్పారు.

## కింగ్ జార్జ్ ఆసుపత్రి-ఆంధ్ర మెడికల్ కాలేజీలో అత్యాధునిక ఐయూఐ ల్యాబ్ ప్రారంభం

సాక్ష్యం , విశాఖపట్నం

కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్), ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రసూతి మరియు స్త్రీ రోగ విజ్ఞాన విభాగం (ఓబీజీఎన్) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక ఇంట్రా యుటరైన్ ఇన్సెమినే



షన్ (ఐయూఐ) ల్యాబొరేటరీని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, కేజీహెచ్ మరియు ఆంధ్ర మెడికల్ కాలేజీ చరిత్రలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. సంతానలేమి సమస్యతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన రీప్రొడక్టివ్ హెల్త్ సేవలు ప్రభుత్వ రంగంలో ఉచితంగా అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఆరుగురిలో ఒకరు సంతానలేమి సమస్యను ఎదుర్కొంటుండగా, భారతదేశంలో సుమారు 2.75 కోట్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని వెల్లడించారు. విశాఖపట్నంలో 15 నుంచి 18 శాతం దంపతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు వివరించారు. ఐయూఐ విధానంలో పురుషుని నుంచి సేకరించిన ఆరోగ్యకరమైన శుక్రకణాలను ప్రత్యేక ప్రక్రియ ద్వారా శుద్ధి చేసి, మహిళ అండం విడుదలయ్యే సరైన సమయంలో గర్భాశయంలో ప్రవేశపెట్టడం ద్వారా గర్భధారణ అవకాశాలు పెరుగుతాయని వైద్యులు తెలిపారు. తక్కువ ఖర్చుతో, సురక్షితంగా నిర్వహించగల ఈ విధానం సంతానలేమి చికిత్సలో కీలకమైనదని పేర్కొన్నారు.

ఈ అత్యాధునిక ల్యాబ్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలను ఆంధ్ర మెడికల్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఎంసీఓఎస్‌ఏ) సామాజిక బాధ్యతలో భాగంగా విరాళంగా అందించడం అభినందనీయమని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నివేదికల ఆధారంగా, జిల్లా స్థాయి పీసీపీఎన్‌డీటీ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ తుది ఆమోదంతో ల్యాబ్ నిర్వహణకు అవసరమైన అన్ని అనుమతులు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, కేజీహెచ్ సూపరింటెండెంట్, డిప్యూటీ సూపరింటెండెంట్లు డా. రాధాకృష్ణన్, డా. చంద్రశేఖర్ నాయుడు, డా. వాసవిలత, అడ్మినిస్ట్రేటర్ రమణ, ఆర్ఎంఓలు, ఓబీజీఎన్ విభాగ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఓబీజీఎన్ విభాగం కృతజ్ఞతలు తెలియజేసింది.

## 25 నుంచి ఇంటింటి సర్వే గణన

### సర్ ప్రక్రియకు పార్టీలన్నీ సహకరించాలి
### ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడి
### రాజకీయ పార్టీల నేతలతో సమావేశం

హైదరాబాద్,జూన్12(సాక్ష్యం): ఈ నెల 25 నుండి జరగబోయే ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందజేసి సర్వే కార్యక్రమం సజావుగా జరిగేవిధంగా అన్ని రాజకీయ పార్టీలను తెలంగాణ ఎన్నికల కమిషనర్ సి. సుదర్శన్ రెడ్డి కోరారు. శుక్రవారం బి ఆర్ కె భవన్ లోని సిఇఓ కార్యాలయంలో ఎస్ఐఆర్ పక్రియపై అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సిఇఒ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి, అనర్హులను తొలగించి స్వచ్ఛమైన ఓటరు జాబితాను తయారు చేసేందుకే ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనికి అన్ని రాజకీయ పార్టీల వారు రాష్ట్రంలో సజావుగా నిర్వహించేందుకు తమ సహాయసహకారాలు అందజేయాలని సిఇఓ కోరారు. ఎస్ఐఆర్ పక్రియలో భాగంగా ఈనెల 25 నుండి జులై 24 వరకు ఇంటింటి సర్వే గణన ప్రారంభం కానునందున బిఎల్ఒలు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందిస్తారని, వీటిని పూరించే విషయంలో రాజకీయ పార్టీలు వారి బిఎల్ఎ ద్వారా సరైన విధంగా ఎన్యుమరేషన్ పక్రియను పూర్తి చేసేందుకు సహకారాలను అందించాలని, ఇందుకు సంబంధించి బిఎల్ఎలకు తగిన అవగాహన కల్పించాలని, ఎస్ఐఆర్ పై ప్రజలకు ఎలాంటి అపోహలు, అనుమానాలు కలుగకుండా ప్రజలకు తమవంతు బాధ్యతగా ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశంపై అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే జరిగే సమయంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్య తెలెత్తకుండా సహకరించాలని కోరారు.

## విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

### సోలార్ పవర్ ప్లాంట్ శంకుస్థాపనలో మంత్రి పొంగులేటి

ఖమ్మం,జూన్12(సాక్ష్యం): విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెం 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో రూ.3 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 0.8 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రానికి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. గత రెండున్నరేళ్లలో పాలేరు నియోజక వర్గంలో విద్యుత్ శాఖకు సంబంధించి అభివృద్ధి పనుల కోసం రూ.37.38 కోట్ల వ్యయం చేసినట్లు వెల్లడించారు. ఇళ్లపై నుంచి వెళ్లే హైటెన్షన్ విద్యుత్ లైన్ల కారణంగా దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తోందన్నారు. రూ.9 కోట్ల వ్యయంతో మూడు సబ్‌స్టేషన్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన వారికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారితో కలిసి భవనంపై నుంచి దూకిన యువతి

### తల్లి మృతి.. చిన్నారికి తీవ్రంగా గాయాలు

హైదరాబాద్,జూన్12(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలోని మియాపూర్ పీఎస్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. చిన్నారితో కలిసి ఆరో అంతస్తు నుంచి దూకి మహిళ మృతిచెందింది. మయూరినగర్‌లో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈషా సాహూ (37) అనే మహిళ ఆరు నెలల కుమార్తెను తీసుకుని అపార్ట్‌మెంట్ ఆరో అంతస్తు నుంచి కిందికి దూకేసింది. ఈ ఘటనలో ఈషా అక్కడికక్కడే మృతిచెందగా.. చిన్నారికి స్వల్పగాయాలయ్యాయి. చిన్నారిని స్థానికులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రెండో బిడ్డ జన్మించిన తర్వాత ఈషా తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## టిఎంసి మాజీ ఎంపికి అతివాద సంస్థలతో సంబంధాలు

### అహ్మద్ హసన్‌పై దర్యాప్తునకు రెబల్ ఎంపి కకోలీ ఘోష్ డిమాండ్

కోల్‌కతా,జూన్12(సాక్ష్యం): తృణమూల్ కాంగ్రెస్ రెబల్ ఎంపీ కకోలీ ఘోష్ ఆ పార్టీ మాజీ ఎంపీపై సంచలన ఆరోపణలు చేశారు. తృణమూల్ మాజీ రాజ్యసభ ఎంపీ అహ్మద్ హసన్ ఇమ్రాన్‌కు బంగ్లాదేశ్‌కు చెందిన అతివాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయన్నారు. ఈ మేరకు పశ్చిమబెంగాల్ సీఎం సువేందు అధికారికి లేఖ రాశారు. ఇమ్రాన్‌కు బంగ్లాదేశ్ సంస్థలతో సంబంధాలు ఉండొచ్చని పలు మీడియా నివేదికలు చేసిన బహిరంగ ఆరోపణలను ఘోష్ తన లేఖలో ప్రస్తావించారు. టీఎంసీ హయాంలో చికెన్ నెక్ కారిడార్ తో సహా కొన్ని సున్నితమైన ప్రాంతాలలో భారత సైన్యం, సరిహద్దు భద్రతా దళంఅభ్యర్థించిన భూమిని కేటాయించకపోవడం పైనా పలు అనుమానాలు లేవనెత్తారు. వీటిపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. రెబల్ ఎమ్మెల్యే రితబ్రత టీఎంసీలో తిరుగుబాటు లేవనెత్తిన అంశంతో తమకేమీ సంబంధం లేదని కకోలీ ఘోష్ పేర్కొన్నారు. ఆయన అసెంబ్లీలో ఉంటే తాను పార్లమెంట్‌లో ఉన్నానని అన్నారు. రెండు వర్గాలు వేర్వేరు రాజకీయ లక్ష్యాలను అనుసరిస్తున్నాయన్నారు. ఇటీవల లోక్‌సభలోని 20 మంది టీఎంసీ ఎంపీలు ఎన్డీయేకు మద్దతిస్తున్నట్లు వెల్లడించిన విషయం తెలిసిందే. వారు స్పీకర్‌కు రాసిన లేఖ నేడు జాతీయమీడియా చేతికి వచ్చింది. దీంతో రెబల్ ఎంపీలలో కకోలీ ఘోష్, శతాబ్ది రాయ్, భారత మాజీ క్రికెటర్, ఎంపీ యూసుఫ్ పఠాన్, నటి సయోనీ ఘోష్, నటుడు శత్రుఘ్న సిన్హా మొదలైన కీలక నేతలు ఉన్నట్లు వెల్లడయ్యింది.

## బస్వాపూర్‌లో 60 గొర్రెలు ఆకస్మిక మృతి

### కారణాలపై పశుసంవర్ధక శాఖ పరిశీలన

కామారెడ్డి,జూన్12(సాక్ష్యం): బస్వాపూర్ గ్రామంలో 60 గొర్రెలు మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. మంగళవార రాత్రి 10 గొర్రెలు మృతి చెందగా గురువారం రాత్రి వరకు వాటి సంఖ్య 60కి చేరింది. మరో 20 గొర్రెల పరిస్థితి విషమంగా ఉంది. దీంతో సుమారు రూ..6 లక్షల వరకు నష్టం జరిగిందని బాధితుడు కందూరి సాయిలు విలపించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.భరత్, భిక్కనూరు పశు వైద్యాధికారిణి డా.మౌనిక, జంగంపల్లి పశు వైద్యాధికారి డా.అనిల్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి చికిత్స ప్రారంభించారు. ఇప్పటికే పోస్టుమార్టం నిర్వహించి నమూనాలను నిజామాబాద్ ల్యాబ్‌కు పంపించామని, అక్కడి నుంచి ఫోరెన్సిక్ నివేదిక కోసం హైదరాబాద్ పంపినట్లు అధికారులు తెలిపారు. ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదిక ఆధారంగా గొర్రెల మృతికి గల కారణాలు తెలుస్తాయని చెప్పారు. పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ఆధారంగా అవయవాలు చెడిపోయాయని, ఏదైనా విషాహారం తినడంతో మృతి చెందినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. తహసీల్దార్ సునీత, సర్పంచి పద్మ ఘటనపై ఆరా తీశారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి బాధితుడు సాయిలుతో ఫోన్‌లో మాట్లాడి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ కూడా ఫోన్‌లో బాధితుడితో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలు

మొదటిపేజీ తరువాయి..

జైశంకర్ తెలిపారు. యూఎస్ మాత్రం పరస్పర విరుద్ధ విధానాలను అవలంబించిందని అన్నారు. యూఎస్ నిర్ణయాలకు నైతిక ప్రాముఖ్యాన్ని ఆపాదించాల్సిన అవసరం లేదని కూడా అభిప్రాయపడ్డారు. అప్పట్లో అమెరికా



భారత్‌ను ప్రత్యేకంగా అభ్యర్థించింది. చమురు మార్కెట్ స్థిరత్వం కోసం రష్యా చమురును కొనుగోలు చేయాలని చెప్పింది. ముడి చమురు ధరల లభ్యత, ధరల ఆధారంగా మేము కొనుగోళ్లు చేస్తాము' అని మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. రష్యా విషయంలో భారత్ మరీ ఉదారంగా వ్యవహరిస్తూ ముడి చమురు కొనుగోలు చేస్తోందన్న ఒక విలేకరి ఆరోపణపై మంత్రి ఈ మేరకు స్పందించారు.

ఆ సమయంలో మార్కెట్‌లో ముడి చమురులో అధిక భాగం రష్యాకు చెందినదేనని అన్నారు. భారత్‌కు ఎంతోకాలంగా ముడి చమురును సరఫరా చేస్తున్న పశ్చిమాసియా దేశాల క్రూడాయిల్ ను ఐరోపా దేశాలు ఎక్కువగా కొనుగోలు చేసేవని చెప్పారు. ఆ పరిస్థితుల్లో తాము తమ దిశను మార్చుకోవాల్సి వచ్చిందని వివరించారు. రష్యా చమురును కొనుగోలు చేస్తున్నామని మొదట సుంకాలు విధించారు. ఆ తరువాత మళ్లీ వాటిని సడలించారు. కాబట్టి, ఇక్కడ ఏదో గొప్ప సైద్ధాంతిక ప్రాతిపదిక ఉన్నట్టు భావించకూడదు. ఇది నైతికతకు సంబంధించిన అంశంగా పరిగణించడం అనవసరం అని మంత్రి జైశంకర్ తేల్చి చెప్పారు.ఈ సందర్భంగా రష్యా విషయంలో భారత్ అనుసరిస్తోన్న విధానంపై ఐరోపా దేశాలు చేస్తోన్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. రష్యా చమురు కొంటున్నందుకు తమను ప్రశ్నిస్తోన్న ఆ దేశాలు విక్రయించిన ఆయుధాలతో ప్రత్యర్థులు భారత్‌పై దాడులకు ఉపయోగించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈసందర్భంగా భారత్ దేశ ఇంధన ఎంపికలను ఆయన సమర్థించారు. అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను స్థిరీకరించేందుకు అమెరికానే రష్యా చమురు కొనుగోలు చేయమని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి రష్యాతో భారత్ మరీ సానుకూలంగా వ్యవహరిస్తోందని, ఆ దేశ చమురుపై అతిగా ఆధారపడుతోందని ఈ చర్చలో మంత్రికి ప్రశ్న ఎదురైంది. దానికి మంత్రి సూటిగా బదులిచ్చారు. భారతదేశ ప్రత్యర్థులకు ఐరోపా దేశాలు ఆయుధాలు అమ్మిన విషయాన్ని గుర్తుచేసి, స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. భారత్ తయారుచేసిన ఆయుధాలతో ఏ ఐరోపా దేశం పైనా దాడి జరగలేదు. ఐరోపా ఆయుధాల విషయంలో కూడా నేను అలా చెప్పగలిగితే బాగుండేది. ఐరోపా ఆయుధాలు అమ్మింది. వాటిని భారత్‌పై దాడి చేయడానికి ఉపయోగించారు. ఇప్పుడే కాదు.. కొన్నేళ్లుగా అలా జరుగుతోంది. ఐరోపాను ప్రమాదంలో పడేసే పని ఏదీ భారతీయులు చేయలేదని పేర్కొన్నారు. అలాగే రష్యా చమురు విషయంలో భారత విధానంపై మరోసారి స్పష్టత ఇచ్చారు. ఇక్కడ నేను రెండు విషయాలు గమనించాను. మేం ధర, లభ్యత ఆధారంగా చమురు కొనుగోలు చేస్తాం. ఆవిధంగా చూసుకుంటే.. అప్పుడు మార్కెట్లో లభించే చమురులో అధికభాగం రష్యాకు చెందినదే. మరోవైపు మాకు ఎప్పటినుంచో చమురు సరఫరా చేసే పశ్చిమాసియా నుంచి అప్పుడు ఐరోపా చమురు కొనుగోలు చేసింది. ఈ పరిణామాల ఆధారంగానే మేం నిర్ణయాలు తీసుకున్నాం అని మంత్రి జైశంకర్ వెల్లడించారు. ఆంక్షలు, వాణిజ్యం, ఇంధన భద్రత విషయంలో పశ్చిమదేశాల విధానాలలో ఉన్న వైరుధ్యాలను ప్రశ్నించారు. పక్షపాత ధోరణితో వ్యవహరించడాన్ని ఆయన తప్పుపట్టారు. జాతీయ ప్రయోజనాలు, ఇంధన భద్రత, ఆర్థిక అంశాల ఆధారంగానే భారత ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలు ఉంటాయని స్పష్టంచేశారు.

### యథాతథంగా సింగరేణి
# మెడికల్ బోర్డు



మొదటిపేజీ తరువాయి..

అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శనివారం మంచిర్యాలలో 335 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.

సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారానికి న్యాయ నిపుణుల సలహాలతో ముందుకు సాగుతున్నామని భట్టి చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో మొత్తం 2,657 ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ఇందులో 2,102 కారుణ్య నియామకాలు, 555 ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీ చేశామన్నారు. కారుణ్య నియామకాల కోసం వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచినట్లు వెల్లడించారు. 40 వేల మంది సింగరేణి ఉద్యోగులకు రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఉద్యోగుల కోసం రూ.10 లక్షల ఉచిత సహజ మరణ బీమా అమలు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమాతో పాటు బోనస్ చెల్లిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పారు. గత రెండేళ్లలో సింగరేణి కార్మికులకు రూ.1,500 కోట్ల లాభాల వాటాను పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణి ఆస్పత్రులను ఆధునికీకరిస్తున్నామని, గోదావరిఖనిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## మీనాక్షి వ్యవహారంపై సిట్ వేయగలరా?

మొదటిపేజీ తరువాయి..

కమిషన్‌కు చెప్పి ఉంటారన్నారు.మీడియాతో కేటీఆర్ చిట్ చాట్‌లో తన అభిప్రాయాలను వెల్లడించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న 'బ్లాక్



షీప్' ఎవరో కనుక్కోవాలి. కాంగ్రెస్ పార్టీ అంటేనే కంపు. అలాంటి కాంగ్రెస్ కంపులో ద్రోహాల పార్టీ అంశంలో మమ్మల్ని ఎందుకు లాగుతున్నారు? మీనాక్షి నటరాజన్ అంటే పడని వారే ఈ పని చేశారు. మీనాక్షి నటరాజన్‌కి తెలంగాణ కాంగ్రెస్‌లో ఎవరు వ్యతిరేకులో ప్రజలందరికీ తెలుసన్నారు. ముమ్మాటికీ ఆయన చేసిన పనినే ఇది. కాంగ్రెస్ పార్టీనే కుట్రలు చేసుకొని అందులో ప్రతిపక్షాలను ఎందుకు లాగుతున్నారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో పదవులు, డబ్బులకే వస్తున్నాయని షబ్బీర్ అలీ చెప్పినందుకు అభినందనలు. షబ్బీర్ అలీ ఇప్పటికైనా ఉన్న వాస్తవాన్ని ప్రజల ముందు గట్టిగా చెప్పారు. అసలు గతంలో పీసీసీ పదవిని పైసలకు అమ్ముకున్నది కాంగ్రెస్ పార్టీనే కదా! ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవిని కూడా డబ్బులకే అమ్ముకున్నదని ఆరోపించారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి కూడా డబ్బులు పెట్టి పదవి కొనుక్కున్న వ్యక్తే కదా! రేవంత్ రెడ్డి పేమెంట్ కోటా సీటు అన్న విషయం అందరికీ తెలుసు. ప్రతి నెలా డబ్బుల మూట పంపితేనే ఆయన పదవి ఉంటుంది. రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు, రెన్యూవల్ సీఎం అని అందరికీ తెలుసు. కాబట్టి, షబ్బీర్ అలీ చెప్పిన మాటలు ముమ్మాటికీ వాస్తవమన్నారు. ఎయిర్ పోర్టు మెట్రో పూర్తయితే ఇంత ట్రాఫిక్ ఉండదు, కానీ ఆ ప్రాజెక్టు రేవంత్ రెడ్డి ఆపేశాడని ఆరోపించారు. ఉన్న నగరాన్ని గాలికి వదిలేసి ఫ్యూచర్ సిటీ అనడం ఏంటి? సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ అని ఊహల్లో బతుకుతున్నాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌ను మరింతగా అభివృద్ధి చేస్తే సరిపోతుందన్నారు. రేవంత్ రెడ్డికే ఫ్యూచర్ లేదు ఇంకా ఫ్యూచర్ సిటీ ఎంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అసమర్ధ పాలనతో రాష్ట్రం 40 ఏండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి ఒక్క వర్షానికే నగరం చెరువులను తలపించిందన్నారు. దీనికి రేవంత్ రెడ్డి చేతకాని తనమే కారణమన్నారు. ఎక్కడో ఒకచోటు ఒకటి రెండు చెరువులు బాగు చేసి గొప్పలు చెప్పుకుంటున్నరు. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వందల చెరువులను సుందరీకరించామని గుర్తు చేశారు. ఇకనైనా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. జులైలో కేంద్రం మళ్లీ డీలిమిటేషన్ బిల్లు తెస్తుందని మాకు సమాచారం ఉందన్నారు. దేశం మొత్తం కాకున్నా.. తెలంగాణ, ఏపీలో నియోజకవర్గాల సంఖ్య పెంచాలన్నారు. జమిలి ఎన్నికల విషయంలో ఏం జరుగుతుందో చూడాలి. డీలిమిటేషన్లో దక్షిణాదికి ఉన్న 24 శాతం వాటా తగ్గితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలను శిక్షిస్తామంటే ఎలా? దేశాభివృద్ధికి దోహదపడే రాష్ట్రాలకు అన్యాయం చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు.

## సంక్షేమ శాఖలో అవినీతి అంతా అబద్ధం

### నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనన్న మంత్రులు
### హరీష్ రావులా అవినీతి తమకు తెలియదని ఖండన

సిద్ధిపేట,జూన్12(సాక్ష్యం):
సంక్షేమ శాఖలో అవినీతి జరిగినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. తమ శాఖల్లో తప్పు జరిగిందనేందుకు ఎలాంటి విచారణకు అయినా తాము దేనికైనా సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా తాను, మైనార్టీ శాఖ మంత్రిగా అజారుద్దీన్, ఎస్సీ, ఎస్టీ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ ఉన్నామని పేర్కొన్నారు. మైనార్టీ, బీసీ, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖల్లో పారదర్శకంగా మంత్రులుగా సంబంధం లేకుండా ప్రిన్సిపాల్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్‌కు తాము నిర్ణయాధికారం ఇచ్చామని గుర్తు చేశారు. అయితే అవినీతి జరిగిందంటూ హరీశ్ రావు అవగాహన లేకుండా మాట్లాడి ఆయన.. తన స్థాయిని తగ్గించుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో చేసిన విధంగా అవినీతి జరుగుతుందనే భావనలో ఆయన ఉన్నట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. మంత్రులు అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ పక్షాన చెబుతున్నానని.. సంక్షేమ శాఖల్లో అవినీతి జరిగిందని రుజువు చేస్తే దేనికైనా సిద్ధమన్నారు. పేదలకు విద్య, నాణ్యమైన ఆహారం అందాలనే ఆలోచన తమకు ఉందని తెలిపారు. అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఖండించారు. ఈ అవినీతిపై చర్చించేందుకు మీరే డేట్ టైమ్ ఫిక్స్ చేయండి.. చర్చిద్దామంటూ హరీశ్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ విసిరారు. గురుకుల విద్యార్థుల షూస్, యూనిఫాం, బుక్స్ టెండర్‌లో రూ. 2 వేల కోట్ల అవినీతి జరిగిందన్న హరీష్ రావు ఆరోపణలను తాను ఖండిస్తున్నట్లు చెప్పారు. తాము జాతీయ స్థాయిలో టెండర్లు పిలిచామని గుర్తు చేశారు. మొత్తం టెండర్ విలువే రూ.687 కోట్లు అని వివరించారు. రూ.2 వేల కోట్ల అవినీతి జరిగిందని హరీశ్ రావు పచ్చి అబద్దాలు చెప్పారని మండిపడ్డారు. వారు అవినీతి చేసినట్లే తాము చేశామని అనుకుంటున్నారా? అంటూ బీఆర్ఎస్ నేతను మంత్రి సూటిగా ప్రశ్నించారు.



ఏడు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ కోసం తాము మంచి ఆలోచన చేస్తే హరీశ్ రావుకు అక్కసు ఎందుకు? అని ప్రశ్నించారు. మీరు గురుకులాలకు ఒక్క కొత్త భవనం అయినా నిర్మించారా?.. ఎస్సీ విద్యార్థుల కోసం ఒక్క హాస్టల్ భవనం అయినా కట్టించారా? అని హరీశ్ రావుకు ఈ సందర్భంగా ప్రశ్నలు సంధించారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ హరీశ్ రావుకు స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలకు కూడా కొంత శాతం ప్రొక్యూర్‌మెంట్‌కు అవకాశం ఇచ్చామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు.

# ముడిచమురు సరఫరాలో అంతరాయం

మొదటిపేజీ తరువాయి..

యాజమాన్యాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా బల్క్ ఇంధన ధరలు, రిటైల్ ధరల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. ముఖ్యంగా డీజిల్ ధర పెట్రోల్ బంకుల్లో లీటర్‌కు రూ.95.20గా ఉండగా.. బల్క్ ధర రూ.134.50 పలుకుతోంది. దీంతో ఇటీవల కొన్ని పరిశ్రమ వర్గాలకు చెందిన, వాణిజ్య వినియోగదారులు బల్క్ సప్లయ్ చైన్‌ల నుంచి కాకుండా పెట్రోల్ బంకుల నుంచి ఎక్కువ మొత్తంలో




ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల కాలంలో కొన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ విక్రయాలు అసాధారణ స్థాయిలో పెరిగినట్లు అధికారులు గుర్తించారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో రిటైల్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీన్ని అరికట్టేందుకు కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ తాజా ఆదేశాలిచ్చింది.

పరిశ్రమ, వాణిజ్య అవసరాల కోసం వినియోగదారులు రిటైల్ పెట్రోల్ బంకుల్లో ఇంధనం కొనుగోలు చేయకుండా నిషేధం విధించింది. బల్క్ సప్లయ్ చైన్‌ల నుంచే వారు పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాలని స్పష్టం చేసింది. అంతేగాక, పెట్రోల్ బంకుల వద్ద ఒక వాహనానికి లేదా ఒక కస్టమర్‌కు రోజుకు 200 లీటర్లకు మించి డీజిల్‌ను విక్రయించొద్దని ఆదేశించింది. ఈ డీజిల్‌ను పునర్విక్రయించకూడదని సూచించింది. ఈ ఆదేశాలు తొలుత 90 రోజుల వరకు అమల్లో ఉంటాయని, అవసరమైతే పరిస్థితిని బట్టి పొడిగిస్తామని పెట్రోలియం మంత్రిత్వశాఖ తమ ఉత్తర్వుల్లో వెల్లడించింది.

## ఎసిబికి చిక్కిన ఎంపిడివో, ఎంపివో

మొదటిపేజీ తరువాయి..

బాధితుడు ఎంపీడీవో రాధికను, ఎంపీవో యాకయ్యను సంప్రదించాడు. దీంతో వారు లంచం డిమాండ్ చేయడంతో శుక్రవారం ఎంపీడీవో కుమారుడు నాగార్జునకు మొత్తం 45 వేల రూపాయలు అందజేశాడు. దీంతో అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు ముగ్గురిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కాగా ఎంపీడీవో రాధిక ఏసీబీ అధికారులకు పట్టుబడడంతో స్థానికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.



## యూరియా కోసం రైతుల రాస్తారోకో

మొదటిపేజీ తరువాయి..

రైతులు యాప్‌లో గురువారం సాయంత్రం బుక్ చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం 7 గంటలకు బీర్కుర్‌లోని గ్రోమోర్ కేంద్రానికి రైతులు యూరియా కోసం వచ్చారు. 7 గంటల నుంచి 11 గంటల వరకు దుకాణం తెరవకుండా యూరియా ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన రైతులు బీర్కూర్ పోతంగల్ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. యూరియా ఇవ్వకుండా సిబ్బంది కాలయాపన చేస్తున్నారంటూ ఆరోపించారు. పోలీసుల జోక్యంతో రాస్తారోకో విరమించారు.



# బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## – గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు దేశీరాం నాయక్




**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం( జూన్.12)** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల నందు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశిరాం నాయక్ అధ్యక్షతన జూఎతీషి స్టాఫ్ అలాగే జిల్లా లోని అన్ని ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్లు, హాస్టల్ వెల్ఫేట్ ఆఫీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ గిరిజన విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు మెనూ ప్రకారం చక్కటి భోజనం అందించి వారి ఉజ్వాల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని తెలిపారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు మరియు ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన విస్తృతంగా తిరిగి నమోదు చేపించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం వందకు వందశాతం పదో తరగతి ఫలితాలు సాధించాలని అందుకు తగిన ప్రణాళికలు ఇప్పటినుంచే తయారు చేసుకోవాలని తెలిపారు. తదనంతరం ఈ మధ్య రిటైర్ అయిన మరియు బదిలీపై వెళ్లిన వారిని అందరి సమక్షంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ డి. రాములు, డిప్యూటీ డి యి ఓ డి. సారయ్య, జిసిడిఓ కె. విజయ, ఎస్ ఓ సి హెచ్. కొమ్మాలు, డిఆర్పి శ్రీకాంత్, అకౌంటెంట్ జే. సుహాసిని, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బాబు, వార్డెన్ బి. పద్మ మరియు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు మరియు రాజశ్రా లు పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్ ఉపేంద్ర చారి కుటుంబ సభ్యులకు రూ.1,60,000 రూపాయల చెక్



**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్‌లిసాక్ష్యం( జూన్.12)** మానుకోట జిల్లా ఫోటోగ్రాఫర్ శాశ్వత సభ్యులు నర్సింహులపేట మండలానికి చెందిన ఫోటోగ్రాఫర్ కీ.శే. బైరోజు ఉపేంద్ర చారి కుటుంబ సభ్యులకు రూ.1,60,000 రూపాయల చెక్ రాష్ట్ర కుటుంబ భరోసా పథకం 170వ సహాయం అందజేశారు ,ఈ కార్యక్రమంలోఉమ్మడి వరంగల్ జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జి భూపతి సూరిబాబు గారు మానుకోట జిల్లా అధ్యక్షులు తోట సుభాష్ ,జిల్లా కోశాధికారి కడుదుల రవి మానుకోట జిల్లా కుటుంబ భరోస ఇంచార్జ్ సింగంశెట్టి బాబురావు మానుకోట మండల ప్రధాన కార్యదర్శి వంశీ గారు నర్సింహులపేట మండల అధ్యక్షులు మధు నర్సింహులపేట ఫోటోగ్రాఫర్లు శ్యాం, సుధాకర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎంసీ జాయింట్ కమిషనర్ తిప్పర్తి

## యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన స్వేరోస్ ప్రతినిధులు



**సికింద్రాబాద్, జూన్ 12 (సాక్ష్యం):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) జాయింట్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తిప్పర్తి యాదయ్యను శుక్రవారం తార్నాకలోని ఎంఎంసీ కార్యాలయంలో స్వేరోస్, టీఎస్‌పీఏ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. జాయింట్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడంతో పాటు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ఆకాంక్షిస్తూ ప్రతినిధులు ఆయనతో పలు అంశాలపై చర్చించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పారదర్శకమైన పరిపాలనతో పాటు సేవా దృక్పథంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని, అధికారులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల సహకారంతో కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ హైదరాబాద్ నగర కార్యదర్శి కుమార్ షాను, టీఎస్‌పీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ఆనంద్‌తో పాటు పలువురు సామాజిక కార్యకర్తలు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన తిప్పర్తి యాదయ్యకు వారు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తుల

# సర్వే డిజిటల్ మ్యాపింగ్ కార్యక్రమం



**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం (జూన్.12)** భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆస్తుల డిజిటలైజేషన్ మరియు జియో-రెఫరెన్సింగ్ కొరకు "నక్ష (చీూఖూనాూ)" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమం పైలట్ ప్రాజెక్టు అమలులో భాగంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ ఎంపిక చేయబడింది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తుల సర్వే మరియు డిజిటల్ మ్యాపింగ్ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం 19 వ వార్డు హైమా గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం. వినోద్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి జ్యోతి రమేష్, వార్డు కౌన్సిలర్ శ్రీమతి చిదిరాల అరుణ, పట్టణ ప్రణాళిక (టౌన్ ప్లానింగ్) సిబ్బంది మరియు సంబంధిత వార్డు అధికారులు పాల్గొని ఆస్తుల సర్వే ప్రక్రియను పరిశీలించారు. హా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, నక్ష కార్యక్రమం ద్వారా ఆస్తుల వివరాలు డిజిటల్ రూపంలో నమోదు చేయబడి, భవిష్యత్తులో పౌర సేవలు మరింత పారదర్శకంగా మరియు సమర్థవంతంగా అందించబడతాయని తెలిపారు. అందువల్ల మహబూబాబాద్ పట్టణ ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరడమైనది. సర్వే బృందాలు మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు చెల్లుబాటు అయ్యే ఆస్తి సంబంధిత పత్రాలను చూపించి సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రశంసాపత్రం అందుకున్న కానిస్టేబుల్ ముజమ్మిల్

**నారాయణఖేడ్, జూన్ 13:(సాక్ష్యం న్యూస్ )** విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ముజమ్మిల్‌కు శనివారం సంగారెడ్డి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పారితోష్ పంకజ్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పోలీసు శాఖలో విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో చూపిన కృషిని గుర్తించి ఎస్పీ ఈ ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై రాసుల శ్రీశైలంతో పాటు సహచర పోలీసు సిబ్బంది ముజమ్మిల్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో పనిచేయాలని ఆకాంక్షించారు.




# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెంచాలి

## – బాల కార్మికుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్





**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం( జూన్.12)** శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, స్త్రీ శిశు సంక్షేమ, ఇంటర్మీడియట్ విద్యా శాఖ లపై సమీక్ష సమావేశం నిర్వహించారు,హాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ అంగన్వాడి ప్రాజెక్ట్ లు, అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న పిల్లల వివరాలు ఖాళీగా ఉన్న పోస్టుల సంఖ్య పూర్తి సమచారం సిద్ధం చేయాలని, వచ్చే విద్యా సంవత్సరంలో 3 సం లోపు పిల్లల అడ్మిషన్లు పెంచాలని, వారికి రుచికరమైన ఆహారం అందించాలని తెలిపారు,పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులు వివరాలు సేకరించి సంబంధిత స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చేర్పించి హాఅడ్మిషన్లు పెంచాలని సూచించారు, ఇంటర్మీడియట్ పిల్లల విద్యా సామర్థ్యాలు పెంచేందుకు ప్రతీ మాసం స్లిప్ టెస్టులు నిర్వహించాలని, కాలేజ్ లో మైనర్ రిపేర్లు ఉంటే వెంటనే చేయాలని, భవనాలు స్థితిగతులను పరిశీలించాలని, నూతన భవనాలు మరిన్ని అదనపు తరగతి గదులు ఏవైనా మరమ్మతులకోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సూచించారు,వసతి గృహాల నిర్వహణ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు,రవాణా సౌకర్యం నిమిత్తం వివరాలు సేకరించి బస్ ల సమయపాలన ప్రకారం జిల్లాలో ఏర్పాట్లు చేయాలని, కాలేజ్ కి వచ్చి తరగతులకు గైహాజరైన వారి వివరాలను నమోదు చేసుకోవాలని, డ్రగ్స్, మాదక ద్రవ్యాలు బారిన పడకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు,జిల్లాలోని (10 ) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రికార్డుల నిర్వహణ ప్రిన్సిపల్ లో లెక్చరర్స్ విద్యార్థిని విద్యార్థుల యొక్క హాజరు శాతం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు,ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదర్, కళాశాల హాప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎంపీడీవో



**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం (జూన్.12)** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు చేపట్టిన దాడుల్లో ఎంపీడీవో సహా ముగ్గురు వ్యక్తులు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడటం సంచలనంగా మారింది. నర్సింహులపేట మండల ఎంపీడీవో పెనుగొండ రాధిక, ఎంపీవో కె. యాకయ్య, అలాగే ఎంపీడీవో వ్యక్తిగత సహాయకుడు మరియు డ్రైవర్‌గా పనిచేస్తున్న సి. నాగార్జునను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.ఏసీబీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, పదమటిగూడెం గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడి భూమిలో 15.75 శాతం భాగాన్ని లేఅవుట్ అభివృద్ధి పనుల కోసం గ్రామ పంచాయతీకి భద్రతగా తాకట్టు పెట్టే ప్రక్రియలో అనుకూల నిర్ణయం తీసుకునేందుకు అధికారులు లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఎంపీడీవో పెనుగొండ రాధిక రూ.20 వేల లంచం, ఎంపీవో కె.యాకయ్య రూ.25 వేల లంచం స్వీకరించినట్లు ఏసీబీ వెల్లడించింది. ఎంపీడీవో తన కుమారుడు నాగార్జున ద్వారా ఈ నగదును స్వీకరించినట్లు అధికారులు గుర్తించారు. నర్సింహులపేట ఎంపీడీవో కార్యాలయంలోనే ఈ ముగ్గురిని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం. ఇప్పటికే సంబంధిత అధికారులు ఫిర్యాదుదారుడి నుంచి గతంలో కూడా లంచం తీసుకున్నట్లు విచారణలో వెలుగులోకి వచ్చినట్లు ఏసీబీ తెలిపింది. స్వాధీనం చేసుకున్న లంచం మొత్తాన్ని అధికారులు సీజ్ చేసి, నిందితులను అరెస్ట్ చేసి వరంగల్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.ప్రజా సేవకులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

## మహబూబాబాద్ పట్టణ తాగునీటి

# సమస్యపై మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆరా



**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం (జూన్.12)** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ఇప్పటివరకు ప్రారంభించకపోవడంతో, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు తాగునీటి సరఫరా మెరుగుపడేందుకు ఈ వాటర్ ట్యాంక్‌ను వెంటనే ప్రారంభించాల్సిన అవసరం ఉందని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గుండా పోతురాజు, జకీర్, వైస్ చైర్మన్ ఫరీద్ గార్ుూఖూజూ చైర్మన్ నాయిని రంజిత్, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు త్వరలోనే వాటర్ ట్యాంక్ ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఓటరు జాబితా సవరణకు బీఆర్‌ఎస్ ప్రత్యేక కార్యక్రమం

**సికింద్రాబాద్, జూన్ 12 (సాక్ష్యం ):** ఓటరు జాబితాలోని వివరాల పరిశీలన, సవరణ కోసం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో తార్నాకలోని సండే మార్కెట్ ప్రాంతంలో జూన్ 13, 14 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు గుండెల్లి మధుకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా తదితర వ్యక్తిగత వివరాలు సక్రమంగా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలు సక్రమంగా నమోదయ్యాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి సంబంధించి ఏవైనా సందేహాలు లేదా సహాయం అవసరమైతే హెల్ప్‌లైన్ నంబర్ 98853 65000ను సంప్రదించాలని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు విలువైనదని, ఓటరు జాబితా వివరాల ధ్రువీకరణలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని గుండెల్లి మధుకర్ పిలుపునిచ్చారు.




## రూ.1.45 కోట్లతో నిర్మిస్తున్న

# స్టార్మ్ వాటర్ డ్రైన్ పనుల పరిశీలన

## – జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పలు కాలనీల్లో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సుడిగాలి పర్యటన





**ఉప్పల్, జూన్ 12 (సాక్ష్యం):** శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీల్లో రూ.1.45 కోట్ల వ్యయంతో చేపడుతున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ (ట్రంక్ లైన్) నిర్మాణ పనులను బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఎస్‌ఈ హరికిషోర్, డీఈ వెన్నెల గౌడ్, ఏఈ రాజ్‌కుమార్‌తో పాటు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానికులతో కలిసి పలు కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, సాయిరాం నగర్ కాలనీల్లో మురుగునీటి ప్రవాహ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేస్తున్న ట్రంక్ లైన్ మార్గంపై స్థానికులతో చర్చించారు. ట్రంక్ లైన్‌ను ఇరిగేషన్ నాలాలోకి అనుసంధానించే విధంగా అధికారులు, కాలనీవాసులతో సంప్రదింపులు జరిపి తుది రూపు తీసుకువచ్చినట్లు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు. ట్రంక్ లైన్ ఎక్కడి నుంచి ఎక్కడి వరకు ఏర్పాటు చేయాలనే అంశంపై అధికారులు స్థానికులతో సమన్వయం చేసుకుంటూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజల అభిప్రాయాలు, సూచనలకు ప్రాధాన్యత ఇస్తూ పనులు నిర్వహించడం వల్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీ ఎస్‌ఈ హరికిషోర్ మాట్లాడుతూ, కాలనీవాసుల సూచనలను పరిగణనలోకి తీసుకొని వారి భాగస్వామ్యంతో ట్రంక్ లైన్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని, పనుల సమయంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కొక్కొండ జగన్, శ్యామ్, బంటి గౌడ్ శ్రీనివాస్, శ్రీనగర్ కాలనీ అధ్యక్షుడు ఓం ప్రకాష్, సాయిరాం నగర్, ధర్మపురి కాలనీల అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా తండా

# వాసు దేవ్ గౌడ్ జన్మదిన వేడుకలు





**ఉప్పల్, జూన్ 12 (సాక్ష్యం)** బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవ్ గౌడ్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆటో కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఉప్పల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వాసుదేవ్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆటో కార్మికులతో కలిసి ప్రత్యేకంగా నిర్వహించిన వేడుకలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి తండా వాసుదేవ్ గౌడ్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, పార్టీ కార్యక్రమాల నిర్వహణలోనూ ఆయన ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు. ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలిగి ప్రజలకు, పార్టీకి మరింత సేవ చేసేలా భగవంతుడు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, ఆటో యూనియన్ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ సాక్ష్యం( జూన్.12)** మహబూబాబాద్ జిల్లా ప్రజాసమస్యల పరిష్కారం,మౌళిక సౌకర్యాల కల్పన కోసం ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి మహబూబాబాద్ జిల్లాకలెక్టర్ స్నేహశబరీష్ ను కలిసిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు సమస్యలను సానుకూలంగా విని, వినతులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన జిల్లాకలెక్టర్ స్నేహశబరీష్..

# హత్యకు స్కెచ్ వేశారు దొరికిపోయారు

● ప్రియుడితో కలిసి భర్తపై హత్యా యత్నశీ

భార్యతో పాటు ఆమె ప్రియున్ని అరెస్ట్ చేసిన టేకుమట్ల పోలీసులు



**భూపాలపల్లి జూన్ 12 (సాక్ష్యం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లి (బి) గ్రామంలో భర్తను కరెంట్ షాక్‌తో హత్య చేసేందుకు యత్నించిన కేసులో భార్య లక్ష్మి, ఆమె ప్రియుడు ఈర్ల రాజును పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ మేరకు టేకుమట్ల ఎస్సై అమూల్య మీడియాకు వివరాలు వెల్లడించారు..లక్ష్మి భర్త బచ్చల చిన్న రవి తన భార్యను ప్రియుడితో సన్నిహితంగా ఉండవద్దని హెచ్చరించడంతో భార్య భర్తల నడుమ తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో జూన్ 9న రాత్రి లక్ష్మి తన ప్రియుడు రాజుని ఇంటికి పిలిచి ఇద్దరు కలిసి కరెంట్ వైర్లు మంచానికి చుట్టి నిద్ర పోతున్న తన భర్త రవి కాళ్లకు చుట్టే ప్రయత్నం చేయగ అలికిడి కి తను లేచి అరవటంతో చుట్టు పక్కల వాళ్లు కూడా రావడంతో ఇద్దరు కలిసి పారిపోయారు..ఈ నేపథ్యం లో భర్త రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నిందితురాలు లక్ష్మి నీ ఆమె ప్రియుడుని అదుపులోకి తీసుకుని వారిని రిమాండ్ కు తరలించినట్లు టేకుమట్ల ఎస్సై అమూల్య తెలిపారు.

## సింగరేణి కార్మికులతో మమేకమైన శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి



**(సాక్ష్యం):జయశంకర్ – భూపాలపల్లి, జూన్ 12 :** సింగరేణి కార్మికులతో మమేకమైన శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి . శుక్రవారం నాడు ఉదయం భూపాలపల్లి ఏరియా కేటీకే 5 ఇంక్లైన్ లో భూపాలపల్లి శాసనసభ్యులు మాజీ స్పీకర్ సిరి కొండ మధుసూదనాచారి పర్యటిస్తూ క్యాంటీన్, డిస్పాచ్, మ్యాన్ రైడింగ్ తదితర ప్రాంతాలను సందర్శిస్తూ కార్మికులతో ముచ్చటించారు. వారి సమస్యలపై ఆరా తీసారు వారు నీటి సమస్య ఉందని కార్మికులు సిరికొండ మధుసూదనాచారి దృష్టికి తీసుకురాగా వెంటనే సింగరేణి జనరల్ మేనేజర్ కు ఫోన్ చేసి నీటి సమస్యను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. శుక్రవారం నాడు సాయంత్రం భూపాలపల్లి పట్టణంలో మాజీ మంత్రి హరీష్ రావు సింగరేణి సదస్సు ఉన్న నేపథ్యంలో కార్మికులను ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరకొండ మధు, ముద్దసాని కిరణ్, జరుపుల కిషన్, వనం అనిల్, అరిగే సుధాకర్, క్రిష్ణ, బుర్ర కొమురయ్య , పులి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ వ్యవసాయ విస్తరణకు ప్రభుత్వం అండగా ఉంటుంది: యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, జూన్ 12 ( సాక్ష్యం బ్యూరో )** ఆర్గానిక్ వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించి రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలోని ఏవీఎస్ కన్వెన్షన్ హాల్‌లో పాలమూరు గో ఆధార్ ఫార్మర్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువులు, చీడపీడల మందుల వినియోగం వల్ల నేల సారవంతత తగ్గడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో రసాయన రహిత పద్ధతుల్లో పంటలను సాగు చేయడం అత్యవసరమని అన్నారు. ఆర్గానిక్ పద్ధతిలో పండించిన పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండటంతో పాటు రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు. రైతులు ఆర్గానిక్ వ్యవసాయం వైపు మళ్లడం ద్వారా సమాజానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించవచ్చని తెలిపారు. రైతుల్లో ఆర్గానిక్ వ్యవసాయంపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్గానిక్ పంటల మార్కెటింగ్‌కు తగిన సౌకర్యాలు కల్పించడంతో పాటు రైతులు సమూహాలుగా ఏర్పడి పనిచేయాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో చైతన్యం పెంచుతూ, పండించిన ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరే విధంగా వ్యవస్థను అభివృద్ధి చేయాలని అన్నారు.పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్గానిక్ ఆహార వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రైతులు, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఆర్గానిక్ వ్యవసాయ విస్తరణకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.కార్యక్రమానికి ముందు యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వినోద్ కుమార్, సొసైటీ సభ్యులు ముకుంద రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రాజ్‌గోపాల్ గౌడ్, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, హార్టికల్చర్ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహ రోగులు కాళ్ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

● వాస్కులర్ సర్జన్ డాక్టర్ వినయ్ కుమార్




**నాగర్ కర్నూల్, జూన్ 12 (సాక్ష్యం)** సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వాస్కులర్ సర్జన్ డాక్టర్ వినయ్ కుమార్ కాళ్ల పుండ్లు, వారికోస్ వేయిన్స్ సమస్యలపై నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహం (షుగర్) కారణంగా నరాలు దెబ్బతినడం, కాళ్లలో రక్తప్రసరణ సరిగా జరగకపోవడం వల్ల దీర్ఘకాలిక పుండ్లు ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. కాళ్ల పుండ్లను నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి విషమించి చివరకు కాలు తొలగించే పరిస్థితి వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రారంభ దశలోనే సమస్యను గుర్తించి సరైన వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమయ్యే ప్రమాదాన్ని నివారించవచ్చని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పెరిఫెరల్ యాంజియోప్లాస్టీ చికిత్స ద్వారా కాళ్లలోని రక్తనాళాల అడ్డంకులను తొలగించి రక్త సరఫరాను పునరుద్ధరించవచ్చని వివరించారు. పెద్ద శస్త్రచికిత్స అవసరం లేకుండానే ఈ చికిత్సతో సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఆధునిక వాస్కులర్ చికిత్సలు సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని, కాలు తొలగించే పరిస్థితి రాకముందే వాస్కులర్ సర్జన్‌ను సంప్రదించాలని సూచించారు. ఆధునిక వైద్య సేవలతో కాళ్ల పుండ్లకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచుల ఫోరం.. నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం..

● అధ్యక్షులుగా చెన్నూరు సర్పంచ్ శ్రీనివాస్ ● ప్రధాన కార్యదర్శిగా శాతాపురం సర్పంచ్ శ్రీనివాస్



**పాలకుర్తి జూన్ 12(సాక్ష్యం):** పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి మండల సర్పంచుల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా చెన్నూరు గ్రామ సర్పంచ్ కారుపోతుల శ్రీనివాస్ ని , ప్రధాన కార్యదర్శిగా శాతాపురం గ్రామ సర్పంచ్ లోనే శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షురాలిగా వావిలాల గ్రామ సర్పంచ్ ఇల్లబెల్లి విమలని ఎన్నుకున్నారు. అలాగే కోశాధికారిగా హాట్యా తండా గ్రామ సర్పంచ్ కున్సోత్ బిక్ష ని ఎన్నుకోవడం జరిగింది. ఫోరం ఆర్థిక వ్యవహారాల నిర్వహణతో పాటు సంస్థ కార్యకలాపాల అభివృద్ధికి ఆయన సేవలు అందించ నున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, స్థానిక సంస్థల బలోపేతం మరియు ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండలంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, సర్పంచులందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. దీంతో పాలకుర్తి మండల సర్పంచుల ఫోరం మరింత బలోపేతమై గ్రామాల అభివృద్ధికి వేదికగా నిలుస్తుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పాలకుర్తిలోనే ఇంటిగ్రేడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్వోకు వినతిపత్రం: సీపీఎం



**పాలకుర్తి జూన్ 12(సాక్ష్యం):** పాలకుర్తిలోనే ఇంటిగ్రేడ్ రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కమిటీ సభ్యులు సోమసత్యం ఏదునూరి మదర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పాలకుర్తి మండలకేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రకటించారని,కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఈ పాఠశాలలు ఉపయోగపడతాయని ప్రభుత్వం చెప్పిందని,అయితే పాలకుర్తి నియోజకవర్గానికి ఈ మేలు జరిగేలా కనిపించడం లేదని,పాలకుర్తి చుట్టూ సుమరుగా 60 గ్రామాలున్నాయని,భౌగోళికంగా, రవాణా సౌకర్యం పరంగా ఇది నియోజకవర్గ కేంద్రమని,వేలాది పేద, బహుజన విద్యార్థులు చదువుకునేందుకు ఇక్కడే సౌకర్యాలు ఉండాలని,కానీ మారుమూల మండలంలో స్కూల్ పెట్టించే ప్రయత్నం ప్రచారం జరుగుతుందని దీనివల్ల పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలుగు తుందని,పాలకుర్తి ప్రాంతానికి తెలంగాణ సాయుధ పోరాటంలో, తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక స్థానం ఉ ందని,ఇక్కడి ప్రజల పోరాట ఫలితంగా వచ్చిన తెలంగాణలో, ఇప్పుడు ఇక్కడి విద్యార్థులను నిర్లక్ష్యం చేయడం సరికాదని,కేవలం ఇంటిగ్రేటెడ్ స్కూల్ మాత్రమే కాకుండా, ఇంటర్, డిగ్రీ కళాశాలలను కూడా పాలకుర్తి కేంద్రంలో ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం విద్యా హబ్‌గా మారుతుందని, చుట్టుపక్కల మండలాల పిల్లలకు కూడా అది ఉపయోగపడుతు పడుతుందని,పాలకుర్తిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల సంఖ్య ఎక్కువని,కార్పోరేట్ స్కూళ్ల ఫీజులు భరించలేని పేద కుటుంబాలకు ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఒక్కటే ఆసరాఅని,కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పాలకుర్తి కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని, ఈ డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని సీపీఎం పాలకుర్తి మండల కమిటీ హెచ్చరిస్తోంది.ఈ కార్యక్రమంలో వేల్పుల కొమురయ్య, ఏనుగతల వెంకన్న,సోమన్న, ఒగ్గుల కొమురయ్య, లకావత్ రాములు, సత్యనారాయణ, సురేష్, కుమార్, రామన్న, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

● పోలీసు అధికారులు, న్యాయవాదులకు సూచించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూర్యచంద్రకళ






**భూపాలపల్లి జూన్ 12. (సాక్ష్యం) :** జూన్ ఇరవై తేదీన నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్పర్సన్, ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్యచంద్రకళ సూచించారు. పోలీసు అధికారులు, న్యాయవాదులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్యచంద్రకళ శుక్రవారం వేరు వేరుగా సమావేశాన్ని నిర్వహించారు. కేసుల పరిష్కారంలో రాజీ మార్గాన్ని ప్రోత్సహించాలని వారు అన్నారు. జాతీయ



లోక్ అదాలత్ లో కేసులోని ఇరువర్గాలవారు స్నేహపూర్వక వాతావరణంలో తమ కేసులను పరిష్కారం చేసుకుంటే విలువైన సమయం, డబ్బులు వృధా కావని, మనశాంతిని పొందవచ్చని పేర్కొన్నారు, సివిల్ కేసుల్లో రాజి పడ్డవారికి కోర్టు ఫీజు కట్టినచో, తిరిగి ఇవ్వబడుతుందని జడ్జి తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల , గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడిషనల్ ఎస్.పి., ఏ.నరేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందరపు శివకుమార్, డి.ఎస్.పి లు సంపత్ రావు, సూర్యనారాయణ, ఎక్సయిజ్ అధికారులు, సి.ఐ లు, ఎస్సై లు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పుప్పాల శ్రీనివాస్, న్యాయవాదులు కే. చిరంజీవి, రత్నం కిరణ్, మొయినుద్దీన్, వసంత, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు..

## సింగరేణి బొగ్గు పరిశ్రమల రక్షణ కోసం సింగరేణి భవిష్యత్తుకై బిఎంఎస్ 'కార్మిక భరోసా యాత్ర'

● సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘం అధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్




**(సాక్ష్యం): జయశంకర్ -భూపాలపల్లి , జూన్ 12 :** సింగరేణి బొగ్గు పరిశ్రమల రక్షణ కోసం సింగరేణి భవిష్యత్తుకై బిఎంఎస్ ' కార్మిక భరోసా యాత్ర ' సింగరేణి కోల్ మెన్స్ కార్మిక సంఘం అధ్యక్షుడు అప్పని శ్రీనివాస్ అన్నారు. భూపాలపల్లి ఎరియాలో కేటీకే 8 ఇంక్లైన్ లో శుక్రవారం మొదటి షిఫ్ట్ లో బి ఎం ఎస్ ఫిట్ సెక్రటరీ అడపా రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో బి ఎం ఎస్ కార్మిక భరోసా యాత్ర కు ముఖ్యఅతిథిగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం బి ఎం ఎస్ అధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. సింగరేణి బొగ్గు పరిశ్రమల రక్షణ కోసం చేపడుతున్న ఉద్యమ కార్యక్రమాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి అభివృద్ధిపై గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కార్మికులను కలుసుకొని సింగరేణి సంస్థ భవిష్యత్తు కార్యాచరణ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో జరిగగే పోరాటంలో కార్మికులు కలసిరవాలని కోరారు.సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆరోపించారు. కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులు కార్మిక సమస్యలపై స్పందించకుండా, సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యాన్ని పెంచడం సంస్థ భవిష్యత్తుకు ప్రమాదకరమని అన్నారు.

**కార్మికులకు ఇచ్చిన ప్రధాన హామీలు అమలు చేయాలి:** కార్మికుల మారుపేర్ల సమస్యలు, విజిలెన్స్ కేసుల పరిష్కారం కోల్‌బెల్ట్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు ప్రతి కార్మికుడికి సొంత ఇంటి

## విద్యాసంస్థల వద్ద మాదకద్రవ్యాలపై పోలీసుల ప్రత్యేక నిఘా

● గుట్కా, పొగాకు విక్రయాలపై జిల్లావ్యాప్తంగా తనిఖీలు ● నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు




**మహబూబ్‌నగర్, జూన్ 12 ( సాక్ష్యం బ్యూరో)** విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థల పరిసరాల్లో మాదకద్రవ్యాలు, గుట్కా, పొగాకు ఉత్పత్తుల విక్రయాలను అరికట్టేందుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు గురువారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ తనిఖీలు చేపట్టారు. పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర విద్యాసంస్థల సమీపంలోని పాన్ షాపులు, కిరాణా దుకాణాలు, వ్యాపార సంస్థలను పోలీసులు పరిశీలించారు. మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, విద్యార్థులకు గుట్కా, పొగాకు ఉత్పత్తులు, ఈ-సిగరెట్లు లేదా ఇతర మాదకద్రవ్యాలను విక్రయించరాదని దుకాణదారులను హెచ్చరించారు. అలాగే జిల్లాలోని ఇతర పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టి, అధ్యాపకులు, సిబ్బంది, దుకాణదారులు మరియు స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యాసంస్థల సమీపంలో ఎవరైనా మాదకద్రవ్యాలు, గుట్కా లేదా ఇతర హానికర పదార్థాలను విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. విద్యార్థులను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. "విద్యార్థుల భవిష్యత్తును కాపాడుకుందాం... మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచుదాం... ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి అందరం కలిసి పనిచేద్దాం" అని పోలీసులు పిలుపునిచ్చారు.

# గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్ గా తెలంగాణ

**'లాజిస్టిక్స్ పాలసీ 2.0' ద్వారా మౌలిక వసతుల వృద్ధికి పెద్దపీట**

**లాజిస్టిక్స్ లోనూ సమర్థవం తంగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం**

**'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్'లో మంత్రి శ్రీధర్ బాబు**

గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్ గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ, సరికొత్త అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్రంలో 'ఫ్యూచర్ రెడీ ఎకో సిస్టం'ను చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్(ఎఫ్ టీసీసీఐ) ఆధ్వర్యంలో శుక్రవారం హెచ్ఐసీసీ నోవాటెల్ లో నిర్వహించిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్




2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఎగుమతుల సన్నద్ధత సూచీలో దేశవ్యాప్తంగా తెలంగాణ ఎనిమిదో స్థానంలో నిలిచిందన్నారు. అదే... సముద్ర తీరం లేని రాష్ట్రాల (ల్యాండ్‌లాక్డ్) జాబితాలో రెండో స్థానంలో ఉందన్నారు. మర్చండైజ్ ఎగుమతుల్లో దేశంలోనే ఏడో స్థానంలో నిలవడం తెలంగాణ పారిశ్రామిక వృద్ధికి నిదర్శనమన్నారు. 'తెలంగాణ రైజింగ్ – 2047' విజన్ లక్ష్యసాధనలో 'లాజిస్టిక్స్' రంగం కీలక పాత్ర పోషించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. తెలంగాణకు సముద్ర తీరం లేకపోవడాన్ని ఒక పరిమితి(లిమిటేషన్)గా కాకుండా, ఒక డిజైన్ అడ్వాంటేజ్ గా మార్చుకుంటున్నామన్నారు. 'లాజిస్టిక్స్ పాలసీ 2.0' ద్వారా రాష్ట్రంలో మెగా మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్, డ్రై పోర్టులు, బాండెడ్ వేర్ హౌజింగ్, లాజిస్టిక్ పార్కుల అభివృద్ధికి పెద్దపీట వేయబోతున్నామన్నారు. లాజిస్టిక్ రంగానికి అవసరమైన రెడీ టూ స్కిల్డ్ వర్క్ ఫోర్స్ తయారీకి అత్యంత ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్, మెషీన్ లెర్నింగ్ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను లాజిస్టిక్ రంగంలోనూ సమర్థవంతంగా వినియోగించుకునేలా ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేస్తున్నామన్నారు. మల్టీ మోడల్ లాజిస్టిక్స్, రైల్ లింక్డ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎయిర్ కార్గో, కోల్డ్ చైన్, గ్రేడ్ – ఏ వేర్ హౌజింగ్, ఆటోమేషన్, డిజిటల్ లాజిస్టిక్ ప్లాట్ ఫామ్స్, గ్రీన్ మొబిలిటీ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఎఫ్ టీసీసీఐ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కేకే మహేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గరిమెళ్ల, షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ కమిటీ ఛైర్మన్ కమల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం..

**8 మంది అంగన్‌వాడీ సిబ్బందిని తొలగించిన కలెక్టర్**

నాగర్‌కర్నూల్, జూన్ 12 (సాక్ష్యం) : జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన అంగన్‌వాడీ సిబ్బందిపై కఠిన చర్యలు చేపట్టారు. విధులకు గైర్హాజరు కావడం, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోవడం గుర్తించిన అనంతరం ఎనిమిది మంది అంగన్‌వాడీ సిబ్బంది సేవలను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజా సేవలకు అంతరాయం కలగకుండా అన్ని శాఖల్లో పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తామని అధికారులు తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

## డిప్లొమా పూర్తి చేసిన 40 మంది డీలర్లకు సర్టిఫికెట్లు

**వ్యవసాయ ఉత్పాదక డీలర్లకు శాస్త్రీయ పరిజ్ఞానం అందించడమే లక్ష్యం**

మహబూబ్‌నగర్, జూన్ 12 ( సాక్ష్యం బ్యూరో ) : వ్యవసాయ ఉత్పాదక డీలర్లను నైపుణ్యవంతమైన పారా ఎక్స్‌టెన్షన్ నిపుణులుగా తీర్చిదిద్దడంతో పాటు రైతులకు శాస్త్రీయ సలహాలు అందించే లక్ష్యంతో హైదరాబాద్‌లోని ' మేనేజ్ 'సంస్థ నిర్వహిస్తున్న డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్




కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన 40 మంది డీలర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. మహబూబ్‌నగర్ రైతు శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో మేనేజ్ ద్వారా నిర్వహించబడిన డి ఎ ఈ ఎస్ ఐ బ్యాచ్ 2024–25 (టిపినం.2969) కోర్సును పూర్తి చేసిన అభ్యర్థులకు శుక్రవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వ్యవసాయ ఉత్పాదక డీలర్లకు శాస్త్రీయ అవగాహన కల్పించి రైతులకు సరైన సాంకేతిక సలహాలు అందించేందుకు ఈ కోర్సు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ ఉత్పాదక డీలర్లుగా పనిచేస్తున్న వారితో పాటు అగ్రి ఇన్‌పుట్ వ్యాపారం ప్రారంభించాలనుకునే గ్రామీణ నిరుద్యోగ యువత కూడా ఈ కోర్సులో చేరవచ్చని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎరువులు, పురుగు మందుల లైసెన్సులు పొందేందుకు లేదా పునరుద్ధరించుకునేందుకు డి ఎ ఈ ఎస్ ఐ డిప్లొమా సర్టిఫికెట్ తప్పనిసరిగా మారిందని వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి, రైతు శిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ బి. వెంకటేష్ హాజరయ్యారు. కార్యక్రమంలో మాధవి (ఏడీఏ, ఎఫ్‌టీసీ), రాంపాల్ (ఏడీఏ–ఆర్, మహబూబ్‌నగర్), మీనా (ఏఓ, ఎఫ్‌టీసీ), శ్రీనివాస్ (ఏఓ, మహబూబ్‌నగర్ అర్బన్) పాల్గొన్నారు. కోర్సు పూర్తి చేసిన డీలర్లు మాట్లాడుతూ, డి ఎ ఈ ఎస్ ఐ శిక్షణ తమ వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎంతో దోహదపడుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ

యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊంజల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు.

సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక




అలంకరణ చేశారు.వివిధ రకాల పూలతో, తులసి దళాలతో,పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు.మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

## చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐ గా నందగిరి వెంకటేశం

చౌటుప్పల్ జూన్ 12 (సాక్ష్యం)

చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐ గా నందగిరి వెంకటేశం బాధ్యతలను



శుక్రవారం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాతీయ రహదారిపై పెరుగుతున్న వాహనాల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని చెప్పారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇది ఇలా ఉండగా సీఐ నందగిరి వెంకటేశం చౌటుప్పల్ మండలం రెడ్డిబావి గ్రామానికి చెందిన వాస్తవ్యులు కావడం విశేషం

## సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

రంగారెడ్డి జిల్లా, సాక్షి న్యూస్12: రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆఫీసులలో అధికారులు సమావేశం




ఏర్పాటు చేశారు తాగునీటి సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం, పరిహారం చెల్లింపుల ప్రక్రియలను వేగవంతం చేసి, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ పునరావాసం, ఉపాధి మరియు భూసేకరణ కమిషనర్ కె. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశంలో అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, దిండి ఎత్తిపోతల పథకం తదితర ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. భూసేకరణ, అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలు, తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో కందుకూరు, ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఆమనగల్లు, మాడ్గుల్ తహసీల్దార్లు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్డిఓ, ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన భవన నిర్మాణ కార్మికులు

చౌటుప్పల్ జూన్ 12 (సాక్షం)

చౌటుప్పల్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వారు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారంతో 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో





ఆర్డీవో శేఖర్ రెడ్డికి, ఎమ్మార్వో వీరాబాయికి వారు చేస్తున్న డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8 రోజులుగా చేస్తున్న తమ నిరవధిక సమ్మెకు సహకరిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు, సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న వివిధ కార్మిక సంఘాల నాయకులకు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ న్యాయమైనటువంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భావన నిర్మాణ కార్మికులు గుణమోని రాములు, బొల్లమోని నరసింహ, కలకుంట్ల శివ,చుక్క యాదయ్య,ఎర్రం శ్రీనివాస్, నెల్లికంటి నరసింహ, ఒగ్గు యాదయ్య, కడుపు లింగస్వామి, పగిళ్ల రాజు, బక్క కిషన్, పిట్టల దుర్గయ్య, గజ్జల రాజు, సుక్కయ్య, బిక్షపతి, వెంకటేశం, రమేష్, నందగిరి వెంకటయ్య, ఎర్ర లింగస్వామి, దేవరకొండ పాపయ్య, సుభాష్,దొడ్డి వెంకటేశం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం నిర్వహించాలి...

**డ్రైనేజీ వ్యవస్థ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్..

శుక్రవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 7వ వార్డులో నిర్వహించిన "డ్రై డే ఫ్రైడే" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలో ప్రతి వారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించా అరికట్టవచ్చన్నారు. ప్రతి కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి కారణమయ్యే దోమలు శుభ్రమైన నిల్వ నీటిలోనే పెరుగుతాయని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని





లని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని అన్నారు. ఇళ్లలోని నీటి ట్యాంకులు, పాత డబ్బాలు, పాత్రలు వంటి వాటిలో నిల్వ ఉండే నీటిని పూర్తిగా తొలగించి శుభ్రపరచాలని సూచించారు. అలాగే కూలర్లను తరచుగా శుభ్రం చేయడం, కొబ్బరి చెక్కలు, పాత టైర్లు వంటి వ్యర్థాలను తొలగించడం ద్వారా దోమల పెరుగుదలను ప్రజలకు పిలుపునిచ్చారు. కాలనీలలో ఉన్న ఓపెన్ డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అధికారులకు సూచించారు.దోమల నివారణ చర్యలను నిరంతరం కొనసాగించాలని చెప్పారు.అనంతరం కాలనీలో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, మున్సిపల్ సిబ్బందితో వీలైనంత త్వరగా డ్రైనేజీ వ్యవస్థ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## యాదగిరిగుట్టలో ఎస్పీఎఫ్ సిబ్బంది పర్యావరణ స్ఫూర్తి

యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్:

యాదగిరిగుట్ట: తెలంగాణ ప్రభుత్వ 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, శుక్రవారం తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) డైరెక్టర్ జనరల్ శ్రీమతి స్వాతి లక్రా గారి ఆదేశాల మేరకు యాదగిరిగుట్ట గోశాల ఆవరణలో ఎస్పీఎఫ్ సిబ్బంది హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీఎఫ్







విభాగం ఇప్పటికే అక్కడ సంరక్షిస్తున్న గార్డెన్‌లో అధికారులు, సిబ్బంది కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎస్పీఎఫ్ విభాగం మొక్కల పెంపకానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. రాబోయే వర్ష కాలంలో గోశాల ఆవరణలో మరిన్ని మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ.. ఓ భూతం లాంటిది

**చట్టం ముసుగులో దెబ్బకొట్టే యంత్రం**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం,జూన్12(సాక్ష్యం):

ఎస్ఐఆర్ సర్ ఆనేది భయంకరమైన ఒక భూతమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్ పార్టీ లబ్ది పొందాలని చూస్తే.. దానిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలి?పారు. రాజ్యసభ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్‌కు టికెట్ ఇస్తే బీజేపీ గెలవదని తెలిసి కూడా ఆ పార్టీ అభ్యర్థిని పెట్టిందని చెప్పారు. తెలంగాణాలో



అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్లను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాంతాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ద్వారా రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను కేంద్రం ఓడించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఓట్ల తొలగింపును తిప్పి కొట్టాల్సిన బాధ్యత బీఎల్ఏలదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న అభిమానం కాపాడుకుంటే చాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎఫ్ఐఆర్ ఉందని అన్యాయంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఇంతకు ముందు ఓట్లు దొంగిలించారని.. ఇప్పుడు సీట్లు దొంగిలించారని బీజేపీ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. సీబీఐ, ఈడీ పేరుతో గెలిచిన వారిని.. వారి వైపు తిప్పుకునేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చూస్తుందని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మనమందరం అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుడిలా కష్టపడి ఓటు పోగొట్టకుండా జాగ్రత్త పడాలని బీఎల్ఏలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.



# టీమిండియాను ఓడించాలంటే అదక్కొటే మార్గం..

## పాక్ జట్టుకు కోచ్ వహాబ్ రియాజ్ హితబోధ

ఇంగ్లాండ్ వేదికగా జూన్ 12న మహిళల టి20 ప్రపంచకప్ ఆరంభం కానుంది. ఈ టోర్నీలో తమ జట్టు ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయదని, దూకుడే మంత్రంగా సాగుతుందని పాకిస్తాన్ మహిళల జట్టు కోచ్ వహాబ్ రియాజ్ స్పష్టం చేశారు. ఒక కఠినమైన గ్రూప్‌లో ఉన్నప్పటికీ.. ఆటగాళ్లు ఒత్తిడికి లోనుకాకుండా, లభించిన ఈ మెగా వేదికను ఆస్వాదిస్తూ తమ సహజమైన నైపుణ్యాలను ప్రదర్శించడానికే ప్రాధాన్యత ఇవ్వాలని జట్టుకు సూచించినట్లు ఆయన తెలిపారు. “ప్రపంచకప్‌లో ఆడటం అనేది ప్రతి ఆటగాడి కల. ఫలితం ఎలా ఉన్నా సరే.. మైదానంలోకి వెళ్లి మ్యాచ్‌ను ఆస్వాదించండి, మీ ప్రతిభను స్వేచ్ఛగా ప్రదర్శిస్తూ దూకుడుగా క్రికెట్ ఆడండి అని నా ఆటగాళ్లకు చెప్పాను” అని వహాబ్ రియాజ్ పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ జట్టు.. సాంప్రదాయ ప్రత్యర్థి భారత్, డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, నెదర్లాండ్స్ మరియు బంగ్లాదేశ్‌లతో కలిసి ఒకే పూల్‌లో ఉంది. గ్రూప్ దశ ఎంత కఠినంగా ఉన్నప్పటికీ, తమ ప్రాథమిక లక్ష్యం సెమీఫైనల్స్ బెర్తును ఖరారు చేసుకోవడమేనని వహాబ్ స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో పాకిస్తాన్ మహిళల జట్టు వరుస పరాజయాలతో ఇబ్బంది పడుతోంది. అయితే, ఈ ఓటములు తమకు ప్రపంచకప్ ముందస్తు సన్నాహకంగా బాగా ఉపయోగపడ్డాయని కోచ్ అభిప్రాయపడ్డారు. “ఇటీవలి ఫలితాలు మాకు అనుకూలంగా రాకపోయినప్పటికీ.. ఐర్లాండ్ పర్యటన, అలాగే ప్రపంచకప్ వార్మప్ మ్యాచ్‌లు ఆడటం వల్ల మా ప్లేయర్లకు మంచి ఎక్స్‌పోజర్ లభించింది. ఇక్కడి వాతావరణం, పిచ్‌లు పాకిస్తాన్‌తో పోలిస్తే చాలా భిన్నంగా ఉంటాయి. కానీ, ఆ వ్యత్యాసాల గురించి ఆందోళన చెందకుండా తమ సహజమైన ఆటను ఆడాలని జట్టుకు స్పష్టం చేశాం” అని వహాబ్ వివరించారు. ట్వంటీ-20 ఫార్మాట్‌లో ముందే ఏదీ అంచనా వేయలేమని, మ్యాచ్ ఏ క్షణంలోనైనా మలుపు తిరగొచ్చని ఆయన గుర్తుచేశారు. “టీ20 క్రికెట్‌లో ఏ ఫలితమైనా సాధ్యమే. మేము గెలవగలమనే బలమైన నమ్మకంతోనే ప్రతి గ్రూప్ మ్యాచ్‌లో బరిలోకి దిగుతాం. మా జట్టులో అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో పాటు ప్రతిభావంతులైన యువ ఆటగాళ్ల మంచి కాంబినేషన్ ఉంది. వరల్డ్ కప్‌లో రాణించాలంటే ప్రత్యర్థి ఎవరనేది పక్కనబెట్టి, మన సామర్థ్యంపై మనకు నమ్మకం ఉండాలి” అని వహాబ్ ధీమా వ్యక్తం చేశారు. పాకిస్తాన్ జట్టు ఇంగ్లాండ్ చేరుకున్నప్పటి నుండి ఇప్పటివరకు ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయలేదు. ఐర్లాండ్‌లో జరిగిన త్రైపాక్షిక సిరీస్‌లో ఐర్లాండ్, వెస్టిండీస్ చేతిలో ఓడిపోగా.. ఆ తర్వాత జరిగిన అధికారిక వార్మప్ మ్యాచ్‌లలో శ్రీలంక, స్కాట్లాండ్ చేతుల్లోనూ పరాజయం పాలైంది. అయినప్పటికీ, ఇంగ్లాండ్‌లోని పిచ్‌లు తమ బలానికి సరిపోతాయని వహాబ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంగ్లండ్ వాతావరణంలో ఇక్కడి పిచ్‌లు స్పిన్నర్లకు అనుకూలిస్తాయని, తమ జట్టులోని ప్రధాన బలం స్పిన్ బౌలింగేనని ఆయన ముగించారు. పాకిస్తాన్ మహిళల జట్టు తన తొలి మ్యాచ్‌లో జూన్ 14 (ఆదివారం) న బర్మింగ్‌హామ్ వేదికగా చిరకాల ప్రత్యర్థి భారత్‌తో తలపడనుంది.

# అత్యంత బిజీ ఫాస్ట్ బౌలర్‌గా సిరాజ్

మహమ్మద్ సిరాజ్ .. పరిచయం అక్కర్లేని పేరు. హైదరాబాద్ గల్లీ నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ఈ పేసర్.. ఇప్పుడు టీమిండియాకు కీలకంగా మారాడు. ఒకప్పుడు బుమ్రాకు సపోర్టింగ్ రూల్‌లో మాత్రమే కనిపించిన ఇతడు.. ఇప్పుడు తనకంటూ ప్రత్యేకత సంపాదించాడు. టీమిండియా ప్రధాన పేసర్‌గా మారిపోయాడు. వైట్-బాల్ క్రికెట్‌లో ఎక్కువగా అవకాశాలు అందుకోలేకపోతున్న ఈ పేసర్.. టెస్టుల్లో మాత్రం సత్తాచాటుతున్నాడు. అంతేకాకుండా ఫిట్‌నెస్ విషయంలో ఎవరికీ అందనంతగా.. విరామం లేకుండా మ్యాచులు ఆడుతూ.. ఆదర్శనంగా నిలిస్తున్నాడు. వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్ అనే పదం తన డిక్షనరీలోనే లేదు అన్నట్లుగా దూసుకెళ్తున్నాడు. దీంతో ప్రపంచ క్రికెట్‌లోనే అత్యంత బిజీగా ఉండే ఫాస్ట్ బౌలర్‌గా మారిపోయాడు. గతంలో భారత బౌలర్లకు వరుసగా క్రికెట్ మ్యాచులు ఆడేవారు. అప్పన్లు తక్కువగా ఉండటంతో కపిల్ దేవ్ లాంటి ప్లేయర్ విరామం లేకుండా మ్యాచ్‌లు ఆడేవాడు. ఆ తర్వాత జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ కూడా ఇలాంటి క్రికెటే ఆడారు. కానీ బుమ్రా రాకతో పరిస్థితి మారిపోయింది. అతడి ప్రదర్శన దృష్ట్యా.. బీసీసీఐ అతడిపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. పనిభారం దృష్ట్యా పరిమిత సంఖ్యలోనే అతడిని మ్యాచ్‌లు ఆడిస్తూ వస్తోంది. దీంతో బుమ్రా గైర్హాజరీలో పేస్ దళాన్ని నడిపించే వ్యక్తి జట్టుకు అవసరమయ్యాడు. అలాంటి సమయంలో నేనున్నా అంటూ ముందుకొచ్చాడు సిరాజ్. అప్పటి నుంచి బిజీగా మారిపోయాడు. 2023 జనవరి నుంచి సిరాజ్ టెస్టులు, వన్డేలు, టీ20లు, ఐపీఎల్‌లో కలిపి 1,231 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఈ వ్యవధిలో ఇన్ని ఓవర్లు వేసిన ఏకైక ఫాస్ట్ బౌలర్ అతడే. ముఖ్యంగా సిరాజ్ టెస్టుల్లో కీలక పేసర్‌గా మారిపోయాడు. ఏకంగా 30 మ్యాచ్‌లలో 744 ఓవర్లు వేశాడు. అంటే దాదాపు ప్రతి టెస్టులో 25 ఓవర్లు వేశాడన్నమాట. మరో మాటలో చెప్పాలంటే, ఫాస్ట్ బౌలర్లపై అత్యధిక శారీరక శ్రమను పెట్టే ఫార్మాట్‌లోనే సిరాజ్ మొత్తం పనిభారంలో 60 శాతం ఉంది. అందుకే వైట్ బాల్ క్రికెట్‌లో సిరాజ్ అవసరం లేదనిపిస్తున్నా.. రెడ్ బాల్ క్రికెట్‌లో మాత్రం తప్పనిసరిగా ఎంపిక చేయాల్సిన పరిస్థితి కల్పించాడు. 2023 నుంచి భారత్ 33 టెస్టులు ఆడగా, సిరాజ్ వాటిలో 30 టెస్టుల్లో ప్రాతినిధ్యం వహించాడు. ఇదే సమయంలో బుమ్రా.. కేవలం మూడింట రెండు వంతుల టెస్టులు ఆడాడు. 2025లో భారత్ ఇంగ్లాండ్‌లో పర్యటించినప్పుడు, సిరాజ్ ఐదు టెస్టుల్లోనూ ఆడిన ఏకైక భారత సీమర్‌గా నిలిచాడు. 185 ఓవర్లు బౌలింగ్ చేసి జట్టు తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ముందున్న కఠిన సీజన్, వన్డే ప్రపంచకప్, టెస్టుల్లో సిరాజ్ అవసరాన్ని గుర్తించే సెలక్టర్లు ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20ల నుంచి సిరాజ్‌కు విశ్రాంతి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సీజన్‌లో భారత్ 17 వన్డేలు, 10 టెస్టులు ఆడాల్సి ఉంది. వన్డే ప్రపంచకప్ 2027 దృష్ట్యా.. బీసీసీఐ బుమ్రాతో పాటు.. సిరాజ్ పనిభారాన్ని కూడా ఇకపై పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం సిరాజ్ ఫిట్‌గా ఉన్నాడు, పనిభారం అనే పదం అతడికి అవసరం లేదు. కానీ సిరాజ్ మ్యాచ్ ఆడని పరిస్థితి తలెత్తకూడదనే ఉద్దేశంలో సెలక్టర్లు ఆచీతూచీ అడుగులు వేస్తున్నారు!





# అంతర్జాతీయ క్రికెట్‌కు కేన్ విలియమ్సన్ వీడ్కోలు!

న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ బ్యాటర్, మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ అంతర్జాతీయ క్రికెట్‌కు తక్షణమే వర్తించేలా రిటైర్మెంట్ ప్రకటించాడు. తన 16 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో 378 మ్యాచ్‌లు ఆడిన కేన్.. 48 సెంచరీలతో 19,346 పరుగులు సాధించాడు. అతడి సారథ్యంలోనే న్యూజిలాండ్ 2021లో తొలి ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గదను ముద్దాడింది. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ మధ్యలోనే ఈ 35 ఏళ్ల క్లాసిక్ ప్లేయర్ వీడ్కోలు పలకడం క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది.న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. 35 ఏళ్ల కేన్ విలియమ్సన్.. న్యూజిలాండ్ తరఫున 110 టెస్టులు, 175 వన్డేలు, 93 టీ20లు ఆడాడు. తన 16 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌లో 19 వేలకుపైగా పరుగులు సాధించాడు. ఇందులో 48 సెంచరీలు, ఆరు డబుల్ సెంచరీలు ఉన్నాయి. కివీస్ తరఫున అత్యుత్తమ క్రికెటర్‌గా పేరు పొందిన విలియమ్సన్ అన్ని ఫార్మాట్లకు గుడ్‌బై చెప్పినట్లు న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు శుక్రవారం (జూన్ 12, 2026) అధికారిక ప్రకటన విడుదల చేసింది. 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన కేన్ విలియమన్స్ గతేడాది అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా వన్డే, టెస్ట్ ఫార్మాట్‌లకు సైతం వీడ్కోలు పలికాడు. “రిటైర్మెంట్ గురించి కొంతకాలంగా ఆలోచిస్తున్నా. అయితే నా వీడ్కోలుకు ఇదే సరైన సమయం అనిపించింది. 16 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో మధురానుభూతులు ఉన్నాయి. కివీస్‌కు ఐసీసీ మేజర్ టోర్నీ లేదనే భావన మాలో బలంగా ఉండిపోయింది. కానీ 2021లో ఐసీసీ టెస్టు చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడం ద్వారా మా ఖాతాలోనూ ఒక ఐసీసీ టైటిల్ వచ్చి చేరినట్లయింది. న్యూజిలాండ్ తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడడం నా అదృష్టంగా భావిస్తున్నా. అన్నీ ఆలోచించే రిటైర్మెంట్‌పై నిర్ణయం తీసుకున్నా” అని కేన్ విలియమ్సన్ తన రిటైర్మెంట్ ప్రకటనలో రాసుకొచ్చాడు. కాగా కేన్ విలియమ్సన్ ఆటగాడిగా మాత్రమే కాకుండా సారథిగా కూడా తనదైన ముద్ర వేశాడు. 2016 నుంచి 2024 వరకు అంటే దాదాపు 8 ఏళ్ల పాటు న్యూజిలాండ్ జట్టుకు సారథ్యం వహించాడు. తన కెప్టెన్సీలో రెండుసార్లు ఐసీసీ వరల్డ్ కప్ ఫైనల్స్‌కు కివీస్‌ను చేర్చాడు. 2019 ప్రపంచకప్, 2021 టీ20 ప్రపంచకప్‌లో అతడు ఈ ఫీట్ సాధించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ గదను అందించాడు. ఇక కేన్ విలియమ్సన్ తన కెరీర్‌లో 110 టెస్టులాడి 9,515 పరుగులు, 175 వన్డేల్లో 7,256 పరుగులు, 93 టీ20ల్లో 2,575 పరుగులు పరుగులు చేశాడు. 40 టెస్టులు, 91 వన్డేలు, 75 టీ20ల్లో న్యూజిలాండ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ప్రస్తుతం న్యూజిలాండ్ జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా తొలి టెస్టు లార్డ్స్‌లో జరిగింది. కేన్ విలియమ్సన్ కెరీర్‌లో ఇదే చివరి అంతర్జాతీయ మ్యాచ్ కావడం గమనార్హం.

# జట్టులోకి యశస్వి జైస్వాల్..

అఫ్గానిస్థాన్‌తో మూడు వన్డేల సిరీస్‌కు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దూరమయ్యాడు. తొడ కండరాల గాయంతో చివరి నిమిషంలో ఈ సిరీస్‌కు అందుబాటులో లేకుండా పోయిన సంగతి తెలిసిందే. దాంతో అతని స్థానంలో యశస్వి జైస్వాల్‌ను సెలెక్టర్లు జట్టులోకి తీసుకున్నారు. అయితే విరాట్ కోహ్లీ స్థానంలో దేవుడి బిడ్డ అయిన ఇషాన్ కిషన్ బరిలోకి దిగుతాడని, యశస్వి జైస్వాల్‌కు తుది జట్టులో అవకాశం దక్కదని మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాష్ చోప్రా అన్నాడు.శనివారం ధర్మశాల వేదికగా జరిగే తొలి వన్డేతో ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. టీమిండియా తుది జట్టు ఎంపికపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఆకాశ్ చోప్రా..ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కోహ్లీ స్థానంలో యశస్వి జైస్వాల్‌ను ఎంపిక చేసినా.. తుది జట్టులో ఇషాన్ కిషన్‌ను ఆడించాలని



ఆకాష్ చోప్రా అభిప్రాయపడ్డాడు. ప్ర 'టీమిండియాలో ఇషాన్ కిషన్ దేవుడి బిడ్డ. అనుకోకుండా అవకాశం వచ్చిన ప్రతీసారి అతను సత్తా చాటాడు. వన్డే సిరీస్‌లో అతను గనుక మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తే కచ్చితంగా పరుగులు చేస్తాడు. ప్రస్తుతం అతను అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.'అని ఆకాష్ చోప్రా చెప్పుకొచ్చాడు. బీసీసీఐ కాంట్రాక్ట్ కోల్పోయి భారత జట్టుకు దూరమైన ఇషాన్ కిషన్ అనూహ్యంగా రీఎంట్రీ ఇచ్చాడు. కెప్టెన్‌గా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్‌కు తొలి టైటిల్ అందించాడు. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ 2026లో సత్తా చాటాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ చెలరేగాడు. మరోవైపు రిషభ్ పంత్ ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతుండగా.. ఇషాన్ కిషన్ మాత్రం రీఎంట్రీలో సత్తా చాటుతున్నాడు. ఇప్పటి వరకు 27 వన్డేలు ఆడిన ఇషాన్ కిషన్ 42.40 సగటుతో 933 పరుగులు చేశాడు. బంగ్లాదేశ్‌పై అతను చేసిన 210 పరుగులే అతని అత్యధిక స్కోర్. ఆకాష్ చోప్రా భారత తుది జట్టు(అంచనా): రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్.

## భారత అండర్-19 టీంలోకి జూనియర్ ద్రావిడ్

ఇండియన్ క్రికెట్‌లో లెజెండ్ క్రికెటర్ల లిస్టులో ఉన్న టీమ్ ఇండియా స్టార్ బ్యాట్స్‌మెన్, 'ది వాల్' రాహుల్ ద్రవిడ్ తన క్రికెట్ ఆటను తిరిగి ప్రారంభిస్తుండగానే అతని ఇద్దరు కుమారులు అన్వయ్, సమిత్ కూడా క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్నారు. ఇది ఒక



విధంగా ద్రవిడ్ కుటుంబానికి శుభవార్తనే చెప్పాలి. రాహుల్ ద్రావిడ్ పెద్ద కుమారుడు సమిత్ తర్వాత ఇప్పుడు అతని చిన్న కుమారుడు అన్వయ్ కూడా తండ్రి అడుగుజాడల్లో నడిచాడు. తండ్రిలాగే ఈ లిటిల్ స్టార్ క్రికెటర్ కూడా వికెట్ కీపర్-బ్యాటర్ బాధ్యతను స్వీకరించాడు. మైదానంలో తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నాడు.రాబోయే శ్రీలంక పర్యటన కోసం బీసీసీఐ జూనియర్ క్రికెట్ కమిటీ అండర్-19 జట్టును ప్రకటించింది. జూలై 4 నుంచి ప్రారంభమయ్యే శ్రీలంక పర్యటనకు భారత అండర్-19 జట్టులో అన్వయ్ ద్రవిడ్ ఎంపికయ్యాడు. ఇది ఒకరకంగా ద్రావిడ్‌కి చాలా గర్వకారణమైన విషయమనే చెప్పాలి. రాహుల్ ద్రవిడ్ పెద్ద కుమారుడు సమిత్ ద్రవిడ్ ఫాస్ట్ బౌలింగ్ ఆల్-రౌండర్ కాగా అతని చిన్న కుమారుడు అన్వయ్ ద్రవిడ్ వికెట్ కీపర్-బ్యాటర్. అన్వయ్ భారత అండర్-19 జట్టుకు ఎంపికైన తర్వాత వీరిద్దరూ భారత అండర్-19 జట్లకు ఎంపికయ్యారు. ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో గాయం కారణంగా 2024లో అవకాశం కోల్పోయిన సమిత్ స్థానంలో ఇప్పుడు శ్రీలంకతో వన్డే సిరీస్ కోసం భారత అండర్-19 జట్టుకు అన్వే ద్రవిడ్ ఎంపికయ్యాడు. తన తండ్రిలాగే ఇతను కూడా వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్‌గా ఆడతాడు. 17 ఏళ్ల అన్వయ్ ద్రవిడ్ గత వినూ మంకడ్ ట్రోఫీలో కర్ణాటక అండర్-19 జట్టును క్వార్టర్ ఫైనల్స్‌కు నడిపించాడు. ఈ టోర్నమెంట్‌లో అతను ఆరు మ్యాచ్‌లలో మొత్తం 220 పరుగులు చేయగా, అతని అత్యధిక స్కోరు 82 నాటౌట్.


# జట్టులోకి యశస్వి జైస్వాల్..

అఫ్గానిస్థాన్‌తో మూడు వన్డేల సిరీస్‌కు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దూరమయ్యాడు. తొడ కండరాల గాయంతో చివరి నిమిషంలో ఈ సిరీస్‌కు అందుబాటులో లేకుండా పోయిన సంగతి తెలిసిందే. దాంతో అతని స్థానంలో యశస్వి జైస్వాల్‌ను సెలెక్టర్లు జట్టులోకి తీసుకున్నారు. అయితే విరాట్ కోహ్లీ స్థానంలో దేవుడి బిడ్డ అయిన ఇషాన్ కిషన్ బరిలోకి దిగుతాడని, యశస్వి





జైస్వాల్‌కు తుది జట్టులో అవకాశం దక్కదని మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాష్ చోప్రా అన్నాడు.శనివారం ధర్మశాల వేదికగా జరిగే తొలి వన్డేతో ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. టీమిండియా తుది జట్టు ఎంపికపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఆకాశ్ చోప్రా..ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కోహ్లీ స్థానంలో యశస్వి జైస్వాల్‌ను ఎంపిక చేసినా.. తుది జట్టులో ఇషాన్ కిషన్‌ను ఆడించాలని ఆకాష్ చోప్రా అభిప్రాయపడ్డాడు. ప్ర 'టీమిండియాలో ఇషాన్ కిషన్ దేవుడి బిడ్డ. అనుకోకుండా అవకాశం వచ్చిన ప్రతీసారి అతను సత్తా చాటాడు. వన్డే సిరీస్‌లో అతను గనుక మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తే కచ్చితంగా పరుగులు చేస్తాడు. ప్రస్తుతం అతను అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.'అని ఆకాష్ చోప్రా చెప్పుకొచ్చాడు. బీసీసీఐ కాంట్రాక్ట్ కోల్పోయి భారత జట్టుకు దూరమైన ఇషాన్ కిషన్ అనూహ్యంగా రీఎంట్రీ ఇచ్చాడు. కెప్టెన్‌గా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్‌కు తొలి టైటిల్ అందించాడు. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ 2026లో సత్తా చాటాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ చెలరేగాడు. మరోవైపు రిషభ్ పంత్ ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతుండగా.. ఇషాన్ కిషన్ మాత్రం రీఎంట్రీలో సత్తా చాటుతున్నాడు. ఇప్పటి వరకు 27 వన్డేలు ఆడిన ఇషాన్ కిషన్ 42.40 సగటుతో 933 పరుగులు చేశాడు. బంగ్లాదేశ్‌పై అతను చేసిన 210 పరుగులే అతని అత్యధిక స్కోర్. ఆకాష్ చోప్రా భారత తుది జట్టు(అంచనా): రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్.


# సచిన్ రికార్డు బద్దలు కొట్టిన వైభవ్

ఇండియా క్రికెట్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ పేరే వినిపిస్తోంది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ టి20 టూర్‌కు సెలెక్ట్ అయి ఆల్రెడీ సచిన్ టెండూల్కర్



రికార్డును బ్రేక్ చేసిన ఈ యంగ్ సెన్సేషన్ సీనియర్ టీమ్ డెబ్యూ కోసం ఫ్యాన్స్ ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇతను శ్రీలంకలో ఇండియా ఏ టీమ్ తరఫున ట్రయాంగులర్ సిరీస్ ఆడుతున్నాడు. అయితే ఈ నెల చివర్లో జరగబోయే ఐర్లాండ్ సిరీస్‌కు అక్కడ జరుగుతున్న కమ్యూనిటీ అల్లర్లు, గొడవలు ఒక పెద్ద థ్రెట్‌గా మారాయి. ఐర్లాండ్‌లో పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో లిస్‌బర్న్‌లో జరగాల్సిన ఇంటర్-ప్రొవిన్షియల్ టి20 ఫెస్టివల్‌ను ఇప్పటికే క్యాన్సిల్ చేశారు. ఈ ఆదివారం జరగబోయే ఐరిష్ సీనియర్ కప్, నేషనల్ కప్ మ్యాచ్‌ల నిర్వహణపై రాబోయే 48 గంటల్లో డెసిషన్ తీసుకుంటామని క్రికెట్ ఐర్లాండ్ బోర్డు తెలిపింది.

ప్లేయర్స్, కోచ్‌లు, సపోర్టర్ల సేఫ్టీ తమకు అత్యంత ముఖ్యమని, లోకల్ అథారిటీస్‌తో నిరంతరం కాంటాక్ట్‌లో ఉన్నామని బోర్డు చెప్పింది. ఒకవేళ అక్కడ పరిస్థితులు కంట్రోల్‌లోకి రాకపోతే ఇండియా, ఐర్లాండ్ సిరీస్ కూడా రద్దయ్యే ప్రమాదం ఉంది. ఈ ఇష్యూను బీసీసీఐ కూడా క్లోజ్‌గా మానిటర్ చేస్తోందని, బెల్‌ఫాస్ట్‌లో గొడవలు తగ్గకపోతే మ్యాచ్‌లను వేరే వెన్యూకు షిఫ్ట్ చేసే ఛాన్స్ ఉందని సమ్మాచారం. ఐపిఎల్ 2026 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతూ సిక్సర్ల వర్షం కురిపించిన వైభవ్ సూర్యవంశీ, ఇప్పుడు ఇండియా ఏ టీమ్ తరఫున వన్డే ఫార్మాట్‌లో మాత్రం క్లాస్ అప్రోచ్ చూపిస్తున్నాడు. గురువారం ఆఫ్ఘనిస్తాన్ ఏ టీమ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ 22 బంతుల్లో 44 రన్స్ చేసి అవుట్ అయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను ఒక్క సిక్స్ కూడా కొట్టకుండా కేవలం గ్రౌండ్ షాట్స్ ఆడటం విశేషం. ఐపిఎల్ తరహాలో కాకుండా వన్డే ఫార్మాట్‌కు తగ్గట్లు చాలా మెచ్యూర్డ్‌గా బ్యాటింగ్ చేశాడు. అయితే వైభవ్ ఒంటరి పోరాటం చేసినప్పటికీ ఈ మ్యాచ్‌లో ఇండియా ఏ జట్టు ఆఫ్ఘనిస్తాన్ ఏ చేతిలో ఓడిపోయింది. ఈ అల్లర్ల సమస్య కనుక సాల్వ్ అయితే ఐర్లాండ్ గడ్డపై వైభవ్ సూర్యవంశీ హిస్టరీ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. అతి చిన్న వయసులోనే టీమిండియా క్యాప్ అందుకోబోతున్న ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ పర్ఫార్మెన్స్ ఎలా ఉంటుందో చూడాలని మేనేజ్‌మెంట్ కూడా ఆశగా ఉంది. కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ఈ యంగ్ టాలెంట్‌ను ఇంటర్నేషనల్ లెవెల్లో టెస్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు.



## భారతీయ అభిమానులకు గుడ్ న్యూస్.. జూలై 30న ప్రేక్షకుల ముందుకు రానున్న 'స్పైడర్-మ్యాన్: బ్రాండ్ న్యూ డే'

ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హాలీవుడ్ సూపర్ హీరో చిత్రం 'స్పైడర్-మ్యాన్: బ్రాండ్ న్యూ డే' భారతీయ అభిమానులకు ఒక రోజు ముందుగానే థియేటర్లలో సందడి చేయనుంది. మొదట ప్రకటించిన తేదీ కంటే ఒక రోజు ముందుగా, ఈ చిత్రం జూలై 30, 2026న భారతదేశంలో విడుదల కానుంది. సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. అలాగే, భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా అడ్వాన్స్ టికెట్ బుకింగ్స్ జూన్ 17 నుంచి ప్రారంభం కానున్నాయి. విడుదలైన ట్రైలర్ ఇప్పటికే చరిత్ర సృష్టిస్తూ 1 బిలియన్ వ్యూస్‌ను దాటిన తొలి సినిమా ట్రైలర్‌గా రికార్డు నమోదు చేయడం విశేషం.
దాదాపు ఐదేళ్ల తర్వాత టామ్ హాలండ్ మరోసారి స్పైడర్-మ్యాన్ పాత్రలో ప్రేక్షకులను అలరించనున్నారు. 'స్పైడర్-మ్యాన్: నో వే హోమ్' సంఘటనల తర్వాత నాలుగేళ్లు గడిచిన నేపథ్యంలో, తనకు అత్యంత ప్రియమైన వారందరి జ్ఞాపకాల నుంచి తాను స్వచ్ఛందంగా మాయమైన పీటర్ పార్కర్ జీవితాన్ని ఈ చిత్రం ఆవిష్కరించనుంది.
న్యూయార్క్ నగరాన్ని కాపాడేందుకు పూర్తిగా స్పైడర్-మ్యాన్‌గా మారిన అతడు ఎదుర్కొనే సరికొత్త సవాళ్లు, శక్తివంతమైన శత్రువులతో పోరాటం కథలో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. డెస్టిన్ డేనియల్ క్రెటన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో టామ్ హాలండ్‌తో పాటు జెండయా, జేకబ్ బటలాన్, జాన్ బెర్న్థల్, సాడీ సింక్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో 2డీ, 3డీ మరియు అన్ని ప్రీమియం ఫార్మాట్లలో విడుదల కానుంది.



## సుహాస్, సూరి ప్రధాన పాత్రల్లో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ నిర్మించిన 'మండాడి' .. సెప్టెంబర్ 4న గ్రాండ్ రిలీజ్

సుహాస్, సూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మండాడి'. ఇప్పటికే ఫస్ట్ లుక్ పోస్టర్లు, టైటిల్ పోస్టర్లతో బజ్ క్రియేట్ చేశారు. ఈ సినిమాపై అటు కోలీవుడ్‌లోనూ, ఇటు టాలీవుడ్‌లోనూ అంచనాలు అమాంతం పెరిగాయి. తీరప్రాంతం, మత్స్యకారుల నేపథ్యంలో సాగే ఈ మూవీలో సూరి, సుహాస్ ఇద్దరూ కూడా రా అండ్ రస్టిక్ లుక్‌లో కనిపిస్తారు. ఇక ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాని ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ నిర్మిస్తోంది. మదిమారన్ పుగళేంది తెరకెక్కిస్తున్న ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ ఆల్రెడీ పూర్తయింది. రియల్



లొకేషన్స్‌లో ఎంతో శ్రమించి ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలు, ఎమోషనల్ సీన్స్, ఒళ్లుగగుర్పొడిచే సెయిల్‌బోట్ రేస్ సీక్వెన్స్‌ను షూట్ చేశారు. దాదాపు 80 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ సినిమాని సెప్టెంబర్ 4న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మేరకు రిలీజ్ డేట్ పోస్టర్‌ను తాజాగా రివీల్ చేశారు. ఈ రిలీజ్ డేట్ పోస్టర్‌లో సుహాస్, సూరి ఎదురెదురుగా నిల్చుని కనిపిస్తున్నారు. ఈ మూవీలో ఈ ఇద్దరి మధ్య వచ్చే సీన్స్ ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకునేలా ఉండబోతోన్నాయని సమాచారం. ఈ మూవీలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటించగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ కీలక పాత్రలను పోషించారు. ఈ చిత్రానికి సంగీతాన్ని జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించగా, ఎస్.ఆర్. కథిర్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు. ప్రొడక్షన్ డిజైన్‌ను డి.ఆర్.కె. కిరణ్, ఎడిటింగ్‌ను ప్రదీప్ ఇ. రాఘవ్, యాక్షన్ సన్నివేశాలకు పీటర్ హెయిన్, దిలీప్ సుబ్బురాయన్, మహేష్ మాథ్యూ కంపోజ్ చేశారు. చిత్ర బృందం ఎడిటింగ్, సౌండ్ డిజైన్, విజువల్ ఎఫెక్ట్స్, సంగీతం వంటి పోస్ట్-ప్రొడక్షన్ పనులతో బిజీగా ఉంది. క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించారు. సూరి, సుహాస్ మార్కెట్‌ను, వారి స్థాయిని పెంచేలా ఈ సినిమా ఉంటుంది. ఇక ముందు మరిన్ని ప్రమోషనల్ అప్డేట్‌లతో 'మండాడి'పై అంచనాలు పెంచనున్నారు. సెప్టెంబర్ 4న తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

### పూరీ మార్క్...స్లమ్ డాగ్ టీజర్

డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'స్లమ్‌డాగ్ -33 టెంపుల్ రోడ్' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేసింది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ రాగా, తాజాగా చిత్రయూనిట్ ఈ టీజర్ వెనుక ఉన్న కష్టాన్ని, షూటింగ్ ఆసక్తికర విశేషాలను చూపిస్తూ ఒక పవర్‌ఫుల్ 'టీజర్ మేకింగ్ వీడియో'ను విడుదల చేసింది. ఈ మేకింగ్ వీడియోలో దర్శకుడు పూరి జగన్నాథ్ తనదైన మార్క్ స్టైల్‌లో సీన్లను ఎంత అద్భుతంగా డిజైన్ చేశారో స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా విజయ్ సేతుపతి ఒక యాచకుడి పాత్రలో విలక్షణమైన గెటప్, విభిన్నమైన డైలాగ్ డెలివరీ, మరియు యాక్షన్ సీక్వెన్స్ కోసం పడిన శ్రమ ఈ వీడియోలో ప్రధాన హైలైట్‌గా నిలిచింది. ఈ చిత్రం సమాజంలో మనం చూసే యాచకుల వెనుక ఉండే కొన్ని నిజమైన సంఘటనలు మరియు బలమైన ఎమోషన్స్ ఆధారంగా తెరకెక్కుతోందని పూరి జగన్నాథ్ వివరించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ నటి టబు ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తుండగా, హీరోయిన్‌గా సంయుక్త.. కన్నడ నటుడు దునియా విజయ్ విలన్ రోల్‌లో కనిపించ బోతున్నారు.

## టి. గోపీచంద్, వి వెంకట్, విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి 70mm ఎంటర్‌టైన్‌మెంట్స్ మూవీ పవర్ ఫుల్ టైటిల్ 'సింగ'- మాస్ అప్పీలింగ్ గూస్ బంప్స్ టైటిల్ ప్రోమో రిలీజ్

టి. గోపీచంద్ ప్రతిష్టాత్మక యాక్షన్ ఎంటర్‌టైనర్ 'సింగ'తో అలరించబోతున్నారు. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ వి వెంకట్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్నారు. విభిన్నమైన కథలను ప్రేక్షకులకు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన ఈ నిర్మాణ సంస్థ ఈ భారీ ప్రాజెక్ట్‌తో ముందుకొస్తోంది. గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ సినిమా టైటిల్‌తో పాటు ఆయన లుక్‌ను కూడా రివీల్ చేశారు. పక్షుల కిలకిలారావాలతో ప్రారంభమయ్యే ఈ టైటిల్ గ్లింప్స్ ప్రేక్షకులను దట్టమైన అడవి మధ్యలోకి తీసుకెళ్తుంది. ట్రైబల్ నేపథ్య సంగీతం ఆసక్తిని మరింత పెంచుతుంది. చీకటిలో మెరుస్తున్న రెండు కళ్లను చూస్తే మొదట అడవిలో సంచరిస్తున్న పాంథర్ అనిపిస్తుంది. అయితే వెంటనే గోపీచంద్‌ను రివీల్ చేస్తూ మేకర్స్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. కళ్లలో ఆగ్రహం, చేతిలో గొడ్డలి, ప్రతీకారంతో రగిలిపోతున్న పాంథర్‌లా కనిపిస్తూ పవర్ ఫుల్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. తర్వాత 'సింగ' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను రివీల్ చేశారు. టైటిల్ డిజైన్ కూడా ఎంతో ఆకట్టుకునేలా ఉంది. టైటిల్ టీజర్ మాస్ ప్రేక్షకులను ఆకట్టుకునే అన్ని అంశాలతో రూపొందింది. గడ్డం, మీసం, చెవిపోగు, రక్తం, చెమటతో కనిపించే రగ్డ్ అవతార్‌లో గోపీచంద్ అదరగొట్టారు. అభిమానులకు ఇది పర్ఫెక్ట్ బర్త్‌డే ట్రీట్‌గా నిలిచింది. ఫైట్ మాస్టర్‌గా సక్సెస్ అందుకున్న వెంకట్ దర్శకుడిగా హీరోను ఎంత పవర్‌ఫుల్ మాస్ అవతార్‌లో చూపించాలో ఈ గ్లింప్స్‌తోనే నిరూపించారు. గోపీచంద్ ట్రాన్స్‌ఫర్మేషన్ నెక్స్ట్



లెవెల్‌లో ఉంది. డివోపీ షామ్‌దత్, హీరో పాత్రను బిల్డ్‌అప్ చేసి రివీల్ చేసిన తీరు ఆకట్టుకుంది. మరోవైపు సామ్ సిఎస్ అందించిన ట్రైబల్ నేపథ్య సంగీతం, రియలిస్టిక్ సౌండ్ డిజైన్ ఎనర్జీతో కట్టిపడేసింది. యాక్షన్, ఎమోషన్, డ్రామా కలగలిపిన పవర్ ఫుల్ కథతో ఈ చిత్రం రూపొందుతోంది. గోపీచంద్‌ను కొత్త కోణంలో చూపించేలా వెంకట్ ఒక గ్రిప్పింగ్ నేరేటివ్‌ను సిద్ధం చేశారు. యాక్షన్ డైరెక్టర్ నుంచి దర్శకుడిగా ఆయన చేస్తున్న ఈ ప్రయాణంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మలయాళ నటి అనార్కలి నజర్ కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రంతో ఆమె తెలుగు సినీ పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు షామ్‌దత్ ISC సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సామ్ సిఎస్ సంగీతం సమకూరుస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. రామకృష్ణ-మోనికా ప్రొడక్షన్ డిజైన్‌ను పర్యవేక్షిస్తుండగా, సచిన్ సుధాకరన్-హరిహరన్ సౌండ్ డిజైన్ బాధ్యతలు చేపట్టారు. 'సింగ' చిత్రంతో 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ మరోసారి నాణ్యమైన కథల పట్ల తమ నిబద్ధతను చాటుతోంది. అత్యున్నత నిర్మాణ విలువలు, భారీ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా తెరకెక్కిస్తూ ప్రేక్షకులకు అద్భుతమైన సినీ అనుభూతిని అందించేందుకు మేకర్స్ ఎలాంటి రాజీ పడకుండా ముందుకు సాగుతున్నారు.

## మాటే పాటయితే..సింగీతం తరహా మూవీ

### సింగ్ గీతంతో కొత్తగా ఆలోచించిన దర్శకుడు

94ఏండ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన ఫాంటసీ కామెడీ మ్యూజికల్ ఫిల్మ్ 'సింగ్ గీతం'. మాటల్లేకుండా 'పుష్పక విమానం' వంటి గొప్ప క్లాసిక్‌ని తెరకెక్కించిన సింగీతం.. 'మాటలే పాటలైతే' అని కాన్సెప్ట్‌తో ఈ సినిమా రూపొందించారని తెలియగానే, ప్రేక్షకుల్లో ఈ సినిమాపై ఆసక్తి మొదలైంది. పైగా ప్రతిష్టాత్మక వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మించడం, సింగీతం విజన్‌కి నాగ్ అశ్విన్ మేకింగ్ తోడవ్వడంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. కథలోకి వెళితే..ప్పుడే జైలు నుంచి విడుదలైన ప్రతాప్(ఆయాన్) తన తండ్రి తన పేరు రాసిన ఆస్తిని దక్కించుకునేందుకు అగ్రిమెంట్ పేపర్లను తీసుకొని కుబేరపురం గ్రామానికి వెళ్తాడు. అదో మిస్టీరియస్ విలేజ్. అక్కడ ఓ కొండ ఉంటుంది. ఆ కొండలో కుబేరుడి గుహ కూడా ఉంటుంది. ఆ ప్రాంత జనం కుబేరుడ్ని పూజిస్తుంటారు. ఎడారిని తలపించేలా ఉన్న ఆ ఊరిలో ఒకేఒక భారీ వృక్షం ఉంటుంది. ఆ చెట్టంటే ప్రాణం ఇచ్చే గౌరీ(అహల్య)ని కలుసుకుంటాడు ప్రతాప్. ఆమె ద్వారా సెల్ఫిష్ మైనింగ్ బిజినెస్ విమెన్ రేణు(షాలిని)ని కలుస్తాడు. ఆ ప్రాంతమంతా బంగారు గని అని రేణు మాటల ద్వారా తనకు అర్థమవుతుంది. రేణు, ఆమె తండ్రి(బెనర్జీ) ఇద్దరూ కలిసి తన పేరున్న స్థలంలో కూడా మైనింగ్ జరిపి, అక్కడున్న బంగారాన్ని కూడా దోచుకోవాలని చూస్తున్నారనే విషయం ప్రతాప్‌కి తెలుస్తుంది. ఉన్నట్టుండి భాగస్తుడైన ప్రతాప్ రావడంతో, చేసేది లేక రేణు, రేణు తండ్రి తమ వ్యాపారంలో ప్రతాప్‌ని కూడా




భాగస్తుడిగా చేర్చుకుంటారు. అప్పటికే ఆ ప్రాంతం అంతా మైనింగ్ జరిపేసి ఉంటుంది. ఒక్క వృక్షం ఉన్న ప్లేస్‌లో మాత్రం మైనింగ్ జరిగి ఉండదు. దాంతో అక్కడ మైనింగ్ చేద్దామని ప్రతాప్ సూచించడంతో, అహల్య వద్దని వారిస్తున్నా, ఆ భారీ వృక్షాన్ని కూలగొడతారు. దీంతో గౌరీ తీవ్ర మనస్తానికి గురవుతుంది. ఆ బాధలోనే అనుకోకుండా కుబేర గుహలోకి వెళ్తుంది. ఊహించని విధంగా ఆ ఊరి జనమందరికీ మాట కాస్తా పాటై కూర్చుంటుంది. అందరూ నిజాలు చెప్పేస్తుంటారు. మాటను పాటలా పాడుతూ అంతా విచిత్రంగా, విడ్డూరంగా ఫీలవుతుంటారు? ఆ జనానికి మళ్లీ మాట ఎలా వచ్చింది? కుబేరుడి శాపం వల్ల ఆ ప్రాంతంలో ఎలాంటి పరిణామాలు తలెత్తాయి? అనేది మిగతా కథ. సింగీతం శ్రీనివాసరావు అంటేనే ఓ ప్రయోగశాల. మాటే పాటైతే అంటూ మరో కొత్త ప్రయోగానికి తెర లేపుతూ చేసిన ప్రయత్నమే ఈ సినిమా. ఇది అన్ని సినిమాల్లాంటి సినిమా కాదు. నాగ్ అశ్విన్ చెప్పినట్టు ఇలాంటి సినిమాను ప్రపంచం నిజంగానే చూడలేదు. అది నిజంగా వందశాతం నిజం. అసలు ఇలాంటి ఆలోచన రావడమే నిజంగా గొప్ప విషయం. ఈ విభిన్నమైన కథ ద్వారా చాలా గొప్ప విషయాలను స్పృశించారు సింగీతం. పచ్చని చెట్టు బంగారం కంటే మిన్న అనే సందేశం ఈ సినిమాతో ఆయనిచ్చారు. పర్యావరణం గొప్పతనాన్ని తెలిపేలా ఈ సినిమా తీశారు. సింగీతం విజన్‌ని, తెరపైకి తెచ్చేందుకు నాగ్ అశ్విన్ పడిన కష్టం అణువణువునా కనిపించింది. ఈ ప్రయోగం జనానికి ఎక్కితే, ఇది కచ్చితంగా మరో గొప్ప ప్రయత్నం అవుతుందని చెప్పక తప్పదు. . ప్రయోగాత్మక చిత్రాలు ఇష్టపడే వాళ్లకు 'సింగ్ గీతం' కచ్చితంగా కొత్త అనుభూతిని ఇస్తుంది.

## #VenkyAnil5 #NkrAR2 కు సంచలన సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ మ్యూజిక్

### నవ్వులు పంచిన స్పెషల్ అనౌన్స్‌మెంట్ వీడియో

విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్, బ్లాక్‌బస్టర్ హిట్ మెషీన్ అనిల్ రావిపూడి భారీ ఫెస్టివల్ ఎంటర్‌టైనర్ #VenkyAnil5/ #NKRAR2 తో అలరించబోతున్నారు. విజయవంతమైన నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన సమర్పణలో, జీ స్టూడియోస్ సహనిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం 2027 సంక్రాంతికి గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థలు కలిసి రూపొందిస్తున్న ఈ భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. దక్షిణ భారత సినీ పరిశ్రమలో అగ్ర సంగీత దర్శకుల్లో ఒకరైన జీవీ ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. సంగీత దర్శకుడిగా, నటుడిగా బహుముఖ ప్రజ్ఞతో రాణిస్తున్న జీవీ ప్రకాష్ ప్రస్తుతం ఇండస్ట్రీలో అత్యంత బిజీ టాలెంట్స్‌లో ఒకరు. ఆయన ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన విషయాన్ని ప్రత్యేకంగా, వినోదాత్మకంగా ప్రకటిస్తూ మేకర్స్ అనిల్ రావిపూడి స్టైల్‌లో ఓ ఫన్‌ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఈ ప్రమోలో దిగ్గజ దర్శకుడు జంధ్యాల క్లాసిక్ చిత్రం 'ఆహా నా పెళ్లంట'లోని ఐకానిక్ సన్నివేశానికి నివాళిగా, పాత్రలను మెడ వరకు ఇసుకలో పాతిపెట్టిన సన్నివేశాన్ని రీక్రియేట్ చేశారు. సరదా ట్విస్ట్‌గా జీవీ ప్రకాష్ కుమార్ కూడా అదే పరిస్థితిలో కనిపిస్తారు. అప్పుడు అనిల్ రావిపూడి వచ్చి, సినిమా పండుగ వాతావరణానికి తగ్గట్టుగా చార్ట్‌బస్టర్ ట్యూన్స్ కావాలని అడగడం నవ్వులు పూయిస్తుంది. ఈ వీడియో ద్వారా ప్రముఖ గేయరచయిత అనంత శ్రీరామ్ కూడా ఈ చిత్ర బృందంలో భాగమని అధికారికంగా ప్రకటించారు. ఈ క్రియేటివ్ అనౌన్స్‌మెంట్‌తో మరోసారి అనిల్ రావిపూడి తన సినిమాల్లోనే కాదు, ప్రమోషన్స్‌లో కూడా ఫన్ టచ్ ఎంత బలంగా ఉంటుందో చూపించారు. అదే సమయంలో ఈ చిత్రం అందించబోయే సంపూర్ణ వినోదానికి హింట్ కూడా ఇచ్చారు. త్వరలోనే ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో పాటు రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను అలరించే వినోదాత్మక చిత్రాలను అందించడంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అనిల్ రావిపూడి, ఈ చిత్రాన్ని నవ్వులు, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలు, అందరికీ దగ్గరగా అనిపించే పాత్రలతో కూడిన పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతున్నారు. సంక్రాంతి పండుగ మూడ్‌ను ప్రతిబింబించేలా రూపొందుతున్న ఈ చిత్రం యువత, కుటుంబ ప్రేక్షకులు, అన్ని తరాల సినీ ప్రేమికులను ఆకట్టుకునేలా ఉండనుంది. అద్భుతమైన కాంబినేషన్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థల మద్దతు ఉండటంతో ఈ సినిమాపై ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. 2027 సంక్రాంతి సీజన్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇది ఒకటిగా నిలుస్తోంది.

## జైలర్-2లో గెస్ట్ పాత్రలో హృతిక్ ?

సూపర్‌స్టార్ రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ డ్రామా 'జైలర్ 2'. దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కి సంబంధించి ఒక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. ఈ సినిమాలో మొదట బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడని గతంలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ఈ సినిమాలో ఒక పవర్‌ఫుల్ అండ్ ఇంటెన్స్ కామియో రోల్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. గతంలో రజినీకాంత్, హృతిక్ రోషన్ కలిసి నటించిన 'భగవాన్ దాదా' (1986) చిత్రం తర్వాత, దాదాపు 40 సంవత్సరాల అనంతరం వీరిద్దరూ కలిసి మళ్లీ ఒకే స్క్రీన్‌పై కనిపించబోతున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌కి సంబంధించిన కొన్ని కీలకమైన సన్నివేశాలను జూన్ 22, 23 తేదీల్లో చెన్నైలో ప్రత్యేకంగా వేసిన సెట్స్‌లో భారీ ఎత్తున చిత్రీకరించనున్నట్లు ఇండస్ట్రీ టాక్. ఈ మైండ్ బ్లోయింగ్ క్రేజీ అప్‌డేట్ ఇటు సౌత్ ఇండస్ట్రీతో పాటు అటు నార్త్ ప్రేక్షకుల్లోనూ సినిమాపై ఉన్న అంచనాలను ఒక్కసారిగా స్కై హైకి తీసుకెళ్లింది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, ఎస్.జె.సూర్య, మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, సీనియర్ నటి రమ్యకృష్ణ, మిర్నా మీనన్, హాస్య నటుడు యోగి బాబు వంటి భారీ తారాగణం నటిస్తున్నారు. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తుండగా, ఈ ఏడాది చివర్లోనే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/26/A2380